Issued on 8-1-62

Volume. IV

No. 3

15th March, 1961
(Wednesday)
24th Phalguna 1882 S.E

Andhra Pradesh Legislative Assembly Debates

OFFICIAL REPORT

Part II — Proceedings other than Questions and Answers

CONTENTS

		Pages
Ruling from the Chair		
re: Laying papers on the Table of the House	...	299–300
Calling attention to matters of Urgent Public Importance:	...	
re: Failure of paddy crop in Andhole Taluk	...	300–302
re: Failure of Kharif crops in Nalgonda District	...	303
Annual Financial Statement (Budget) for 1961-62		
Voting of Demands for Grants:		
Demand No. XXVI—Welfare of Scheduled Tribes, Castes, etc.—Rs. 2,71,39,800 (Passed)	...	304–379
Demand No. XXV—Other Miscellaneous Departments—Rs. 1,38,31,500 (Not concluded)	...	379

[illegible] the commencement of the speech denotes confirmation from [illegible] not received in time.

[illegible] Ajanta Printers, Secunderabad,
[illegible] Government Printing Press, Hyderabad-A.P.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[Part II - Proceedings other than Questions and Answers

OFFICIAL REPORT

Thirtieth day of the Eleventh Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 15th March, 1961

The House met at Half Past Eight of the Clock

[Mr. Speaker in the Chair]

QUESTIONS AND ANSWERS

(SEE PART I)

RULING FROM THE CHAIR

re : Laying papers on the Table of the House

మిస్టర్ స్పీకర్ : నిన్న ఒక విషయం వచ్చింది. మినిష్టరుగారు ఎంక్వయిరీ కమిటీ రిపోర్టులోనుండి చదవారు.

It will come under this: 'a despatch or other State paper'. I am giving my ruling. The Deputy Speaker did not give any definite ruling.

డిస్పాచ్‌లో ఐదారు కాగితాలు ఉంటాయి. అందులో అనేక విషయాలకు సంబంధించిన కాగితాలు ఉంటాయి. అందులో రిలవెంట్ పేపరు మాత్రమే ఇక్కడ చదివారు. గనుక, 244 వ రూల్ ప్రకారంగా—

"If a Minister quotes in the Assembly, a despatch or other State paper which has not been presented to the Assembly, he shall lay the relevant paper on the Table."

ఎంక్వయిరీ రిపోర్టు అంతా బల్లమీద పెట్టవలసినది. రేపు బల్లమీద పెడితే బాగుంటుందని నేను రూలింగ్ ఇస్తున్నాను.

రెండుమూడు కాపీలు టేబిల్‌మీద పెడితే, అపోజిషన్ పార్టీవారు చూసుకోడానికి అవకాశం ఉంటుంది. ఎవరైనా ఒక మెంబరు చదివితే. రెండవ

వారు అడగటానికి అవకాశం ఉంటుంది. అయితే వారు చదివేది అథరైజ్డ్ పేపరై ఉండాలి. మంత్రిగారు అథరైజ్డ్ కాపీ ఆఫ్ ది జడ్జిమెంట్ చదివితే అది టేబుల్‌మీద పెట్టమని అడగడానికి సభ్యులకు హక్కు ఉన్నది. మెంబర్స్ చదివింది రెండవపక్షంవారు "మాకు ఇవ్వండి" అని అడగటానికి అవకాశం ఉంటుంది. మినిస్టర్స్‌కు 244 వర్తిస్తుంది.

Once for all a final ruling must be given. So, I am giving a final ruling. Because the hon. Minister quoted, so it must be placed on the Table of the House. It closes the whole controversy, now.

ముఖ్యమంత్రి (శ్రీ డి. సంజీవయ్య) : మీరు ఇచ్చిన రూలింగ్ ఒప్పుకొంటున్నాను. డిస్‌పాచ్‌నుండి కోట్ చేశారనుకోండి. డిస్‌పేచ్ మైట్ కంటైన్ సెవరల్ పేపర్స్

మిస్టర్ స్పీకర్ : మొత్తమంతా అక్కరలేదు. ఏ పేపరులోంచి చదువుతారో, ఆ పేపరుమటుకు పెట్టవలసివస్తుంది. వారు కమిటీ రిపోర్టు చదివారు. అది టేబుల్‌మీద పెట్టవలసి ఉన్నది. ఏ పేపర్ చదువుతారో అదే రిలవెంట్ పేపరు అని అర్థము. ఆ ప్రకారం పెట్టండి.

శ్రీ జి. ఎలమందారెడ్డి : తమరు ఆ పేపర్స్ టేబుల్‌మీద పెట్టించినపుడు, మాకు సప్లిమెంటరీ కొశ్చన్స్ వేసే అవకాశం కల్పించండి.

మిస్టర్ స్పీకర్ : చూద్దాము.

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re : Failure of paddy crop in Andole Taluk.

మిస్టర్ స్పీకర్ : బసవమానయ్యగారు ఆంథోల్ తాలూకాలో వానలు లేక వరిపైర్లు పాడైపోయినవని, శిస్తు రెమిషన్ ఇవ్వాలని కోరుతూ, రూలు 74 క్రింద ఒక మోషన్ తీసుకు వచ్చారు. బసవమానయ్యగారూ, ఏమన్నా విషయాలు చెబుతారా ?

శ్రీ బసవమానయ్య (ఆంథోల్) : అధ్యక్షా, మెదక్ జిల్లాలో కరువు పరిస్థితులు ఏర్పడినట్లు ప్రభుత్వముకూడ ఒప్పుకొన్నది. ఆంథోలు తాలూకా నర్సాపురం, మెదక్ తాలూకాలలో వానలులేక పంటలు చెడిపోయినవి. జిల్లా పరిషత్ అధ్యక్షులు ఆర్. నరసింహారెడ్డిగారు అక్కడి పరిస్థితులను గురించి పత్రికలలో ప్రకటనలుకూడ చేశారు. జిల్లా కలెక్టరు టి. యన్. కపూర్‌గారు

ఒక సమగ్రమైన రిపోర్టు ప్రభుత్వానికి పంపించారు. ప్రభుత్వం అక్కడ కరువు పరిస్థితులేర్పడినట్లు గుర్తించి, రోడ్సు మొదలైన పనుల కొరకు ఒక లక్ష రూపాయలు ఇచ్చింది. పంటలు చెడిపోయిన తర్వాత రెండుమూడు చెడు కాలపు వానలు కురిసినవి. పశువులకు గడ్డిమాత్రం పెరిగినదికాని వేసవి పంట లన్ని ఎండిపోయినవి. కాని, ఆ వానలు చూసి ప్రభుత్వం తన అభిప్రాయాన్ని మార్చుకొన్నది. జిల్లా పరిషత్, ప్రజలు సగం డబ్బు భరిస్తే, ప్రభుత్వం ఆ లక్ష రూపాయలు ఖర్చు పెట్టాలని చెప్పినట్లు తెలుస్తున్నది. పంటలు పోయినవారు ప్రత్యేకంగా పిటీషన్ ఇస్తే, గిర్దావర్ ఆ ప్రాంతానికిపోయి పరి చి శిస్తు రెమిషన్ ప్రభుత్వం ఇవ్వాలని నిర్ణయించి, ఆ విధంగా పిటీషన్సు పెట్టుకొ గిర్దావరు చెప్పినవారికి మాత్రమే శిస్తు రెమిషన్ ఇచ్చారు.

ఆ తారీఖులోపల ఎవరైతే పిటిషన్ యివ్వలేదో వాళ్ళకు remission యివ్వలేదు. కరువుపరిస్థితి ఉన్నదని ప్రభుత్వం గ్రహించింది. ముఖ్యంగా ఆంథోల్ తాలూకాకు సంబంధించి ఆలోచిస్తే త్రాగడానికికూడ నీళ్లులేవు. అటువంటి పరిస్థితిలో పంటలు పండుతాయని ఆలోచించడానికి అవకాశంలేదు. 5 వేల రూపాయలు local self-government నుంచి యిచ్చి ఒక బావిని మళ్ళీ త్రవ్విస్తున్నారు. బిందెడునీళ్ళు 2 అణాలకు, మూడుఅణాలకు అమ్మబడు తున్నాయి. చాల కష్టమైన పరిస్థితి ఉన్నది. ప్రభుత్వం general గా remission యివ్వాలి. ఎందుకు యివ్వలేదు ? కారణం ఏమిటి ? ఎక్కడైతే త్రాగడానికి నీళ్ళులేవో, పంటలు చెడిపోయినాయో, ప్రభుత్వం కరువుఅని ఒప్పుకున్నదో అక్కడ general remission యివ్వాలి.

ఉపముఖ్యమంత్రి (శ్రీ కె. వి. రంగారెడ్డి) : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినది అంతా సరికాదు. కరువుప్రాంతం అని ప్రభుత్వం ఎప్పుడూకూడ ఒప్పుకోలేదు. వర్షం తక్కువగానే ఉన్నది. దానినిగురించిన statement చదువు తున్నాను. ఆగస్టు నెలాఖరువరకు సరైన వర్షాలు లేకపోవడంచేత ఆంథోల్, జహీరాబాద్, గజ్వేలు తాలుకాలలో మంచినీటి బావులలోని నీటి level తగ్గి కొరత ఏర్పడినదని, సెప్టెంబరునెలలో మంచివర్షము పడుటవలన ఈ కొరత భారం తగ్గినదనియు report వచ్చినది. జనవరినెల తరువాత మరల మంచినీటి కొరత ఏర్పడే సూచనలు ఉండుటచేత ప్రభుత్వంవారు 50 వేల రూపాయలు మంచినీటిబావులు repair చేయించుటకుగాను మంజూరు చేశారు. ఈ సొమ్ము మార్చి నెలాఖరులోగా ఖర్చుచేయబడును. అనావృష్టివల్ల ఈ జిల్లాలో మెట్ట పైరులు ఎక్కువగా నష్టపడలేదు. తరిపైరులు నష్టించిన ప్రదేశాలలో తలక్

మాల్ rules ప్రకారము శిస్తురెమిషన్ యిచ్చుటకు జమాబంది officer కు అధికారం ఉన్నది. Application యిస్తేనేవస్తారు లేకుంటే లేదు అని గౌరవ సభ్యులు చెప్పినారు. దానికి నియమాలు ఉన్నాయి. తరిపంట నష్టం అయినట్లయితే ఒక date నియమాలలో ఉన్నది. ఆ date కంటె పూర్వం application యిచ్చుకోవాలి. ఇచ్చినట్లయితే ప్రభుత్వ అధికారులు వచ్చి పరిశీలించి నష్టం అయినట్లయితే జమాబందిలో రెమిషన్ యిస్తారని rules ఉన్నాయి. కనుక ఆ rules ప్రకారం application యివ్వవలసిన అవసరం ఉంటుంది. అనావృష్టి ప్రాంతాలలో రిలీఫ్ పనులు కల్పించుటకు మూడులక్షలు మంజూరు చేయడమైనది. 19 రోడ్డుపనులు ఏర్పాటుచేయబడి యిప్పుడు నడుస్తూఉన్నవి. వాటివివరాలు ఈ విధముగా ఉన్నవి,

అంథోలుతాలూకా రెండురోడ్లు	రు. 25,000
సంగారెడ్డితాలూకా అయిదురోడ్లు	రు. 44,050
మెదక్ జిల్లాలో రెండురోడ్లు	రు. 25,000
జహీరాబాద్ రెండురోడ్లు	రు. 25,000
నారాయణ్ ఖేడ్ ఒకరోడ్డు	రు. 25,000
నర్సాపూర్ రెండురోడ్లు	రు. 25,000
సిద్దిపేట మూడురోడ్లు	రు. 25,000
గజ్వేలు రెండురోడ్లు	రు. 25,000

ఈ ప్రకారంగా అంగీకరింపబడ్డది. వర్షం పడడంతోనే సగం చందాగా యిస్తేనే చేయవలసింది, లేకుంటే లేదు అన్నారని గౌరవసభ్యులు చెప్పినారు. అది సరైనదికాదు. ఎక్కడ relief అవసరంలేదో అక్కడ నియమాలప్రకారం కొంతడబ్బు యిచ్చినట్లయితే చేయవలసిఉన్నది. ఎక్కడ relief అవసరం ఉన్నదో, ఎక్కడ కొంత పనిచేసి విడిచిపెడితే ముందు ఉపయోగమునకు రాకుండాపోతుందో అటువంటి పనులు పూర్తిగా చేయవలసింది అని కలెక్టర్లకు అధికారం యివ్వబడ్డది. ఎక్కడైతే ఆపివేస్తే చెడిపోదో, ఎక్కడైతే relief అవసరంలేదో అక్కడ అవి పూర్తిచేసేకొరకు ప్రజలు కొంతడబ్బు యిస్తేనే చేయవలసింది, లేకుంటే లేదుఅని ఆపవలసిందని ప్రభుత్వం తీర్మానించిందిగాని అన్ని పనులు ఆపివేయమని తీర్మానించలేదు.

re : Failure of Kharif Crops in Nalgonda District

శ్రీ కె. వి. రంగారెడ్డి : అధ్యక్షా, సకాలంలో వర్షాలు లేకపోవడంచేత నల్గొండజిల్లాలో ఖరీఫ్ పంటలు దెబ్బతిన్నవి. సెప్టెంబరు నెల లగాయతు మంచి వర్షాలు పడడంచేత రబీపంట ఎక్కువ నష్టించలేదు. ఖరీఫ్ పంటలు నష్టపడినందుకుగాను జిల్లాకలెక్టరు, రెవెన్యూబోర్డువారి ప్రతిపాదనను అనుసరించి ఈ క్రింది ఉత్తరువులు జారీచేయబడినవి. నల్గొండజిల్లాలో 1370 వ ఫసలీకి చెందిన ఖరీఫ్ కిస్తు వసూళ్ళు సంవత్సరం వరకు నిలుపుదల, పూర్తి నల్గొండజిల్లాలో 1370 వ ఫసలీకి చెందిన తక్కావీ కంతుల వసూళ్లు సంవత్సరంవరకు నిలుపుదల, పంటలు నష్టించిన కొరత ప్రాంతాలలో అవసరమైన చౌకధరల ధాన్యపు షాపులు ఏర్పాటు చేయవలెనని ఉత్తరువులు వెళ్ళినవి. 75 షాపులు ఏర్పాటు చేయబడి యిప్పటివరకు నడుస్తున్నవి. కొరత ప్రాంతాలలో రిలీఫ్ పనులు ఏర్పాటు చేయుటకుగాను 4 లక్షల రూపాయలు మంజూరు చేయడమైనది. జిల్లాలో 19 రోడ్లపనులు sanction చేయబడినవి. ఆ పనులు యిప్పటివరకు నడుస్తున్నవి. ఇంకా కొన్ని కొరతప్రాంతాలలో అవసరమునుబట్టి కొన్ని క్రొత్త రోడ్డుపనులు ఏర్పాటు చేయబడునని జిల్లాకలెక్టరు వద్దనుండి report వచ్చినది. అనావృష్టి ప్రాంతాలలో minor irrigation పనులు విరివిగా జరిపించుటకై ప్రత్యేకంగా రు. 1 లక్ష 25 వేలు అదనపు సొమ్ము మంజూరు చేయనైనది. ఈ మొత్తం 147 minor irrigation పనులకు ఏర్పాటు చేయబడినది. ఇందులో 90 పనులు జరుగుతూవున్నవి. మిగతా 57 పనులు ఎస్టిమేట్సు పూర్తిచేసి మార్చి నెలాఖరులోగా పూర్తి చేయబడునని జిల్లాకలెక్టరు report చేసినారు. 750 సబ్సిడీ బావులకుగాను ఋణములు sanction చేయబడినవి. కొరతప్రాంతాలలో రైతులకు తక్కావీ ఋణములు విరివిగా ఇచ్చుటకుగాను ప్రత్యేకముగా 2 లక్షల రూపాయలు మంజూరు చేయడమైనది. డిసెంబరు నెలాఖరు వరకు 1 లక్ష 25 వేల రూపాయలు ఋణములక్రింద బట్వాడా చేయడమైనది. కొరతప్రాంతములో మంచినీటి బావుల repairs కు గాను 50 వేల రూపాయలు మంజూరు చేయడమైనది. ఖర్చు వివరాలగురించి కలెక్టరు వద్దనుంచి రిపోర్టు రాలేదు.

మిస్టర్ స్పీకర్ : ఇంకా రెండు ఉన్నవి. ఈ రోజున తమరు రెడీ కాలేదు కాబట్టి 20 వ తారీఖున తీసుకోవచ్చును. ఈలోపల మీరు సమాచారం తెప్పించుకోవచ్చును. శ్రీమతి రోడామిస్రీ ఇప్పుడు ఉపన్యసిస్తారు.

(The Deputy Speaker in the Chair)

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1961—62—VOTING OF DEMANDS FOR GRANTS

DEMAND No. XXVI—Welfare of Scheduled Tribes, Castes etc. Rs. 2,71,39,800.

**Smt. Roda Mistry (Jubilee Hills)* : Madam, Deputy Speaker, except for the fact that no fresh taxation is proposed, this year's budget is colourless and apparently conservatism forbids the discovery of any new device to improve our economy.

The Third Plan expenditure has no doubt been greatly stepped up, but it is a pity that, as given in the Budget Estimates, the overall expenditure on Miscellaneous Departments-K, which relate to Welfare, has been reduced by as much as Rs. 1,16,38,700 as compared to last year's Revised Estimates, despite the fact that Social Welfare in the 3rd Plan has been increased from Rs. 32.30 crores to Rs. 55.51 crores.

Curtailment of expenditure with slight increases under certain individual heads seems to be the main feature of the Budget Estimates so far as Welfare or Miscellaneous Departments-K is concerned, and some times the increase is in the establishment and similar charges rather than in the facilities. Before coming to Social Welfare itself as such, I feel that the general picture of Welfare Budget, as I see it, should be given in brief.

In 1960-61 we spent Rs. 2,00,000 on Beggar Homes, but this year we propose to spend a meagre amount of Rs. 72,000 only, under the plan. How this small sum can even touch the fringe of the Beggar Problem passes comprehension. The Beggar Problem is vast throughout the State, and it is impossible to understand how a mere Rs. 72,000 can meet the menance of this ignoble profession which is a blot upon our society, and even make a beginning towards its eradication.

While census figures are most inexact in the case of the number of beggars, and while the statistics of beggary for the entire Andhra Pradesh will be known only after the figures of the present census are revealed, we have, however, a basis to work upon. If we take beggars as one per cent of the total of our non-earning population according to the Hand Book of Statistics,

Andhra Pradesh, we arrive at 1,90,463 beggars in the whole State and one percent of the non-earning population is a very conservative proportion. Nevertheless, even this number is as good as the population of a small town, and we cannot be complacent that no beggar problem exists whatsoever.

Then, take Social and Moral Hygiene. Under the Plan, Rs. 4,79,600 were spent in 1960-61 on Social and Moral Hygiene, but this year's budget provides only Rs. 66,000. Other very glaring instances of huge reductions are noticeable under the sub-head Social Welfare as given in the Details of Schemes, Budget Estimates of 1961-62. A total cut of Rs. 2,36,600 is imposed under this sub-head alone.

With the acknowledged need for social welfare in our State in particular, and in our country in general, such heavy reductions are as disheartening as they are bound to impede our progress towards a Welfare State, which progress, if I may be permitted to say so, Madam, is not as fast and accelerated as one would like to see. If a Welfare State is meant for human beings, then, Social Welfare must be as important, if not more, as, say, a chain of a great industrial plants or colossal dams.

I particularly wish our learned Minister for Social Welfare to make a note of this, and use her good offices to see that the beggar problem and the improvement in general welfare are given the importance they certainly deserve in all budget estimates.

The explanation for the general reduction is not very evident in the Finance Secretary's Explanatory Memorandum which states in paragraph 436 on page 124 that—

> "There is a reduction of about Rs. 100 lakhs in Budget Estimates 1961-62 compared to Revised Estimate 1960-61. This is mainly due to not making provision for Centrally Sponsored Plan Schemes wholly financed by the Government of India for which token provision has been made in the Budget Estimates 1961-62 in the absence of details."

It would seem a strange state of affairs indeed when details cannot be had from the Centre or when only

token provision has to be made for Centrally sponsored schemes.

Madam, please scrutinise page 504 of the Budget Estimates 1961-62, and it will be crystal clear that under the De-notified Tribes, the Backward Classes, we are to spend far less than we did in 1960-61. As far as Social Welfare is concerned, it looks as though there is a particular grievance against this Head as there is a cut of far more than 50% under this head since the previous year. It is only in the case of Harijan Welfare that the Budget Estimates reveal a startling doubling of the expenditure. Under this sub-head, Rs. 14,83,700 were spent last year, but now we propose to spend as much as Rs. 28,01,900.

I congratulate the Government for this excellent solicitude for Harijan Welfare, and I do hope that this fairly large amount will be spent properly and not just spent away as has some times happened with Harijan Welfare Funds in the past. I hope due note is taken of this caution, because if we refer to page 538 of the Budget Estimates, we find that by far the most major portion of the allotment is to be granted away to the Zilla Parishads. Here, I think I must draw the attention of the Hon'ble House to the Report of the Commissioner for Scheduled Castes and Scheduled Tribes (1958-59) the latest Report not being available as yet, in connection with the Panchayat Samithis. The Commissioner notes on page 15—

> " A proper representation of Scheduled Castes and Scheduled Tribes on them (Panchayat Samithis) should be ensured by co-opting one member from Scheduled Castes where their population exceeds 5% and one member from the scheduled Tribes where their population exceeds 5% of the total population in the Panchayat Samithi area, if the members of these groups have not already been elected to the Samithi."

I am not sure how far this has been ensured in our State, but I do hope that something is done about it.

It will not be out of place to make another reference to the Report of the Commissioner for Sche-

duled Castes and Scheduled Tribes (page 93). He remarks tersely—

> "It is also felt that proper attention is not given to the development of the leather industry and the financial resources are not fully utilised by the State Governments."

After this, it is our State that he has singled out as an example, and he remarks—

> "For instance, in Telangana region of the Andhra Pradesh, a provision of Rs. 70,000 was made during 1957-58 under Centrally sponsored Scheme for Training - cum-production-Centres in Tanning and Shoemaking, but a meagre amount of Rs. 2,000 only was spent which represents a heavy short-fall in expenditure."

The Scheme was intended to popularise the leather and Tanning Industry among the Scheduled castes, and it is a pity that our State had to be made an example

However, one curious feature under the sub-head Scheduled Castes (page 529, Budget Estimates) is that educational institutions are to be compensated for "loss of income" because of certain facilities granted to Scheduled Caste Students and Pupils. It is no doubt very laudable on the part of Government that Harijan students and pupils should be given concession in school and college fees and exempted from paying games fees, and we must all certainly congractulate the Government for these great ameliorative measures, but the compensations themselves seem to be of a very high order and excessive.

Rs. 11,73,400 are to be paid to educational institutions for the loss of income because of concession in schooling fees, but surely this is not the real loss that the institutions are likely to suffer. Similarly for exempting Harijan students and pupils from paying the games fees, a sum of Rs. 5,00,000 is to be doled out to the various schools and colleges.

No doubt Government are bearing this expenditure, but it is not a good gesture to show it as a loss of

income to the institutions and as a favour and a charity towards the Harijans when our avowed goal is full and complete free education, as must obtain in a Welfare State of a Socialistic pattern. If good is being done, let us not speak about it in terms of money spent upon a particular people as if to say:

"Look here, we have given you so much", and consider it as a favour done to them.

I would strongly recommend that these items be kept under the Head "Education" only and never shown in the budget for the amelioration of the Scheduled Castes.

Somehow, I feel that the Miscellaneous Departments-K budget leaves much to be desired and one does not feel happy at all to examine the break-downs that have been given in the Budget Estimates under discussion or in the Details of Schemes for the Third Plan in 1961-62. Perhaps we will do better next time.

However, my particular interest is in Social Welfare, and it is the expenditure under this sub-head that I wish to deal with at some length. Let us take the Plan Schemes first. Beggar Homes have already been mentioned, but even the amount for State Homes is only Rs. 66,000 while the amount for after-care programme for men under Social and Moral Hygiene is also no more than Rs. 60,000. It is just impossible to understand what miracles these thimbleful amounts are expected to perform in the State this year.

A good thing is that for the first time old-age Pension figures in the budget, but again one is staggered at the smallness of the amount provided, namely Rs. 30,600 only although the figure has been, like many others, misprinted to look like Rs. 30,06,000 which would be absurd as the total for the entire sub-head is Rs. 7,80,000 only. But consider the number of the old and infirm in the State, and consider how this drop of Rs. 30,600 is going to solve the problem. I am afraid that this meagre sum is not enough even for a good beginning. If this amount is to be spent upon some particular small group it would have been so stated,

but this has not been done, so that we have to take it that the amount is for all aged people who deserve pensions.

It has been admitted even by our beloved Prime Minister, Shri Jawaharlal Nehru, that there are many branches of Social Welfare work in which private and voluntary organisations can be far more successful than official and Governmental agencies, but if these private and voluntary organisations are to function well, or function at all, they must receive adequate grants to supplement their own resources which are rarely extensive.

It is necessary and imperative that Social Welfare be granted the maximum possible under our present state of economy, and I hope our learned Minister for Social Welfare, who is herself well aware of the work and position of Welfare Organisations in the State, will devote particular attention to this aspect of the provision under Social Welfare.

Then, there is no provision for new schemes at all. Apparently, the schemes already in force have been considered more than enough, but I wonder why.

The importance of the voluntary Social Welfare Organisations is marked, but the voluntary organisations can only function if they are amply subsidized for this purpose by Government.

One cannot help feeling that the importnaace of Social Welfare work has not been realised at all in tabulating the budget.

Our learned Minister's demand speech itself shows at the very top of the 1st page that we are to spend far less than last year by over a crore of rupees for which no reasons are evident in the speech.

Also, the demand is almost wholly centered on affairs of 1960-61 and very little in what we are going to do in 1961-62.

In any case, Madam, I strongly support the demand and request that the demand be passed in full, though how I wish I had to support for a much higher demand than a mere Rs. 2,71,39,800 only now asked for.

Thank you, Madam.

*శ్రీ కె. సుబ్బారావు (హిందూపూర్-జనరల్) : అధ్యక్షా, సంక్షేమ శాఖకు సంబంధించిన పద్దును బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను. నిన్నటి దినం అనేకమంది హరిజన సభ్యులు, పెద్దలు కోపంతో తాపంతో పరితాపంతో అనేక విషయాలు చెప్పారు. మహాత్మా గాంధీగారు మహనీయమైన పవిత్రమైన హిందూమతానికి అంటరానితనం ఒక మచ్చ అని చెప్పినప్పటినుంచి హరిజనులకు అంతో ఇంతో సేవచేసే వారిలో నేనూ ఒకణ్ణి. కొంతమంది పెద్దలు చేరి నన్ను హరిజన సేవక సంఘమునకు అధ్యక్షునిగా కూడా ఏర్పాటు చేసినారు. అందువల్ల కొంత అధికారంతో ఒక వినూత్న భావంతో హరిజన సభ్యు లందరికి ఒక విషయం చెప్పదలచుకొన్నాను. ఈ హరిజనసేవ అనేది ఈనాటిదికాదు. లేదా, ఈ హరిజను లందరిని ఒకేనాడు పవిత్రవంతంగా ప్రఖ్యాతివంతంగా చేస్తామనడానికిలేదు. వేలకొద్ది సంవత్సరాలుగా ఎంతోమంది మతోద్ధారకులు మహాత్ములు శ్రమపడి ప్రాణాలర్పించినారని అందరికి తెలుసును. ఆంధ్రదేశంలోనే ఈ యుగంలోనే రఘుపతి వేంకటరత్నం నాయుడుగారు మొదలుకొని మన అధ్యక్షులు కాశేశ్వరరావుగారి వరకు హరిజన సేవ విషయంలో సంఘ సంస్కరణ విషయంలో చేసిన సేవ అందరికి తెలిసినదే. హరిజనులకు అంటరానితనం దూరం చేయడం చాలా అవసరమని అందరూ ఒప్పుకొంటున్నారు. డైరక్టివ్ ప్రిన్సిపల్స్‌లోకూడా ఉన్నది. హరిజనులను సాంఘికంగా ఇంకా ఉన్నత స్థితికి తీసుకురావడానికి తగినపని చేయాలని. దానికి ఏమి ఖర్చయినా చేయవలసినదేనని భారత ప్రభుత్వంకూడా సంకల్పం చేశారు. అందుకే మూడుకోట్లు మొదలుకుని దేశంలో ఖర్చు చేయడమే కాకుండా, మొన్న అడిగినట్లు, దేశంలో అతివృష్టి, అనావృష్టి కారణాల వల్ల వచ్చిన కరువు నివారణకు చేస్తున్నట్లుగనే అనేక సంవత్సరాలుగా ఉంటున్న అంటరానితనం పిశాచిని దూరం చేయడానికి కొన్నికోట్ల నిధిని ఏర్పాటు చేయడం అవసరమని కొంతమంది చెప్పారు. వారితో నేను ఏకీభవిస్తున్నాను. కరువు నివారణకు ఇన్ని లక్షలు, కోట్లు అని ఏరకంగా ఏర్పాటు చేసినారో, అదేరకంగా అంటరానితనం దూరంచేసి అధఃపతితమైన జాతిని ఒక ఉన్నత స్థితికి తీసుకురావడానికి కావలసిన పరిస్థితులు కల్పించడానికి కొన్నికోట్లు ఖర్చుపెట్టడంలో తప్పులేదు. ఈ దినం హరిజన ముఖ్యమంత్రిగాఉన్న సంజీవయ్యగారు ఒక ప్రత్యేకమైన నిధిని ఏర్పాటుచేసి, ప్రతి సంవత్సరం విధిగా ఒక కోటి రూపాయలు వారికి ఖర్చుపెట్టే ప్రయత్నం చేయాలి. దానికి డబ్బు ఎక్కడ ఉన్నది అనే ప్రశ్న వస్తుంది. అంటరానితనం పోగొట్టడానికి అగ్రజాతుల వారిపై ఒక ప్రత్యేకమైన టాక్స్ వేసి అయినా సరే చక్కగా వసూలుచేసి, ఇన్ని దినాలుగా చేస్తున్న పాపపరిహారార్థం ప్రాయశ్చిత్తంగా ఆ డబ్బు వారినుంచి తీసు

కుని ఈ జాతిని సమానత్వానికి తీసుకురావడానికి పూనుకుంటే బాగుంటుందని ఒక సలహా. ఇపుడు హాస్టల్సులో అనేకమంది విద్యావంతులు తయారవు తున్నారు. ఇక్కడ ముఖ్యమంత్రిగా కూర్చుని ఉన్న సంజీవయ్యగారు కూడ నేను స్థాపనచేసిన హాస్టలులో చదువుకుని బుద్ధిమంతుడై పెద్దవాడై విజ్ఞాన వంతుడై వికాసవంతుడై మంత్రిపని రావడానికి తగిన యోగ్యత సంపాదించు కున్నాడు. అనేక వేల రూపాయలను ఖర్చుచేసి ప్రతిజిల్లాలోను విద్యావంతులను తయారుచేడం జరుగుతున్నది. హరిజనులలో ఎక్కువమంది విజ్ఞానవంతులైన నాడే వారి అంతస్థులో కూడ సరిసమానత్వం వస్తుంది. హాస్టల్సుకు సంబం ధించి నేను ఒకటి మాత్రం చెబుతాను. ప్రత్యేకంగా హరిజనులకు అని నేను ఒక హాస్టలును పెట్టాను. అక్కడ అంటరాని తనం దూరంకాలేదు. అందులో చదువుకున్న వారందరూ అంటరానితవాన్ని దృష్టిలో పెట్టుకొనే దానిని దూరంచేయకుండా ఉండే పరిస్థితి కలిగింది. అపుడు ఆలోచనచేసి అందరిలో సఖ్యత కల్పించడానికి వేరే హాస్టలును స్థాపించాను. అక్కడ చదువుకునే విద్యార్థులను చూస్తే వారిలో అంటరానితనం దూరమైపోయే పరిస్థితి కన్పడ్డది. పేదవారికి కొంతధనం కేటాయించారు కాబట్టి హరిజనులకు, గిరిజనులకు, మిగిలిన పేదవారినందరిని చేర్చుకునే అవకాశం కల్పిస్తూ, ప్రత్యేకం హరిజను లకు అని మాత్రమేకాక హీనజాతులవారి కందరికి ఉపయోగపడే రీతిగా హాస్టల్సు ఏర్పాటు చేయాలి. ఈ విషయం అనుభవపూర్వకంగా చెబుతున్నాను. ప్రభుత్వం 15 రూపాయలు ఇస్తున్నారు. సహాయంగా ఇస్తున్నాముకాని అంద రికి అన్నంపెట్టడానికి ఇస్తున్నామా అంటున్నారు. అదితప్పు. ఆ అభిప్రాయాన్ని దూరంచేసి, హాస్టలులో ఉన్న వారందరికి ఇచ్చే అవకాశం లేదు. కాబట్టి హరి జనులైన వారందరికి 15 రూపాయలు కాకుండా 20 రూపాయలు చొప్పున ఇస్తే తప్ప లాభంలేదు. కాల పరిస్థితులనుబట్టి మేము లెక్కవేశాము. మానే జరు చార్జీలు లేకుండా చూచినా ఒక్కొక్కరికి రు. 19-8-0, రు. 20 లు తక్కువకాదు. కనుక కొన్నిలక్షలు, ఇంకో 13-14 లక్షల రూపాయలు ఎక్కువై నప్పటికీ యీ సంవత్సరమే వెంటనే ఫైనాన్సు డిపార్టుమెంటువారితో ముఖ్య మంత్రిగారు మాటలాడి 20 రూపాయలుచేసే ప్రయత్నం చేస్తే భవిష్యత్తులో నైనా విద్యార్థులు ముందుకువచ్చి అంటరానితనం దూరం చేసుకోడానికి ప్రయత్నం చేసేది అవుతుంది. అది లేకుండా అరకడుపుతో ఛీంచేసి ఏదో దయాదాక్షిణ్యభితంగా వేస్తున్నారు అనే భావాన్ని మరింత పురికొల్పి మరింత కోపానికి తాపానికి కారణం అయ్యే పరిస్థితి ఏర్పడింది. కనుక హాస్టల్సులో

తప్పకుండా 20 రూపాయలు ఇవ్వవలె. 20 రూపాయలు ఇచ్చినట్లైతే అనేకమంది బీదవిద్యార్థుల ఉద్ధరణకు ఆ డబ్బుతో ఏర్పాటు చేయడానికి ఉపయోగపడు తుంది. ఆ విధముగా చేయాలని ప్రార్థిస్తున్నాను. భూముల పట్టాలవిషయంలో గగ్గోలు చెప్పడానికి లేదు. రంగారెడ్డిగారు బీదలకే భూమి యిస్తామని చెప్పి నారు. బీదలు నూటికి 90 మంది ఉన్నారని దినదినమూ మాటలాడుతూనే ఉంటారు. బీదలకు భూములు ఇవ్వవలసినదే. పల్లెల్లో యేమి చేస్తారంటే పెద్ద రైతులు ఆయన పేరిట పెట్టి భూములు తీసుకుని మరొకరికి విక్రయం చేసు కునే ప్రయత్నం జరుగుతోంది. రాజకీయ బాధితులకు భూములు యిచ్చి పది సంవత్సరాలవరకు విక్రయం చేయడానికి అవకాశం లేదని మొదట తీర్మానం యెట్లా చేసినారో యిప్పుడు తప్పక ప్రత్యేకంగా వారికిచ్చే భూములు 10-15 సంవత్సరాలు విక్రయం చేయకూడదని ఏర్పాటుచేయడం ప్రభుత్వం విధిగా చేయవలసి ఉంది. ఇక ఇండ్లస్థలాలు, ఇదేమి దౌర్భాగ్యమో ఇంత దేశములో అయిదుసెంట్లభూమి ఒక్కొక్క కుటుంబానికి యివ్వడానికి నోము నోచుకోక పోతే ప్రభుత్వాలే అనవసరమని చెబుతున్నాను. ఎందుకంటే ప్రతిఊరికి కూడా గ్రామకంఠంలో పంచమహాపాతకులు గ్రామంలో ఉండేటటువంటివారు రెడ్లు, కరణాలు, వర్తకులు, కల్లంగడి వ్యాపారస్థుడు-యిప్పుడు సారా అంగడివాడు ఆక్రమణ చేసుకునేశారు. గ్రామకంఠంలో చుట్టూ ఉండే ప్రతిఫర్లాంగులో భూమిని వెంటనే తీసుకోవలసినదనే ప్రయత్నంచేసి చట్టమైనా చేయవలె; లేక పోతే కావలసిన భూమిని వెంటనే తీసుకోడానికి acquisition process కు 20 ఏండ్లు, వేయి ఏండ్లు పడుతుంది. కాబట్టి ముఖ్యమంత్రిగారు తమ హయాంలో విధిగా acquisition process అనే చట్టాన్ని వెంటనే తీసివేసి అనువుగా ఉన్న భూమిని ప్రభుత్వంవారు డబ్బు యిచ్చి అయినా తీస్కోని వెంటనే పట్టాలు యిచ్చే ప్రయత్నంచేసి నిలువనీడ కలుగజేయవలసినదిగా ప్రార్థన చేస్తున్నాను. అంటరానితన నిర్మూలనకు ఎక్కువగా డబ్బు ఖర్చుపెడుతున్నారు. నేనే ఖర్చు పెడుతున్నా సుమారు 60 వేలరూపాయలు. అంటరానితన వ్యతిరేకప్రచారం నిజంగా జరుగుతోందా అనే అనుమానం ఉంది. హరిజనులకు జీవితం అంకితంచేసిన ఉన్నతులు, పెద్దలుM. A. B. A. pass చేసినవారు, ప్రచారం చేయగలిగినవారు అనేకమందిదీనికిప్రాణా లర్పించినవారున్నారు. అటువంటివారు విరివిగ ప్రచారం చేసేవారుకావాలి. ఈప్రచారం అగ్రజాతిబ్రాహ్మణులలో అనవసరం. బ్రాహ్మణు లందరూ అంగీకరించినారు. హరిజనసమస్య ఆర్థికసమస్యగాని అంటరానిసమస్య గాని, మతసమస్యగాని కాదు. ఆర్థికసమస్యను దూరం చేసుకోవలె. వారిని ధన వంతులు, విద్యావంతులుగా చేయవలె. భూములు దున్నుకోడానికి వారికి తగిన అవకాశంఇవ్వవలె. హరిజన ముఖ్యమంత్రిగారు తన హయాంలో 11 మాసాలలో

కట్టకడపటిగా యేమీలేకపోయినా హరిజన మంత్రివచ్చిన సందర్భంలో 5 సెంట్ల భూమి అక్విజిషన్ చేసి ప్రతి కుటుంబానికి యిచ్చితీరుతాను అనే వ్రతం చేసుకుని ఇదేపనిగా మిగత పనులు ఎన్ని ఉన్నప్పటికి ఇతరులకు అప్పచెప్పి చేసేటటువంటి ప్రయత్నం చేయవలెనని చెబుతున్నాను. అంటరానితన వ్యతిరేక ప్రచారానికి పెద్దలు అనేకమంది ఉన్నారు. రఘుపతి వెంకటరత్నం నాయుడుగారి కాలంలో హరిజన పిల్లలను పెండ్లిచేసుకుని అనేక రకాలుగా బాధపడుతూ ఉండేవారు ఉన్నారు. M A. pass చేసి హెడ్‌మాస్టరుగా రిటైరైనవారు ఉన్నారు. పదిమంది హరిజనులను ప్రచారకులుగా వేయవలెనని కూర్మయ్యగారు చెబుతున్నారు. వారిని వేస్తే పనిజరుగుతూ ఉన్నది లేదు. అయ్యేదిలేదు. కాబట్టి పెద్దలు రిటైరైనవారిని నమ్మకం కలిగి తమ జీవితం అంకితం చేసినవారిని పదిమందిచేత ప్రచారం చేయిస్తే వారికి సౌకర్యాలు యిచ్చి పాటుపడండని చెబితే అంటరానితనం దానంతట అదే దూరం అయిపోతుంది. ఆర్థికసమస్య ఎప్పుడు తగ్గిపోతుందో అప్పుడే అంటరానితనం దూరమవుతుంది. చట్టాలలో ఇవన్నీ చేసేటటువంటివి కాదు. సంఘసంస్కరణ విషయంలో నిన్న రామస్వామి గారు పెద్దలు బాగాచెప్పినారు. హృదయం మారవలె. వేలకువేల సంవత్సరాల నుంచి వస్తున్న అంటరానితన పిశాచాన్ని మంత్రంతో దూరంచేసేదానికి రామ స్వామిగారు మందు కనిపెట్టివుంటే అది చేయవచ్చు. అదిలేదు. దినదినం assert చేసుకోవలె. ప్రతి హరిజనుడు నేను హరిజనుడను కాను, భారతీయుడను అని తనంతతాను assert చేసుకోవలె. నా ఇంటికి వస్తాడు. నేను నీళ్ళు తీసుకో వచ్చునా అంటాడు. "నీకే అనుమానం అయితే నన్ను ఎందుకు అడుగుతావు అందరం సరిసమానం" అంటాను నేను. సంకుచితభావం, భయం ఒకటి ఉంది. హరిజనులు భయం విడిచిపెట్టాలి. నేను సరిసమానం అనే భావంతో, చక్కని ప్రవర్తనతో, నీతితో, నియమంతో జీవితం నడిపేటటువంటి ప్రయత్నంచేసి సంఘాన్ని సముద్ధరణ చేస్తామనే భావంఉంటే పదిసంవత్సరాలుకాదు ఇంకొక పదిసంవత్సరాలు అయినప్పటికి పాటుపడి దేశంలో అంటరానితన పిశాచాన్ని దూరం చేసేదానికి ఆర్థికస్థితిని పెంపొందించడానికి అందరూ కంకణం కట్టుకొని పనిచేయవలసిందిగా ప్రార్థన చేస్తూ యింతటితో విరమిస్తున్నాను.

**Sri J. T. Fernandez* (*Nominated*) : Madam Deputy Speaker, I thank you for finally giving me an opportunity of saying a few words on this subject. Though I have moved a cut motion I rise to support the demand of Social Welfare Department. I do so because I am much impressed by the laudable policy which the Minister has emphasized wherein she said—

"We are determined to assure every citizen of India equal opportunities in the social and economic life of the country irrespective of caste, creed or colour" and this is where my cut motion comes in. I have drawn attention of Government to the fact that the Harijans and Girijans who are converted to Christianity are not given the same facilities and concessions which are afforded to the other Harijans. Since there shall be equal opportunities for all without discrimination of caste, creed or colour, I expect that all the concessions which are allowed to Harijans will be extended to Christian-Harijans too. I need not dwell on the subject because I think Government is considering some measures. I hope they will implement them soon. In this connection I have to draw attention to the need of help to be given to Anglo-Indians. I do not want them to be categorized as backward classes-emphatically no. They are forward and cultured but unfortunately they are economically backward. It would be a misnomer to call this a Social Service Department if help is not extended to economically backward communities other than backward classes. In this context I would also request a correction to a report that has appeared in the 'Deccan Chronicle' in which I am supposed to have said that I wanted Backward Classes concession to be given to Anglo-Indians. I did not; as you will see from the verbatim official report, I merely asked that those provisions which are for educational purposes of economically Backward Classes who do not come under the category of Backward Classes be given to the Anglo-Indians and it is that which I press for here. Apart from that I would also like the Social Service Departmet to consider the feasibility of aiding the economically backward Anglo - Indians particularly in respect of loans for education of their children or grants for the education of their children, assistance in home industries and handicrafts and some employment relief whenever possible. I shall be very grateful if Government will consider this and make certain provisions or use some of the monies that are under reserves for helping the poor Anglo-Indians. Thank you.

*శ్రీ వి. రామారావు (షహబాద్ - రిజర్వ్డ్) : అధ్యక్షా, ఈనాడు ప్రవేశపెట్టిన social service budget ను ఆహ్వానిస్తున్నాను. హరిజన జాతి యొక్క పరిస్థితినిబట్టి చూస్తే ఇది unreasonable budget అని చెప్పవలసి వస్తున్నది. "Drummond, a foreign philosopher said: He that will not reason is a bigot; he that cannot reason is a fool; he that dare not reason is a slave." ఈజాతికి ఈబడ్జెటు ఏమయినా సేవ చేయగలుగుతుందా అని చూస్తే అది కలలోనివార్త. తెలంగాణాలో 7 కోట్ల రూపాయల excise revenue గా ఈ హరిజనజాతి త్రాగితేనే వస్తోంది. ఈకల్లు సారా దుకాణాలు అదేగా పెడితే ఈబడ్జెటు ఈజాతికి అవసరంలేదు. ఈజాతి త్రాగకపోతే. చాలు ప్రతి హరిజనుడు త్రాగుతున్నాడు. కల్లు దుకాణాలకు పోయిచూస్తే నూటికి 90 మంది ఈ హరిజనులే వుంటారన్నమాట. ఈ మద్యపానంవల్ల చాల నష్టము సంభవిస్తోంది. ఈజాతి బాగుపడాలంటే మద్యపాన నిషేధము అమలులోకి రావాలి. అంటరానితనము పోనంతవరకు ఈజాతి ఇతర జాతుల లెవెల్ లోకి రాలేదు. నిన్న హరిజన నాయకుడయిన అరిగ రామస్వామి గారు వేదాంతరూపంగా అనేకసంగతులు చెప్పారు. వారుకట్టిన పదమును ఒకసారి జ్ఞాపకము చేయాలని అనుకొంటున్నాను. వారు మాజాతికి గురువు "మతము చేసెనో లేక మనుజులే చేసెనో దూరమనగ సుఖము దూరమాయె ఇంకా దూరమన్న హిందూమతము సున్న" అని అన్నారు మా అరిగ రామస్వామి గారు. దూరము దూరముఅంటే 10 కోట్లమంది మహమ్మదీయులు వేరేదేశాన్ని ఏర్పాటు చేసుకొన్నారు. క్రైస్తవులు దూరమయ్యారు. ఇంకా దూరము అంటే హిందూమతము సున్న అని చెప్పారు. కొద్దిమంది మహమ్మదీయులు వచ్చారు. కోట్లకొలది మహమ్మదీయులు అయి ఈనాడు పాకిస్తానును సంపాదించుకొన్నారు అంటే ఇది హరిజనజాతి రక్తమని నేను గట్టిగా చెప్పగలను. హిందూమతములోవున్న హేమాహేమీలంతా హరిజనస్త్రీలతో సంబంధం పెట్టుకొని,పిల్లలను కని, తిరిగి వారికులంవత్తిడి మీదకురాగానే ఈ పిల్లలనువిడిచిపెట్టి తిరిగి తమ కులములో చేరేవారు. ఈ విధముగా ఎన్నో ఉదాహరణలు దొరుకుతాయి. ఆ ఆడపిల్లలను ఒక మహమ్మదీయుడు నికా చేసుకొని మహమ్మదీయ మతములో కలుపుకొనేవాడు. మన శాసనసభ్యులంతా హరిజనసేవ చేయడానికి ఇక్కడకు వచ్చారు. చాల గట్టిగా ఉద్రేకముగా, ఉల్లాసముగా చెప్పుకొంటారు. వీరు చేసిన సేవ రాజకీయాలలో అధికారం సంపాదించుకొని రాజులము కావాలనే కాని హరిజనులు బాగుపడాలనే అభిప్రాయం కాదు. ప్రతి సవర్ణుడు అవర్ణుల బాలబాలికలను ఇంటిలో పెట్టుకొని, పెద్దచేసి వారిని బాగుచేయాలని మహాత్మగాంధి అన్నారు. ఎంతమంది సభ్యులు హరిజన బాలబాలికలను ఇంటిలో

పెట్టుకొని పెద్ద చేస్తున్నారు అని ప్రశ్నిస్తున్నాను. పిల్ల అయితే తన కొడుకుకు, పిల్లవాడయితే తన కూతురుకు ఇచ్చి పెండ్లిచేసిన సభ్యులు ఎంతమంది ఉన్నారు· గాంధీజీ వారు చెప్పిన ప్రకారం చేశారు. కాంగ్రెసు కార్యకర్తలు గాని, కమ్యూనిస్టు కార్యకర్తలు గాని అలాంటి సేవచేస్తే ఈ బడ్జెటు అవసరంలేదు. 1950-51 లో హరిజనుల చేతులకు తుపాకులు ఇచ్చి కమ్యూనిస్టులు చాల సేవ చేశారు. మాటలందు ఒకటి, చేతలం దొకటి చేస్తూవున్నంతసేపు దేశానికి సేవ చేయలేరు. శరీరముయొక్క ఏ భాగము సరిగా లేకున్నా శరీరము సరిగా వుండదు. అలాగే హరిజన జాతికూడ ఇతర జాతులతో సమానముగా చూడబడ నంతవరకు ఈ దేశము బాగుపడదు. "బ్రాహ్మణోస్యా ముఖ మా సీత్ బాహు రాజన్యకృతా, ఊరూః తదైవ్యశ్య పాదాభ్యాం శూద్రోహ జాయతా" బ్రాహ్మణులు ముఖముయందు పుట్టారు, క్షత్రియులు బాహువులయందు పుట్టారు, వైశ్యులు పొట్టయందు పుట్టారు, శూద్రులు పాదముయందు పుట్టారు అనే పురాతన బూజుపట్టిన మంత్రము వున్నదే, ఆ మంత్రమును మూటగట్టి మూసీ నదిలో కలపాలి. తన బుద్ధిని మంచిగా ఉపయోగించిన ప్రతివాడు బ్రాహ్మణుడు, తన భుజబలమును సరిగా ఉపయోగించిన ప్రతివారు క్షత్రియులు, వీరులు; వ్యవహారికముగా బాగుపడినవారు వైశ్యులు. మానవులలో ఈ 4 తత్వాలు వుంటాయి అని మనవి చేస్తున్నాను.

ఐతే దుగ్గిరాల బలరామకృష్ణయ్య బ్రాహ్మణుడు గొప్ప అని చెప్పారు. బ్రః అనే పదంనుండి బ్రాహ్మణపదం వచ్చిందని చెప్పారు—కాని ఈనాడు వున్నవా రందరినీ ఒక్క మానవజాతిగా పరిగణించి, అంతా కలసి ఒక జాతిగా పనిచేస్తే దేశాన్ని బాగుచేసుకో గల్గుతాము. ఈ జాతి అభివృద్ధికి బడ్జెటును పది సంవత్సరాలనుండి తయారు చేసుకొంటున్నాము. ఈ పది సంవత్సరాల నుండి నేను ఈ house లో నిలబడి ఎన్ని విషయాలను చెప్పినా పల్లెలలోని పరిస్థితులలో అవగింజైనంత మార్పుకూడా లేదు. స్కాలర్‌షిప్స్ మొదలైనవి పట్టణాలలో వుండే హరిజనులు పొందగల్గుతున్నారు. ఏవో ఉద్యోగాలు సంపాదించుకొంటున్నారు. కాని పల్లెలలోని హరిజనుల పరిస్థితి ఏమాత్రము బాగుపడలేదు. ఎన్ని బడ్జెటులు పాస్ చేస్తున్నా వారి అభివృద్ధికి ఏమాత్రం కేటాయింపు సంతృప్తికరంగా లేదు. వారికి ఇచ్చిన భూములు వారికి ఉపయోగకరంగా వున్నవో, లేవో ప్రభుత్వం గమనించటంలేదు. ప్రభుత్వం వారికి ఇచ్చిన భూములు అధ్వాన్న స్థితిలో వున్నాయి. వారికి తక్కావి లోన్స్ ఇప్పించటం అవసరం. ఎగ్రికల్చరల్ ఇంప్లిమెంట్స్ కొరకు ప్రత్యేకంగా 50 లక్షలను ప్రతి సంవత్సరానికి కేటాయించవలసివుంది. హరిజనులకు ఇండ్లకొరకు కొంత కేటా

యించి కాలనీలు కట్టారు. కాని అవి సంవత్సరం లోపల కూలిపోతున్నాయి. నల్గొండలో సంజీవయ్యనగర్, సంజీవరెడ్డినగర్ అని పెద్దపెద్ద బోర్డులు వ్రేలాడ దీసి కాలనీలు కట్టినా అవి కూలిపోతున్నాయి. ఇల్లుకట్టి చూడు, పెండ్లిచేసి చూడు అన్నారు. పెండ్లి చేయుటయైనా సులభమవుతున్నది. కాని ఇల్లు కట్టటం దుస్సాధ్య మవుతున్నది. ఏనాడో మట్టిగోడలతో కట్టిన ఇండ్లు 30, 40 సంవత్సరముల నాటివికూడ యిప్పటికికూడ బాగా వున్నాయి. కాని ఈ హరిజన కాలనీలు ఒక్క సంవత్సరం లోపుననే కూలితున్నాయి. అందువల్ల హరిజన వెల్ ఫేర్ డిపార్టుమెంటు ఆ జాతి అభివృద్ధిపట్ల ఎక్కువ శ్రద్ధ వహించాలి. హరిజనుల కార్యకలాపాలు ఏవిధంగా జరుగుతున్నాయి ? మొదటి ప్లానులో హరిజనజాతికి ఎంత ఖర్చు చేయబడింది ? రెండవ ప్రణాళికలో ఏ విధంగా జరిగినది ? మొదలైన వన్నీ ఒక డాక్యుమెంట్ రూపంలో ఎసంబ్లీకి అంద జేయాలి. అప్పుడే What Government has done to the untouchable అనేది తెలుస్తుంది. హరిజనులకు ఇచ్చిన ఉద్యోగవిషయములు, భూముల సమస్యలు, విద్య సమస్యలు మొదలైన వన్నీ ఆ రిపోర్టులో తెల్పి మాకు అంద చేయాలని కోరుతున్నాను. గ్రామవారీ, తాలూకావారీ, జిల్లావారీ వారికి ఏ ఏ పనులు జరుపబడ్డాయో తెల్పాలి. ప్రభుత్వం ఆ రిపోర్టును మాకు అంద చేయాలని ప్రార్థిస్తూ వీలైనంత ఎక్కువగా హరిజనజాతికి ఈ ప్రభుత్వం తగిన సహాయం చేయాలని కోరుతూ ఇంతటితో నేను సెలవు తీసికొంటున్నాను.

శ్రీ జి. సూర్యనారాయణ (గజపతినగరం-రిజర్వుడ్) : అధ్యక్షా, ఈనాడు అతి ప్రధానమైన Social Welfare Demand ను చర్చిస్తున్న సందర్భంలో నేను కొన్ని విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావా లనుకొంటున్నాను. ఇంతకుముందు పూజ్యులైన సుబ్బారావుగారు, లక్ష్మిగారు చెప్పిన విషయాలతో ఏకీభవిస్తున్నాను. అంటరానితనం అనేది ప్రపంచంలో చిరకాలంనుండి వుంది. దానిని నెమ్మదిగా తొలగించటానికి ప్రభుత్వం కృషిచేస్తున్నది. ఈ కృషి ఎంతవరకు ఫలిస్తుందో మనం ఆలోచించాలి. దానికి ఎన్నో పథకాలు, శాసనాలను తయారు చేస్తున్నారు. అయినా ఇది దినదినం హెచ్చు అవుతున్నది కాని తగ్గడంలేదు. దీని కేదో మార్గాన్ని గత సమావేశాల్లో అనేకమంది సభ్యులు హరిజనేతర సభ్యులుకూడ సూచించారు. కాని ఏ మార్గాన్నీ, ఏ సూచననూ ప్రభుత్వం పాటించలేదు. ఏదో ఒక మార్గాన్ని వెంటనే అనుసరించాలని కోరుతున్నాను. Social Welfare Department హరిజనుల అభివృద్ధికి ఎక్కువ శ్రద్ధ తీసుకొనటం లేదని నా అనుభవాన్నిబట్టి చెబుతున్నాను. పూర్వం ఈ డిపార్టుమెంటుకు ఒక డైరెక్టర్ వుండేవారు. జిల్లాకో అధికారి వుండేవారు.

ఇప్పుడు నలుగురు డైరెక్టర్లు జిల్లాకు ఇద్దరు ఆఫీసర్లు అయ్యారు. ఈ డిమాండుకు కేటాయించిన డబ్బు ఖర్చు అవుతున్నది కాని హరిజనులకు కావలసిన పనులు మాత్రం సక్రమంగా జరగటం లేదని చెబుతున్నాను. అంటరానితనాన్ని శాసనాలు చేసి తొలగించలేము. రామస్వామిగారు, సుబ్బారావుగారు చెప్పినట్లు మనసులలో పరివర్తన తీసుకురావాలి. వారి మనస్తత్వాన్ని మార్చినప్పుడే దేశంలో అంటరానితనాన్ని నిర్మూలించవచ్చు. అప్పుడే చెడు అనేది మంచిగా భావించటము అవుతుంది. అది అధికారతత్వంతో జరగదు. కాగితాలవల్ల ఆ మార్పులు రావు. అంటరానితనాన్ని నిర్మూలించటానికిగాను జిల్లాకో 3, 4 గురు అనుభవజ్ఞులను, వయసుమీరినవారిని, హరిజనులు కానివారితో ఒక కమిటీని వేసి ప్రచారము చేయించాలని కోరుతున్నాను. కేవలం వారికి ఇండ్లస్థలాలు ఇచ్చినంతమాత్రాన, నీటి సదుపాయాలు కల్గించినంతమాత్రాన అంటరానితనం పోదు. కనుక దానిని పోగొట్టే విధానాన్ని ప్రభుత్వం అనుసరించాలని కోరుతున్నాను.

ఈ అంటరాని తనాన్ని నిర్మూలించడానికి ప్రత్యేకంగా ఒక పథకం వేసి, అది సరియైన మార్గంలో తీసుకురావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇక ఇళ్ళస్థలాలు గురించి Social welfare మంత్రిగారు చెప్పారు, జిల్లా మొత్తంమీద, బహుశ 10, 12 గ్రామాలలో ఇచ్చి ఉంటారు అనుకొంటాను. ఇక పోతే, Housing Scheme ఉన్నది. గృహనిర్మాణానికి 750 రూపాయలు ఇస్తున్నారు. కాని ఇది ఎక్కడ ఇస్తున్నారు. ఏ మారుమూలకొకటో, జిల్లాకొక వంద కుటుంబాలకు ఇచ్చినంత మాత్రాన ఏమీ ప్రయోజనం లేదు. హరిజను లందరికి వంద పెంకుటిళ్ళు ఇచ్చినారు. ఆ policy మాత్రం నాకు నచ్చలేదు. ఎందుకంటే, ఎన్ని సంవత్సరములకు ఎన్నివందలు కట్టగలము ? రాష్ట్రం మొత్తంమీద ఎంతమంది ఉన్నారు హరిజనులు. వీరందరికి కూడ పెంకుటిళ్ళు కట్టాలంటె అది సాధ్యం అయ్యే పనికాదు. దానివలన ప్రయోజనం లేదు. దీని తాలూకు డబ్బు మాత్రం కంట్రాక్టర్లకు లభిస్తుంది గాని హరిజనులకు ఎంత మాత్రం ఉపయోగం లేదు. దీనిని గురించి గత అసెంబ్లీలో నేను, ఇంకా కొంతమంది శాసనసభ్యులుకూడ చక్కని సలహాలు ఇచ్చారు. ఇది ఒక చక్కని రూపములోకి మార్చేందుకు 750 రూపాయలు ఇచ్చి, వాళ్ళకి ఇళ్ళస్థలాలు కొనిపెట్టేటప్పటికి మామూలుగా 10 సంవత్సరములు పడుతుంది. దానికన్న ప్రతీ కుటుంబానికి 500 రూపాయలు ఇవ్వండి. తప్పకుండా ఆయా గ్రామాలలో ఉండే ప్రతి హరిజనునికి ఇవ్వండి. ప్రతిగ్రామంలో కూడ అగ్రజాతులకు, ఈ హరిజనులకు తరతరాలనుంచి వస్తున్న స్నేహసంబంధాలు ఉన్నాయి. దాని

మూలాన వాళ్ళే ఇళ్లస్థలాలు కొనుక్కొంటారు. 250 రూపాయలకు ఇళ్లస్థలం కొనుక్కొని, మిగతా 250 రూపాయలకు ఒక మిద్దె ఇల్లు కట్టుకొంటారు. కనుక ఈ విధానం మాత్రం మారాలి. ఇళ్ళస్థలాలు ఇచ్చేవిషయం విడిచిపెట్టి 500 రూపాయలు వాళ్ళకు ఇస్తే, వాళ్ళే ఒక ఇల్లు కట్టుకొని, తల్లి పిల్లలు దాంట్లో సుఖంగా ఉంటారు. ఇది చక్కని సలహా కాబట్టి ఈ colonisation scheme, ఇళ్ళస్థలాల స్కీము తీసివేయండి. ఎందుకంటే దాంట్లో ఉండే చిక్కులు తగాదాలు 1952 నుంచి శాసనసభ్యులుగా చూస్తూనే ఉన్నాను. హరిజనులకు ఇళ్ళస్థలాలు ఇవ్వాలంటే, ఎక్కడో వారిని కొండమీదికి పంపమని అంటున్నారు. అంటరానితనం పోవాలని ఒకప్రక్క అంటూంటే, ఈ Social Welfare Department వారు వారిని కొండ ఎక్కిస్తున్నారు. ఇది చాల అన్యాయం. గ్రామంలో ఒకప్రక్కన స్థలం ఉంటే, అది ఇస్తే ఏమి పోతుంది. కాని ఇవ్వరు. దాని ఏదో ఒక అభ్యంతరం పెట్టినంత మాత్రాన అది ఇవ్వక పోవడం జరుగుతుంది. ఈ Social Welfare Department వారికి మాత్రం అధికారాలు లేవు. ఏమిచేయాలన్నా తాశీల్దారు ఆఫీసుకు పోవాలి. లేకపోతే Sub-Registrar's office కు పోవాలి. కనుక వీరికి అధికారాలు ఇవ్వండి. వీరికి అధికారాలు లేకపోతే, కరణంకూడ వీరికి పలికే పరిస్థితి లేదు. కనుక వీరికి తగిన అధికారాలు ఇచ్చి, వీరిచేత పనులు చేయించండి. కాని ఈ Social Department వారు కూడ సరియైన శ్రద్ధ తీసుకొనడంలేదు. ఆ Dircetor గారికి ఒక letter వ్రాసి 6 మాసాలు అయింది. ఇంతవరకు దానికి జవాబు లేదు. పరిస్థితులు ఈ విధంగా ఉంటే, శాసనసభ్యులు ప్రజలకు ఏమి చెప్పుకోవాలి. శాసనసభ్యులు ఏదైన విషయం గురించి వ్రాసినప్పుడు, దానికి త్వరలో reply ఇచ్చే రీతిగా ఉండాలి. ఆ పని చేయనివ్వండి, చేయనివ్వక పోనివ్వండి. కాని దాన్నిగురించి జవాబు అయినా వ్రాయాలి కదా. ఎందుకంటే ప్రజలకు చెప్పుకొనే బాధ్యత మాదికనుక ఈ Department లో చురుకుగా పని జరిపించాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. రెండవది, హరిజనులు బాగుపడాలంటే, వారి ఆర్థిక పరిస్థితులను బాగుపరచవలసి యుంటుంది. ఇళ్ళస్థలాలు ఇచ్చినంతమాత్రావ హరిజనులు బాగుపడలేరు. లేకపోతే జిల్లాకు ఇద్దరో, ముగ్గురో శాసన సభ్యులయినంత మాత్రాన హరిజనులు అభివృద్ధి కాలేరు. వారికి కావలసిన చిన్నచిన్న కుటీర పరిశ్రమలు కావాలన్నా, ఒక సహాకార సంఘము ఏర్పాటు చేసుకోవాలన్నా వారికేమీ లేకుండాఉన్నది. హరిజనులే కాదు, హరిజనులకంటే ఎక్కువ వెనుకబడిన జాతులుకూడ కొన్ని ఉన్నాయి. ఏదో నూటికి పదిమందో, పాతికమందో రైతాంగం ఉన్నారు. కొదమ 75 మంది పేదప్రజలు ఉన్నారు. వారందరిని కలిపి ఒక సహాకార పద్ధతిపైన

వారికి ఆర్థిక సహాయం ఇచ్చిననాడు, వారికి వర్తక వ్యాపారసౌకర్యాలు కలిగించిన నాడు, వారు చిన్న చిన్న చేతిపనులు చేసుకొని జీవించడానికి వీలుగా ఉంటుంది. అంతేగాని, ఏదో బడ్జెట్‌లో వీరికి గాను కొంత మొత్తం చూపించి నంత మాత్రాన ఏమీ జరగదు. ఈ బడ్జెట్ పుస్తకాలు చూచుకొని సంతోష పడవలసిందేగాని మరేమీ ప్రయోజనంలేదు. వారిని ఆర్థికంగా బాగుపరచ డానికి, వారిని దినదినాభివృద్ధిలోకి తీసుకు రావడానికి సక్రమమైన మార్గం అవలంబించాలి. ఆర్థికంగా వారు ముందుకు వచ్చిననాడే సాంఘికంగా ముందుకు వస్తారు; సాంఘికంగా వచ్చిననాడే రాజకీయంగాకూడ ముందుకు వస్తారు. కనుక తప్పకుండా ఇటువంటి ఏర్పాటు చేస్తారని ఆశిస్తూ సెలవు తీసు కుంటున్నాను.

శ్రీమతి ఆరుట్ల కమలాదేవి (ఆలేరు) : అధ్యక్షా! రెండు రోజులనుంచి Social welfare demand పైన discussion జరుగుతూఉంది. దీంట్లో women welfare కూడా ఉన్నది. కాని నిన్నటినుంచి మాట్లాడిన గౌరవ సభ్యులు అందరుకూడా ఈ Social welfare అంటే ఇందులో అందరు ఫూరి జనులు, మగవాళ్ళే ఉండినట్లుగా వారికి సంబంధించినట్లుగానే మాట్లాడడం జరిగింది. Social welfare అంటే, ఒకటో రెండో hostels పెట్టి రెండు మగపిల్లల schools పెట్టినంతమాత్రాన. వీరి ఆర్థికదుస్థితి పోవడానికిగాని, వీళ్ళు పై అంతస్థుకు రావడంగాని జరగదు. ఇప్పుడు మినిష్టరుగారు ఉపన్యాసము ఇచ్చినదాంట్లో, ఆ పది పేజీలలో Aftercare-homes అనేవి city లో తెరవడం అనేది ఉన్నది. దాంట్లో మగవాళ్ళు, ఆడవాళ్ళుకూడ ఉన్నారు. అది తప్ప మిగతాకార్మికులు, women welfare గురించి ఏమి జరుగుతున్నది చెప్పలేదు. వారు గ్రామాలలో చేస్తున్నపనులు ఏమిటి, హరిజనస్త్రీలు కానివ్వండి, ఇతర backward class స్త్రీలు కానివ్వండి, వారిని ఆర్థికంగా బాగుచేసి కాస్త పైకి తీసుకురావాలంటే, ఒకభూమి ఇచ్చినంతమాత్రాన పైకి తీసుకురాలేరు. ఆర్థి కంగా వారు బాగుపడరు. ఆ భూములుకూడ ఎప్పుడు ఇస్తారో దేవుడు ఎరు గును. ఈగ్రామీణ ప్రజానీకంలో స్త్రీలుఉన్నారు, backward and scheduled classes వారు ఉన్నారు. అక్కడ ఉన్నటువంటి స్త్రీలకు సంవత్సరం పొడుగునా మూడుమాసాలు మాత్రమే పని ఉంటుంది. తక్కిన తొమ్మిది మాసాలు ఊరికే ఇళ్ళలో కూర్చోవలసి యుంటుంది. వాళ్ళకు శక్తి ఉన్నది. పని చేయ గలుగుతారు, కాని వారికి పని కల్పించలేక పోతున్నారు. Backward classes కానివ్వండి, scheduled classes కానివ్వండి, వాళ్ల కుటుంబాలలో మగవాళ్ళు ఒక్కళ్ళే పనిచేసినంత మాత్రాన వాళ్ళు ఆర్థికంగా పైకి రాలేరు.

ఆర్థికంగా పైకి రానప్పుడు, ఈ అంటరానితనంపోవాలి అన్నాగాని, పై level లో కలవాలన్నా గాని, సాధ్యం కాకుండా పోతుంది. గ్రామాలలో స్త్రీలకు సంవత్సరంలో మూడునెలలు మాత్రమే పని ఉంటుంది, మిగతా కాలమంతా ఊరికే కూర్చొంటారు. అటువంటి స్త్రీలకోరకు కనీసం రెండవ plan లో నైనా, మూడవ plan లో నైనా ఏమీ చేయడంలేదు. సిటీలో నాలుగు After care Homes పెట్టి, నాలుగు Beggar Homes పెట్టినంతమాత్రాన స్త్రీల సమస్య పరిష్కారం అవుతుందని అనుకోవడం పొరబాటు. గ్రామప్రజానీకం ఉన్నారు. వాళ్ళకోరకు co-operative societies పెట్టాలి. వాళ్ళు, తట్టలు అల్లడం, బుట్టలు అల్లడం, అగ్గిపెట్టలు పని అటువంటి పనులు వాళ్ళకు కల్పించవచ్చు. వాళ్ళు ఆ పనులు చేసుకొని జీవనాధారము కల్పించుకొంటారు, అదేవిధంగా భువనగిరి ప్రాంతము మొదలైన ప్రాంతములలో తంగెడుచెక్క ఉంటుంది. ఆ తంగెడు చెక్కను ప్రభుత్వము హర్రాజ్ చేసి, ఒక Agent ను ఏర్పాటు చేస్తారు, వాళ్ళకు వీళ్ళు supply చేయాలి. చాల చెక్క వారు తీసుకొంటారు. మా జిల్లా మొత్తంలో ఈ తంగెడుచెక్క co-operative societies ఏర్పాటు చేసే వీలున్నది. ఆ విధంగా చేసినట్లయితే వాళ్ళ కష్టానికి కొంత ఫలితము కలుగుతుంది. ఆ విధంగా చేసినప్పుడు, మనము వారిని కొంతవరకు ఆర్థికంగా ముందుకు తీసుకురా గలుగుతాము. అదేవిధంగా backward classes కు హరిజనులకు hostels పెట్టామంటున్నారు. దాంట్లో 15 రూపాయలు ఇచ్చేది 20 రూపాయలు ఇవ్వబోతామని అంటున్నారు. తాలూకా centres లో కొన్ని hostels ఉన్నాయి. వాటిల్లో చాలా తక్కువ accommodation ఉంటుంది. దానిని ఎక్కువ చేసేదానికి ప్రయత్నం చేయాలి. దానితోపాటు ఈ hostels లో గాని, schools లో గాని, scholarships ఇస్తున్నారు. కాని, ఊరికి నలుగురో ముగ్గురో మగపిల్లలను పంపించ గలుగుతారు. ఆడపిల్లలను పంపించడం లేదు. కనుక, ప్రతి తాలూకా centre లోను కూడ, ఒక girls hostel, ప్రత్యేకంగా backward classes girls కు గాని, లేక cosmo-polition hostels గాని పెట్టినట్లయితే ఆ hostels లో ఆడపిల్లలను పంపించ గలుగుతారు. కనుక మనము ఏదైతే budget లో డబ్బు చూపించామో ఆ డబ్బుతో ప్రతి తాలూకా centre లో తప్పనిసరిగా ఒక girls hostel ను provide చేయాలని కోరుతున్నాను. ఈ విషయం గురించి మినిష్టరుగారు తమ సమాధానం చెప్పాలని కోరుతున్నాను. నేను వరంగల్లుకు పోయినప్పుడు కనకరత్నమ్మగారు అక్కడ నడుపుతున్నటువంటి ఒక ఆడపిల్లల hostel చూచాను. ప్రభుత్వంకూడ ఆవిధంగా ప్రతి తాలూకా centre లోను hostels నడపాలి. Private సంస్థలకు ఇవ్వాలని నేను చెప్పడంలేదు. ప్రభుత్వము

నడిపినట్లయితే వాటిని సక్రమంగా నడపగలుగుతాము. ఎవరైనా వ్యక్తులు ముందుకు వచ్చినట్లయితే, ఆ విషయం కూడ ఆలోచించి, తగు విధంగా చేయవలెనని నా ఉద్దేశ్యము.

అదేవిధంగా మన గ్రామాలలో Social Welfare Board ఉన్నది. దానిద్వారా Women's Welfare, Children's Welfare Centres తాలూకాకు అయిదారు చొ. పెట్టి గ్రామాల లెవెల్‌లో, జిల్లా లెవెల్‌లో కమిటీలు వేశారు. 5 సెంటర్సుకు ఒక C. P. O. ను ఏర్పాటు చేశాము. ఆ సెంటర్సు ఏమిచేస్తున్నవి ? మా కొలనుపాకలో దాదాపు 3, 4 సంవత్సరాల నుంచి Women's Welfare వారు పాఠశాలలు నడుపుతున్నారు. Women's Welfare అని ఉన్నదిగాని వారు స్త్రీలకు చేసేవని ఏమీ లేదు. ఆ బోర్డుకు యిచ్చే డబ్బు దండుగ. గ్రామాలలో one teacher primary schools ఉన్నవి. దానికంటె ఎక్కువపని జరుగుటలేదు. చుట్టుప్రక్కల 10 గ్రామాలలో తిరిగి social education యివ్వాలని సేవికలకు సూచనలు ఉన్నవి. వారు ఎక్కడ తిరుగుతున్నారో అర్థముకాదు. నా నియోజకవర్గములో చూస్తే యీ పని జరుగుటలేదు. గత బడ్జెటు సెషన్ సందర్భంలోకూడ చెప్పాను. C. P. O. కు ఒక జీప్, రు. 250 లు జీతంయిచ్చి 5 సెంటర్సు తిరగాలన్నారు. ఇది అనవసరమైన ఖర్చు. మా తాలూకాలో యిది నడవటంలేదని రద్దుచేయటం జరిగింది. దీనికి అయ్యేఖర్చుతో గ్రామాలలో కో-ఆపరేటివ్ సొసైటీస్ పెట్టి స్త్రీలకు ఆవిధంగా సహాయంచేస్తే లాభం కలుగుతుంది. Block level లో ఒక Social Education Officer ఉన్నది. ఆమెద్వారా social education నడిపించవచ్చును. ఆ Social Education Officer అనవసరమని నిన్న Planning Demand లో కూడ చెప్పటం జరిగింది. కాని వారిని అట్లాగే ఉంచుతున్నారుకాబట్టి వారిద్వారా social education ఎంతవరకు జరుగుతుందో ఏర్పాటుచేయాలి. ఈ Women Welfare Centres అనవసరమని, తీసేసినవాటిని ప్రైవేటుసంస్థలకు యివ్వాలని ఆలోచిస్తున్నట్లు చదివాను. అవి ఎవరికీ యివ్వకూడదని నా ఉద్దేశం. అవి తీసేసి దానిలో పనిచేస్తున్న సేవికలను కొన్ని బ్లాక్స్ (Blocks) లో టీచర్సుగా తీసుకొంటున్నారు. మిగతావారిని కూడ యితర డిపార్టుమెంట్సులో జమచేయాలి. ఒక సంవత్సరం వారు ట్రైనింగ్ పొందారుకాబట్టి తీసివేయకూడదు. Qualifications లేవని చూడకూడదు. Blocks లో తీసుకోవాలి. ఈ సెంటర్సు అనవసరం. నిర్బంధ ప్రాథమిక విద్య పెట్టబోతున్నాము. One Teacher Schools ప్రతిగ్రామములో వస్తాయి. ఆ సెంటర్సువద్దనే women's welfare centres నడుపుతున్నారు.

4, 5 సం. మొదలు 10 సం. ల పిల్లలవరకు చదువు చెబుతున్నారు. గత 3 సంవత్సరాల అనుభవంబట్టి చెబుతున్నాను. ఈ బోర్డు ఎత్తివేసి ఆ డబ్బును ఇతర కో-ఆపరేటివ్ సొసైటీస్‌కు ఇవ్వాలని నా అభిప్రాయము.

హరిజన హాస్టల్సుగురించి ఉన్నది. ఇప్పుడు వారికి రు. 20 ల చొప్పున యిస్తామంటున్నారు. బజారులో ఆహారపదార్థాల ధరలు ఎక్కువైనవి. రు. 20 లతో ఏవిధంగా వారికి అన్నం పెట్టగలరో ఆలోచించాలి. అంత తక్కువ డబ్బుతో హాస్టల్సును maintain చేయలేక పోతున్నారు. ఉదాహరణకు యిక్కడ కాస్మాపాలిటన్ హాస్టల్ గురించి చెబుతాను. వారికి రు. 15 లు చొప్పున యిస్తారు. 75 మంది పిల్లలు ఉండాలంటున్నారు. అందరినీ maintain చేయలేక 30, 64, మందిని పెట్టుకొంటున్నారు. ఇక్కడ హైదరాబాదులో ఉన్న హాస్టల్సులో కాలేజీలలో చదువుకునేందుకు ప్రశాంతంగా ఉండాలి, తిండి ఉండాలి. వారికి అన్నిసౌకర్యాలు కల్పించాలి. అక్కడ ఒక్క tap ఉన్నది, సరిగా పనిచేయదు. అందరూ ఆ tap వద్దనే ముఖాలు కడుక్కొని టైముకు కాలేజీలకు వెళ్ళాలంటే చాల యిబ్బంది పడుతున్నారు. వారికి అన్ని వసతులు సరిగా ఉండాలి.

హరిజనులకు ఇండ్లస్థలాలు యిచ్చేవిషయం ఉన్నది. ఇది చాల ముఖ్యమైనది. 1953, 54, నుండి యిచ్చిన దరఖాస్తులు యింతవరకు పరిష్కారము కాలేదు. గౌ. సభ్యులు యిచ్చిన cut-motions లో ఎక్కువ యీ ఇండ్ల స్థలాలగురించియే ఉన్నది. ఇంతవరకు రెండు ప్రణాళికలు పూర్తి అయినవి గాని యీ సమస్యనుమాత్రం పరిష్కారం చేయలేదు. కొన్ని గ్రామాలలో యీ సమస్య పరిష్కారం చేసేందుకు కలెక్టరు ప్రయత్నంచేస్తే రెవిన్యూ మినిష్టరుగారు జోక్యం కలిగించుకొని అభ్యంతరపరుస్తున్న ఉదాహరణ చెబుతాను. సూర్యాపేట తాలూకాలో నాగారం అనే గ్రామం ఉన్నది. అక్కడ కలెక్టరు ఇళ్ళస్థలం హరిజనులకు యివ్వాలని ఏర్పాటు చేశారు. కాని అక్కడ ఆటంకపరిచింది కాంగ్రెసు నాయకులే. కాంగ్రెసు పార్టీలో ఉంటేనే భూమి యిస్తామని బెదిరించారు. మంత్రిగారు ఊరిలోకిపోయి వారికి భూమి ఏర్పాటు చేయటానికి వీలులేదని stay order యిచ్చాడు. ఆయన అన్నది యిది ; "మీకు పెరళ్ళు ఉన్నవి కదా, అక్కడ ఇళ్ళు కట్టుకోండి" అని చెప్పాడు. పెరళ్ళలో ఇళ్ళు కట్టుకోమని చెప్పడం యీ మినిష్టరుగారికి ఎంతవరకు సబబో ఆలోచించాలి. అక్కడ మా లక్ష్మణాచారికూడ ఉన్నాడు. ఈనాడు యిక్కడ రామారావు ఉపన్యాసంయిస్తూ వారికి కమ్యూనిస్టులు ఏమి చేశారు, తుపాకులు యిచ్చారని చెప్పాడు. మేము ఏమిచేసినదీ హరిజనులకు తెలుసు. లావనీ

భూములకు కబ్జాలు యిప్పించింది మేము. ఈనాడు పట్టాలు యివ్వమంటే క్రిందమీద చూస్తున్నారు. 10 సంవత్సరాలు అయినా పరిష్కారం చేయలేదు. ఎవరికి యివ్వాలనే ఆలోచనలో భూసంస్కరణలు కావాలని, దున్నేవారికే భూమి యివ్వాలని చెప్పి కమ్యూనిస్టుపార్టీ ప్రోద్బలంవల్లనే ఆనాడు హైదరాబాదు గవర్నమెంటు చట్టం చేసింది. ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వచ్చిన తరువాత దానికి నామరూపాలులేకుండ చేసింది. ఇది అడిగేశక్తి కమ్యూనిస్టుపార్టీ వల్లనే కలిగింది. వారికి జాగృతి కలిగించినది కమ్యూనిస్టుపార్టీయే. గాంధిగారు చెప్పిన సూత్రాలు బాగానే ఉన్నవి. వాటిని మన మంత్రివర్గం అన్నివిధాలా అమలు పెట్టునట్లు హరిజన సభ్యులు ప్రయత్నం చేయాలి. ఇళ్ళస్థలాలు, లావనీ భూములకు పట్టాలు యిప్పించటం వచ్చే ఎన్నికలవరకైనా యీ సమస్యలు పరిష్కారం అయ్యేటట్లు అందరూ ప్రభుత్వంమీద వత్తిడి తెచ్చి చేయించాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీమతి రుక్మిణీదేవి (హిందూపూర్ - రిజర్వుడ్) : అధ్యక్షా, సంఘ సంక్షేమ మంత్రిగారు ప్రవేశ పెట్టిన యీపద్దును బలపరుస్తూ తమద్వారా వారికి కొన్నిసూచనలు చేస్తున్నాను. ఇప్పటికి రెండు పంచవర్ష ప్రణాళికలు పూర్తి చేసుకొన్నాము. రెండవ ప్రణాళికకు వీడుకోలొసగి మూడవ ప్రణాళికలో కాలు పెట్టబోతున్నాము. ఈ సందర్భములో యిప్పటివరకు జరిగిన అభివృద్ధిని ఒకసారి సమీక్షించుకొనుట మంచిది. ఈ రెండు ప్రణాళికల కాలములో కొంత వరకు అభివృద్ధి జరిగినది; మార్పు వచ్చినది. ఉద్యోగస్థులసంఖ్య రెట్టింపు పెరిగినది. కాని యీసంఖ్యలో హరిజన ఉద్యోగస్థులసంఖ్య ఎంతమాత్రం పెరిగినది ? ఎంతమంది హరిజనులకు కొత్తగా ఉద్యోగములు దొరికినవి ?—అని చూస్తే చాలా తక్కువయని చెప్పకతప్పదు. ఎన్నోవిధముల ఆర్థికంగానయితే నేమి, సాంఘికంగానయితే నేమి, వెనుకబడియున్న హరిజనులు తమ బిడ్డలను విద్యావంతులుగా చేయుటకు అష్టకష్టములు పడుచున్నారు. అన్నివిధముల అర్హతలుకలిగి పట్టభద్రులైన యువకులు ఎందరో నిరుద్యోగులుగా యున్నారు. ఆర్థికంగా యిబ్బందులపాలై నిరాశా పూరితులగుచున్నారు ఈ పట్టభద్రులైన యువకులు. ఇటువంటివారికి ప్రభుత్వము ఏమి రక్షణ కల్పించినదనే విషయం చూచుట మంచిది. ఆవిధముగా చూస్తే ప్రభుత్వం కల్పించిన రక్షణ చాలదని, అది చాల తక్కువయని చెప్పక తప్పదు. సెంట్రల్ గవర్నమెంటులో అన్ని cadres లో కూడ హరిజనులకు రావలసిన percentage ప్రకారం ఉద్యోగాలు లభిస్తున్నాయి గాని మన ప్రభుత్వంలోమాత్రం యీ percentage ప్రకారం అన్ని cadres లో ఉద్యోగాలు లభించుటలేదనే సంగతి అందరికీ తెలి

సిన సత్యము. ఈ విషయంగురించి మన ప్రభుత్వంకూడ సెంట్రల్ గవర్నమెంటు అనుసరించిన పద్ధతి ననుసరించి మన ప్రభుత్వములోని అన్ని cadres లో హరిజనులకు రావలసిన percentage ప్రకారం ఉద్యోగస్థులను నియమించినయెడల నిరుద్యోగసమస్య కొంతవరకు తీర్పవచ్చును. కాబట్టి మన ప్రభుత్వం విద్యావంతులై నిరుద్యోగులుగా ఉన్న హరిజనుల లెక్కలను తీయించి ప్రభుత్వములోని అన్ని cadres లో వారికి యీ పర్సెంటేజి ప్రకారం ఉద్యోగములు యిప్పించి న్యాయము చేకూర్పవలయునని కోరుతున్నాను. సంఘములో జరిగే **exploitation**, మోసము మొదలగు అన్యాయములు, సంఘ దురాచారములు మొదలగునవి నివారించి, సంఘములో అతడు ఒక గౌరవవ్యక్తిగా రాణించవలెనన్న విద్య ఎంతో అవసరము. సవర్ణులతోబాటు హరిజనులు విద్యావంతులైననాడే సంఘములో హెచ్చుతగ్గులు నమసి సమానత్వము ఏర్పడగలదు. మనదేశములో అక్షరాస్యులు తక్కువ. కొత్తసెన్సస్ ప్రకారం మనరాష్ట్రంలో 20%కు పైగా అక్షరాస్యులు ఉన్నారని తెలియుచున్నది. దానిలో హరిజనులు చాలతక్కువ అని చెప్పకతప్పదు. వారి విద్యాభివృద్ధికి ఎక్కువ కృషి సలపవలసిన అవసరం ఎంతైనా కలదు. అభ్యసించే హరిజన విద్యార్థులకు ప్రభుత్వం బోర్డింగ్ గ్రాంట్స్. స్కాలర్ షిప్స్ ఇస్తున్నది. క్రమక్రమంగా హరిజన విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, బోర్డింగ్ గ్రాంట్స్, స్కాలర్ షిప్స్ పెరగటంలేదు. పెరుగుతున్న ఈ హరిజన విద్యార్థుల సంఖ్యను అనుసరించి, ఈ బోర్డింగ్ గ్రాంట్స్, స్కాలర్ షిప్స్ పెంచటం అవసరము. ఈ స్కాలర్ షిప్స్ ఇచ్చే విధానంలో సెంట్రల్ గవర్నమెంట్ ఏజ్ లిమిట్, ఇన్ కమ్ ఆఫ్ పేరెంట్సు లిమిట్ మినహాయించి స్కాలర్ షిప్స్ ఇస్తున్నది. అదేవిధంగా మన ప్రభుత్వముకూడ వయోపరిమితి, తల్లిదండ్రుల ఆదాయ పరిమితి చూడకుండా, స్కాలర్ షిప్స్, బోర్డింగ్ గ్రాంట్స్ ఇచ్చి వారి విద్యాభివృద్ధికి హెచ్చు కృషి సల్పవలసిందిగా కోరుతున్నాను. హాస్టల్స్‌కు ఇచ్చే బోర్డింగ్ గ్రాంట్స్ దాదాపు 12 సంవత్సరాల నుండి ఒకేవిధముగా ఉంటున్నవి. ప్రస్తుత కాలంలో నిత్యజీవిత అవసరవస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయినవి. కాని హాస్టల్స్‌కు ఇచ్చే గ్రాంట్స్, విద్యార్థులకు యిచ్చే 15 రు. మాత్రము గొట్టెకు బెత్తెడు తోకవలె ఎదుగూబొదుగూ లేకుండా వున్నవి. ఆహారవస్తువుల ధరలు రెట్టింపు పెరిగిపోయినవి. అన్ని వస్తువుల ధరలు రెట్టింపు పెరిగినవి. కాబట్టి నేడు విద్యార్థులకు ఇచ్చే బోర్డింగ్ గ్రాంట్స్ 15 రు.లుకు రెట్టింపు పెంచడం చాల అవసరమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. బోర్డింగ్ గ్రాంట్స్ ఇచ్చే పద్ధతిలో వెనకబడిన ప్రాంతం, అభివృద్ధిచెందిన ప్రాంతములమధ్య విచక్షణ చూపటంలేదు. అభివృద్ధి పొందిన జిల్లాలకు, వెనుకబడిన జిల్లాలకంటె బోర్డింగ్ గ్రాంట్స్ ఎక్కువగా పోతున్నవి.

హరిజనుల జనాభా ననుసరించి హాస్టల్స్‌లేని జిల్లాలలో ఎక్కువగా హరిజన హాస్టల్స్ పెట్టే ప్రయత్నం చేయాలి. హరిజనహాస్టల్స్‌కు బోర్డింగ్ గ్రాంట్సును హెచ్చుగా ఎలాట్ చేయటం అవసరం. అట్లాచేసిన అన్నిజిల్లాలలోని హరిజనులు సమానంగా విద్యాభివృద్ధి పొందగలరని ఆశిస్తున్నాను. ప్రభుత్వము హరిజన విద్యార్థుల వసతి, విద్య, ఆహారసౌకర్యములయందు శ్రద్ధవహించుచున్నది. వాటితో పాటు విద్యార్థుల ఆరోగ్యము విషయమునందుకూడ శ్రద్ధవహించటము అవసరము. హరిజన విద్యార్థులకు విద్య, ఆహారము ఇచ్చినప్పటికీ, వారి ఆరోగ్యము సరిగా లేకపోతే, ప్రభుత్వం చేసే సహాయము నిష్ప్రయోజనము అవుతుంది. కాబట్టి యీ వసతి గృహములకు వారమునకు రెండుమూడు మారులైనా డాక్టర్స్ విజిట్ చేసే ఏర్పాటుచేయించి, విద్యార్థుల ఆరోగ్యము పరీక్షచేసి, వారికి తగు సలహాలు, మందులు ఇచ్చి వారి ఆరోగ్యము సక్రమంగా ఉంచునట్లు చేయవలెను. గవర్నమెంట్ హాస్పిటల్స్ ఉన్న ప్రాంతములలో ఈ హాస్టల్స్‌కు గవర్నమెంట్ డాక్టర్స్‌ను, గవర్నమెంట్ హాస్పిటల్స్ లేని ప్రాంతాల్లో ప్రభుత్వం కొంత ఆనరోరియమ్ ఇచ్చిఅయినా ప్రయివేట్ డాక్టర్స్‌ను యీ హాస్టల్స్‌కు విజిట్ చేయించవలెనని కోరుతున్నాను. బంజరు భూముల పంపకం విషయంలో హరిజనులకు చాల అన్యాయములు జరుగు చున్నవి. వ్యవసాయం వృత్తిగా ఉండిన లాండ్‌లెస్‌పూర్ హరిజనులకు మొదట పట్టాలిచ్చి, ఇతర వృత్తులచేత జీవించే లాండ్‌లెస్‌పూర్‌కు యీ బంజరు భూములకు పట్టాలనిచ్చుట చాల అవసరము. గ్రామాలలో రికార్డ్స్ తయారు చేసే గ్రామాధికారులు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్స్ హరిజనులకు చాల అన్యాయాలు చేస్తున్నారు. ఈ విషయములో సాంఘిక సంక్షేమశాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బంజరు భూముల లెక్కలు తయారుచేసి వ్యవసాయమే వృత్తిగ కలిగి వుండే లాండ్‌లెస్‌పూర్ హరిజనులకు మొదట పట్టాలు ఇచ్చి, ఆ తర్వాత ఇతర వృత్తులచేత జీవించే లాండ్‌లెస్‌పూర్‌కు పట్టాలిచ్చేటట్లు చేయటం మంచి దని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. హౌసింగ్ స్కీము అమలు జరపటంలో, హరిజనులకు ఇళ్లస్థలాలు ఇచ్చే విషయంలో చాల ఆలస్యం జరుగుతున్నది. ప్రస్తుతం ఉన్న లాండ్ ఎక్విజిషన్ ప్రొసీడింగ్స్ ప్రకారం హరిజనులకు ఇళ్ల స్థలాలు ఇవ్వటానికి కొన్ని సంవత్సరాలు పడుతున్నది. మన పొరుగునవున్న మైసూరు స్టేటులో హరిజనులకు ఇళ్ళస్థలాలు ఇవ్వటానికి ఆరుమాసాలు పడు తున్నది. ప్రస్తుతం ఉన్న లాండ్ ఎక్విజిషన్ ప్రొసీడింగ్స్‌నుమార్చి, మైసూరులో వలె హరిజనులకు ఇళ్ళస్థలాలు ఆరుమాసాలలో ఇచ్చే ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇళ్ళస్థలాలు ఇచ్చిన గ్రామాలలో ఎంతమంది హరిజనులు గృహనిర్మాణము గావించుకొనగలిగారు అన్న విషయం ప్రభుత్వం

గమనించవలసి ఉన్నది. నిత్యజీవితావసరవస్తువులు పెరిగిపోయిన యీ కాలములో తిండికి సంపాదించుకొనటమే హరిజనులకు కష్టసాధ్యము. అటువంటప్పుడు వారు గృహనిర్మాణములను ఏ విధముగా కొనసాగించగలరు ? కావున ఇళ్ళస్థలములు ఇచ్చిన ప్రతిగ్రామము లోను హరిజనులకు యీ గృహనిర్మాణ పథకములను అమలు జరపటం అవసరము. రూరల్ హౌసింగ్ స్కీము క్రింద కేంద్రప్రభుత్వము యిచ్చేడబ్బు యితర జాతులతోబాటు హరిజనులకు కూడ అందునట్లుచేసి హరిజనుల గృహనిర్మాణమునకు విరివిగా దోహదం కలిగించుట చాల అవసరము. కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీల నిబంధనలను సడలించి వారు కట్టిన ఇళ్ళపైన తాకట్టుపైన దీర్ఘకాల వాయిదాలపైన అప్పులిచ్చి వారి గృహనిర్మాణము సక్రమంగా పూర్తి అగునట్లు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రభుత్వము హరిజనులకు గ్రామము వెలుపల ఇళ్ళస్థలములు ఏర్పాటుచేసి అక్కడ ఇళ్ళు కట్టుకొనునట్లు ఏర్పాటు చేసి ఉన్నారు. కాని శ్రేయోరాజ్యములో ఉన్న మనము ఈనాటికీ అదేవిధముగా గ్రామములకు వెలుపల హరిజనులకు ప్రత్యేకమైన ఇళ్ళస్థలములు, ప్రత్యేకమైన ఇళ్లు, ప్రత్యేకమైన పాఠశాలలు, ప్రత్యేకమైన హాస్టల్సు, ప్రత్యేకమైన బావులు ఏర్పాటుచేయుట అంటరానితనమును శాశ్వతముగా నుంచునట్లు చేయటమే అవుతుంది కాబట్టి ఈ ప్రత్యేక పద్ధతికి స్వస్తిచెప్పటము చాల అవసరము. ప్రతి గ్రామానికి ఉన్న విలేజ్ సైట్‌ను ఎక్కువచేసి, దాని లేఅవుట్ వేసి, ప్లాట్స్ వేసి ఒకచోటనే కాకుండా, హరిజనులకు అక్కడక్కడ ప్లాట్స్ ఉచితంగా ఇచ్చి, మిగతా ప్లాట్స్ ఇతర సవర్ణులకు కొన్న ధరలకు ఇచ్చి, గృహాలు నిర్మించేటట్లు చేస్తే అన్ని జాతులకు ఇళ్ళస్థలములు ఇచ్చినట్లు అగును. ప్రత్యేకంగా హరిజనులకు ఇళ్ళస్థలములు ఇచ్చే పద్ధతికి స్వస్తిచెప్పినట్లు అగును. అప్పుడే ఈ అంటరానితనము కొంతవరకు నిర్మూలము కావచ్చును. దానివల్ల హరిజనులకు ఇళ్ళ స్థలములు కొనే బాధ్యత ప్రభుత్వానికి కొంతవరకు తప్పవచ్చును. ఆ విధంగా చేయవలెనని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పంచాయితీసమితులు ఏర్పడినప్పటి నుండి, హరిజన కార్యక్రమములు కొంత మందగించినవి. పంచాయితీసమితులలో హరిజనులకు సరిఅయిన ప్రాతినిధ్యము లేనందువల్ల, సమర్థవంతమైన ప్రాతినిధ్యము లేనందువల్ల, గ్రామాలలో ఎన్నికలముందు పార్టీలు కక్షలు ఏర్పడి వ్యవహారము జరుగుతున్నందువల్ల హరిజన అభివృద్ధి కార్యక్రమములు కొంతవరకు బండపడుతున్నవి. హరిజన అభివృద్ధి కార్యక్రమములు, పథకములు తయారుచేయువారు, డబ్బు యిచ్చువారు ఈ సాంఘిక సంక్షేమశాఖవారు. వాటిని అమలుచేయువారు పంచాయితీసమితి సిబ్బంది. హరిజన అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు పంచాయితీసమితులు గాని, సాంఘిక సంక్షేమశాఖ

సిబ్బందిగాని పూర్తిగా బాధ్యత వహించకుండా పోవటంచేత, ఆ కార్యక్రమాలు కొనసాగక కుంటుపడుతున్నవి. అందువల్ల పంచాయితీసమితులకు ఈ బాధ్యత లేకుండా చేసి, హరిజన అభివృద్ధి కార్యక్రమముల నిర్వహణ బాధ్యత సంఘ సంక్షేమశాఖకు అప్పగించటము అవసరమని చెబుతూ నా ఉపన్యాసమును ముగిస్తున్నాను.

శ్రీమతి పి. వాణీరమణారావు (భద్రాచలం-రిజర్వుడ్) : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ప్రవేశపెట్టిన యీ డిమాండ్‌ను బలపరుస్తూ కొన్ని విషయాలు వారిదృష్టికి తెస్తున్నాను. హిల్‌ట్రయిబ్స్ నివసిస్తున్న ప్రాంతాలు చాల వెనుక బడి ఉన్నవి. వారికి బడ్జెటులో కేటాయించిన మొత్తము నిజమైన గిరిజనులకు సక్రమంగా ఖర్చుచేయబడటంలేదని మంత్రిగారికి సవినయంగా మనవిచేయు చున్నాను. ప్లెయిన్స్‌లో ఉన్న గిరిజనులకు ఎక్కువఖర్చుచేస్తూ, గోదావరి అవతలప్రక్కన ఉన్నటువంటి ఏజన్సీ ప్రాంతాలలో ఉన్న గిరిజనులకు బడ్జెట్‌లో కేటాయించిన మొత్తములో తక్కువ ఖర్చు చేయబడుతున్నది. గిరిజనులకు కేటాయించిన ఎమౌంటులో మన్యప్రాంతం గిరిజనులకు ప్రత్యేకం కేటాయించ వలెనని నేను మంత్రిగారిని కోరుతున్నాను. గిరిజనప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ విధానము సక్రమమైన పద్ధతిలో లేదని యీ సందర్భంలో నేను చెప్పకతప్పదు.

తెలంగాణా rules ప్రకారంగా నూగూరు భద్రాచలం తాలూకాలలో పరిపాలన సాగడం సాధ్యం కావడంలేదు. అక్కడి officers తెలంగాణా rules కు అలవాటు పడినవారగుటచే వారికి agency rules తెలియక పరి పాలన సరైన పద్ధతిలో జరగడంలేదు. Agency ప్రాంతాలలో గిరిజనులను అభివృద్ధిలోకి తీసుకురావాలంటే ప్రత్యేకపరిపాలన ఉండాలి. దానినిగురించి ముఖ్యమంత్రిగారు శ్రద్ధ తీసుకుని గిరిజనాభివృద్ధికి ఎక్కువగా పాటుపడవలెనని కోరుతున్నాను. మనకు స్వతంత్రం సిద్ధించి 12, 13 ఏండ్లు అయినప్పటికీ యింత వరకు గిరిజన ప్రాంతాలలో త్రాగడానికి మంచినీళ్ళబావులుకూడ లేవుఅంటే చాల సిగ్గుకరమైన విషయం. మన్యప్రాంతాలలో ఉన్న గిరిజనరైతులు 30, 40 సంవత్సరాలనుంచి వ్యవసాయం చేస్తున్నప్పటికీ వారికి పట్టాలు లభించలేదు. ఆతరువాత వచ్చినవారికి పట్టాలు లభించి అంతకంటె ఎక్కువగా వ్యవసాయంలో అభివృద్ధిలో ఉన్నారు. గిరిజనులు 30, 40 సంవత్సరాలనుంచి వ్యవసాయం చేస్తున్నప్పటికీ వారికి పట్టాలు లభించలేదు. దానికి కారణం వాళ్లు officers ను influence చేయలేకపోవడమేమోనని నా అనుమానం. పట్టాలు లేకపోవడం చేత గిరిజనరైతులు అభివృద్ధిలోకి రావడానికి అవకాశంలేదు. Revenue Loans, Agricultural Loans మొదలైన వ్యవసాయానికి కావలసిన సదు

పాయాలు ఏవీ వారు గవర్నమెంటునుంచి పొందలేకుండా పోతున్నారు. అందుచేత మంత్రిగారు ఈ విషయంలో శ్రద్ధతీసుకుని ప్రత్యేకమైన staff ను నియమించి వెంటనే వారికి పట్టాలు యిప్పించే ఏర్పాటు చేయాలని కోరు తున్నాను. గిరిజనప్రాంతంలో కాలనీలు పెట్టారు. మనిషికి 5 ఎకరాలు యిస్తూ యిళ్ళుకట్టించి వ్యవసాయ పరికరాలు అన్నీ supply చేస్తే కొండలమీదనుంచి గుట్టలమీదనుంచి, లోయలనుండి దిగివచ్చి ఆ యిళ్ళల్లో కాపురం ఉండమని అన్నారు. అన్ని సదుపాయాలు బాగానేచేశారు. కాని వ్యవసాయానికి కావలసిన నీటి సదుపాయాలు చేయనప్పుడు ఇన్ని సదుపాయాలు చేసినా ప్రయోజనం లేదు. విద్యావిషయకంగా గిరిజనులు చాల వెనుకబడిఉన్నారు. 100 కి ఒక్కరు కూడ ఉన్నారో లేదో అనుమానమే. గవర్నమెంటువారు గిరిజనప్రాంతాలలో schools ఎక్కువగానే ఏర్పాటుచేసినారుగాని గిరిజన బాలబాలికలకు తగిన సదుపాయాలు లేకపోవడంచేత, వారికి ప్రోత్సాహం లేకపోవడంచేత వాళ్ళు విద్య నేర్చుకోకపోవడం జరుగుతున్నది. అక్కడ ఉన్న విద్యార్థులకు, వారి తల్లితండ్రులమీద ఏవిధంగాను ఆధారపడకుండా అన్ని సదుపాయాలు గవర్నమెంటు కలుగజేసినట్లయితే ఎక్కువమంది విద్య నేర్చుకోడానికి అవకాశం కలుగుతుంది. ఆ సదుపాయములను కలుగచేయవలసిందని ప్రభుత్వమును కోరుతున్నాను. College seats లోను, ఉద్యోగాలలోను, scholarships లోను హరిజనులకు, గిరిజనులకు కలిపి కొన్నిసీట్లు కేటాయించడం చాల అన్యాయం. హరిజనులకంటె గిరిజనులు చాలముందుకు వచ్చారు. అందుచేత గిరిజనులకు separate గా యిన్ని సీట్లు కేటాయించాలని మనవిచేస్తున్నాను. Agency ప్రాంతాలలో ఉండే గిరిజనులకు యితర వెనుకబడినజాతులకు ప్రభుత్వం ఏవిధమైన సదుపాయములు కలుగజేయడంలేదు. Tribes కోసం budget లో కేటాయించిన మొత్తాలను హరిజనులకు, గిరిజనులకు యితర వెనుకబడిన జాతులకు అందరికీ ఖర్చుచేయబడుతోంది. ఈ డబ్బులోకూడ వారికి ఏవిధమైన లాభము కలగడం లేదు. అందువల్ల agency లో ఉన్నటువంటి హరిజనులకు, యితర వెనుకబడిన జాతులకు హరిజన fund లో నుంచి సదుపాయములు కలుగజేయాలని మనవి చేస్తున్నాను. ఏప్రాంతం అయినా అభివృద్ధి చెందాలంటే రహదారులు చాల అవసరం. రహదారులు అవసరమైన గ్రామాలు ఎన్నో ఉన్నాయి. కోయగ్రామాలలో approach roads లేకపోవడం మూలంగా ఒక ప్రాంతంనుంచి యింకోప్రాంతానికి పోవడానికి వీలులేకుండా ఉన్నది. వర్షాకాలంలో కొండవాగులవలన మూడు నెలలవరకు ప్రయాణసదుపాయములు లేకపోవడం జరుగుతున్నది. అందుచేత రహదారులు చాల అవసరం. అవి సాధ్యమైనంత త్వరలో ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నదని ప్రభు

త్వానికి మనవి చేస్తున్నాను. భద్రాచలంనుంచి నూగూరుతాలుకావరకు ఒక్కటేరోడ్డు ఉన్నది. ఆ రోడ్డుపైన 10, 12 కొండవాగులు ప్రవహిస్తూ ఉన్నవి. అది ఎప్పుడో బ్రిటిష్ ప్రభుత్వకాలంలో 80 సంవత్సరాలక్రితం వేసినటువంటి రోడ్డు. ఆ కొండవాగులలో ఒక్కదానికికూడ bridge లేకపోవడం చాల ఆశ్చర్యకరమైన విషయం. వైద్యం విషయంలో గిరిజనులు అనేక యిబ్బందులు పడుతున్నారు. అక్కడ ప్రభుత్వం ఏర్పాటుచేసిన hospitals, maternity centres చాల ఉన్నవిగాని డాక్టర్స్‌మాత్రం లేరు. నేను 4 సంవత్సరాలనుంచి చెబుతున్నాను. వాజేడు నాగారం అనేచోట 4 సంవత్సరాలనుంచి డాక్టర్ లేడు. అక్కడ యింతవరకు డాక్టర్‌ను post చేయలేదు. కొన్ని hospitals కు buildings మాత్రం కట్టారు. Beds supply చేయలేదు. ఈ విధంగా ఎన్నో పనులు అవకతవకగా ఉన్నవి. అవన్నీ ప్రభుత్వం గుర్తించి తగిన ఏర్పాట్లు చేయవలెనని కోరుతున్నాను. నూగూర్ తాలుకాలో ఒక బ్లాక్ పెట్టారు. ఆ బ్లాక్ పెట్టినందువల్ల ఏమీ ప్రయోజనం లేదని నేను అనుకుంటున్నాను. గిరిజనులు ½ contribution యివ్వడం సాధ్యం కాదు. అందుచేత ఈ బ్లాకులు కాకుండా multipurpose blocks ఏజన్సీ ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. నూగూరు తాలుకాలో 3 జమీందారీలు ఉన్నాయి. (1) నూగూరు, (2) ఆలపాక, (3) చర్ల. ఈ జమీందారీ విధానం వెంటనే రద్దు చేయాలి. రంపచోడవరం, ఎల్లవరం తాలూకాలలో ఉన్న ముఠాదారీ system ను వెంటనే రద్దుచేసి అక్కడ ఉన్న రైతులకు సదుపాయాలు కలుగజేయడం చాల అవసరం. ఆంధ్రప్రదేశ్‌లో ఈ మూడు స్థలాలలోనే ఈవిధానం ఉన్నదని నేను అనుకుంటున్నాను. ముఖ్యమంత్రిగారు శ్రద్ధతీసుకుని సాధ్యమైనంత త్వరలో ఈ జమిందారీ, ముఠాదారీ విధానములను రద్దుచేయవలసిందని కోరుతున్నాను.

శ్రీ మందసాయిలు (పర్కాల్-రిజర్వుడ్): అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన demand ను బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను హరిజనుల, గిరిజనుల సమస్యమీద చాలమంది మాట్లాడారు. దేశము అన్ని రంగాలలో అభివృద్ధి కావాలని, జనాభాకు తగిన పథకాలు వేసి, ఆర్థికస్థోమతు కలిగించేకొరకు ఏర్పాట్లు చేసినప్పుడు ఈ యొక్క దరిద్రజాతి హరిజనుల, గిరిజనుల, తదితర వెనుకబడిన జాతులకొరకు ఈ మూడు పంచవర్ష ప్రణాళికలలో ఏవిధమైన పథకము వేయనందుకు చాల విచారకరముగా ఉన్నది. 100 కి 25 మంది చొప్పున జనాభా పెరిగింది అని మొన్ననే జనాభాలెక్కలు తీశారు. దాదాపు కోటివరకు మన ఆంధ్రప్రదేశ్‌లో జనాభా పెరిగినప్పుడు

ఉన్న budget ను తీసివేసి దినదినము తక్కువ చేస్తున్నారు అంటే అది చాల విచారపడవలసిన విషయం.

విద్యారంగాన్ని పరిశీలించుదాం. చదువుకున్నవాడు బాగుపడతాడనే సిద్ధాంతం ఉంది. నిజమే. కాని చదువుకోడానికి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశా లెలా వున్నాయో ఆలోచించండి. గత సంవత్సరపు స్కాలర్‌షిప్పు ఇంతవరకు ఇవ్వలేదు. ఇంకో పది రోజుల్లో స్కూల్సు, హాస్టల్సు మూసివేయబడ నున్నాయి. ఇంతవరకు వారికి స్కాలర్‌షిప్పు ఇవ్వకపోతే వారేవిధంగా చదువుకోవాలి? మా జిల్లాలో మెడికల్ కాలేజి ఉంది. ఇతర కాలేజీలు, హైస్కూల్సుకూడ ఉన్నాయి. అక్కడకూడ ఇంతవరకు స్కాలర్‌షిప్పు పంచలేదు. అధ్యక్షా, తెలంగాణాలో దాదాపుగా 70 వరకు హాస్టల్స్ ఉన్నాయి. ఆంధ్రలో దాదాపు 500 దాకా వున్నాయి. అవసరాన్ని తెలుపుతూ ఫలానాచోట, కనీసం జిల్లా హెడ్ క్వార్టర్సులోనైనా ఒక హాస్టల్స్ నెలకొల్పవలసినది అని వ్రాస్తే 'వీలు కాదని' తెలియజేస్తూ వుంటారు. మా వరంగల్లు జిల్లా హెడ్ క్వార్టర్సు చాల పెద్దది. అక్కడ ఒక గరల్స్ హాస్టల్ నెలకొల్పవలసినదిగా తెలియజేసి, మూడు సంవత్సరాలుగా పైరవీ జేస్తున్నప్పటికి అక్కడ నెలకొల్పలేదు. ఇంక స్కాలర్‌షిప్పు మొదలగునవి ఇచ్చేవాటికి సంబంధించి జిల్లాపరిషత్తుకు అధికారాలు ఇచ్చారు. ఆ హెడ్‌మాస్టర్ సైన్‌చేయనక్కరలేదట. పంచాయితీ ప్రెసిడెంటు సర్టిఫై చేస్తేనేగాని ఆ పిల్లవానికి స్కాలర్‌షిప్ ఇవ్వరట. గ్రూప్‌లు, పార్టీ కక్షలువుంటున్న సమయంలో వారేవిధంగా సర్టిఫై చేస్తారో మీరే గమనించండి. ఈ విషయాన్ని ప్రభుత్వం చాల సీరియస్‌గా ఆలోచించాలని నేను ముఖ్యమంత్రి గారికి సవినయంగా మనవిజేస్తున్నాను. దీనివలన చాల అన్యాయము జరిగే అవకాశ ముంది. కనుక దీనిని వెంటనే తీసివేయాలి.

ఇళ్ళస్థలాలకు సంబంధించి పది, పదిహే నేళ్లుగా ఒకటే గోలగా వుంది. ఈ గోల ఎన్నాళ్ళకు తగ్గుతుందో తెలియయడంలేదు. నా నియోజకవర్గములో చాల గ్రామాలలో వర్షములవలన చెరువులలో అనేక ఇళ్ళు మునిగిపోవడం జరుగుతున్నది. వారు దరఖాస్తులు పెట్టుకుంటున్నారు. లీడర్సుగాని, జిల్లా పరిషత్తు ప్రెసిడెంటు మొదలగు బలమున్నవారి ప్రాంతములలో మాత్రము స్థలాలు ఇవ్వబడుతున్నాయి గాని, నిజంగా నష్టపడినవారికి ఈ సౌకర్యము కలగడంలేదు. ఇందులో ఎంతో పక్షపాతం జరుగుతున్నది. ఇటువంటి అన్యాయము జరుగకుండా ఇకనైనా ప్రభుత్వం అరికట్టడానికి ప్రయత్నించాలని నేను ప్రభుత్వానికి మనవిజేస్తున్నాను. గత సంవత్సరం ఇళ్ళస్థలాలకు సంబంధించి మా జిల్లాకు 20 వేల రూపాయలు కేటాయించారు. అది లాప్స్ కాబడి తిరిగి

పంపివేయబడడం జరిగింది. దీనికి కారణం ఏమిటి ? దీనికి బాధ్యు లెవరు ? ఇదివరకు పద్ధతిప్రకారం ఒక గ్రామం తరువాత మరో గ్రామానికి పూర్తిగా సౌకర్యం కల్పించుకుంటూ పోయేవారు. ఇప్పుడు సమితులు వచ్చినతరువాత, ఒక్కొక్క గ్రామానికి ఐదు, పది ఇళ్ళచొప్పున పంచుకుంటున్నారు. ఈ విధంగా గ్రామానికి ఐదు, పది యిళ్ళు యిచ్చి హరిజనులు బాగుపడ్డారనుకోవడంవలన లాభమేమీ లేదు. ఈ పద్ధతిని తీసివేసి పూర్తిగా ఒక్కొక్క గ్రామానికి యీ సౌకర్యాన్ని కల్పించుకుంటూపోవడం అవసరమని నేను ప్రభుత్వానికి మనవిజేస్తున్నాను.

ఇదివరకు బీదపిల్లలు రాత్రి పాఠశాలలలో చదువుకొనడానికి అవకాశముండేది. ఇప్పుడా అవకాశం లేదు. రాత్రి పాఠశాలలను తీసివేశారు. వారు పగలు చదువుకొనడానికి అవకాశం లేదు కాబట్టి రాత్రిపూటైనా వారు చదువుకొనడానికి ప్రభుత్వం సౌకర్యం కల్పించవలసి వుంది. వారికి కావలసిన లాంతర్లు, గానునూనె యిచ్చి ఈ వయోజనవిద్యావిధానాన్ని పునరుద్ధరించవలసిందిగా కూడ నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇక, బంజరుభూముల సమస్య వుంది. ఇది ఎన్ని సంవత్సరాలుగానో అపరిష్కృతంగా వుండిపోయింది. రెవిన్యూమంత్రిగా తమరు యిష్టంవచ్చినప్పుడల్లా ఒక గస్తీ జారీచేస్తూ ఉంటారు. నాకు తెలిసినంతవరకు వారావిధంగా 11 గస్తీలు జారీచేశారు. ఇంక యీ జాతికి ఎప్పటికి మోక్షం వుంటుందో నాకు అర్థం కావడం లేదు. ఈ రెవిన్యూమంత్రిగారు వున్నంతకాలం ఇది ఇట్లా వుండవలసినదేనా ? అసలు వీరికొక సిద్ధాంత మొకటి లేదా ? పంచుతామనిగాని, పంచమనిగాని ఏదో ఒకటి తేల్చేస్తే సరిపోతుంది గదా. దీనికి సంబంధించి ప్రొసీజర్ క్లియర్ గా వుండకపోవడంవలన అనేకమంది బేదఖలు కాబడి నష్టపడడం జరుగుతున్నది. తెలంగాణాప్రాంతమునకు సంబంధించి అనేకమంది దొడ్లు కట్టుకుని, బావులు త్రవ్వుకుని ఎంతో ఉపయోగకరముగా చేసుకున్నారు. వారిని ఇప్పుడు బేదఖలు చేస్తున్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారు ఆలోచించవలసినదిగా నేను కోరుతున్నాను. ఇందులో రాజకీయ బాధితులనేవారికి పట్టాలు యివ్వడం జరిగింది. ఇది ఏమి న్యాయం ? ఈ అన్యాయాన్నిగూర్చి ఆలోచించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

దేశంలో అంటరానితనం ఇంకా పోలేదు. శ్రీ కల్లూరి సుబ్బారావుగారు ఇందుకు ప్రచారం అవసరమన్నారు. వారితో నేను ఏకీభవిస్తాను. కాని అందుకు పెద్దవారు, కల్లూరి సుబ్బరావుగారివంటివారు, కోటిరెడ్డిగారివంటి అనుభవం కలవారు పదిమంది నచ్చజెప్పగలవారు పూనుకుని చేయవలసి వుంటుంది. నావంటివారు పోతే ఎవరు వింటారు ? రిటైరైన జడ్జిస్ అనేక

మంది వున్నారు; మంత్రులున్నారు; ఇంకా అనేకమంది పెద్దలున్నారు. గాంధి గారి సిద్ధాంతం ప్రకారం హృదయపరివర్తనకొరకు వారు ప్రయత్నించవలసి వుంది. ప్రచారం చేయవలసి వుంది. అవసరమనుకుంటే వారికి కొంత 100, 150 జీతంకూడ ఏర్పాటు చేయవచ్చును. మొన్న పదిహేడవ తేదీన నా నియోజకవర్గములో హరిజనులు దేవుని మ్రొక్కడానికి పోతే దెబ్బలు కొట్టడం జరిగింది. నేను అప్పుడు హైదరాబాదులో వున్నాను. ట్రంక్‌కాల్ వచ్చింది. వెంటనే మంత్రిగారికి తెలుపడం జరిగింది. అక్కడవున్న పోలీసు వారుకూడ ఆ విషయంలో పక్షపాతం వహించారు. తప్పుడు రిపోర్టులు ఇచ్చారు. డాక్టర్‌గారుకూడ అందులో చేరడం జరిగింది. నేను యస్.ఐ. వద్దకు వెళ్లి సత్యాగ్రహంచేసి వచ్చిపోతానంటే ఆయనవచ్చి ఇనస్పెక్షన్ జరిపారు. ఈ విధంగా శిథిలం చేశారు. కోర్టులోకూడ న్యాయం జరుగకండా చేయడం జరిగింది. ఇందుకు కారణం పోలీసులు తప్పుడు రిపోర్టులివ్వడమే. కోర్టు ఎక్కువగా పోలీసు రిపోర్టుపై ఆధారపడుతుంది గనుక ఆ విధంగా జరగడం సంభవించింది. కనుక ప్రభుత్వం ఇన్ని లక్షలు ఖర్చుపెడుతున్నాననిగాక, ఇటువంటి పెద్దలను ఇందుకు నియమించి తగు ప్రచారం ప్రజలలో కావించి యీ అంటరాని తనాన్ని నిర్మూలించడానికి ప్రయత్నించవలసిందిగా కోరుతున్నాను.

పోలీసులకు ఖర్చు పెడుతున్నామనే దానికంటే కాంగ్రెసులో కాని, కమ్యూనిస్టులలో కాని పెద్దలైనవారు నలుగు రైదుగురితో అంటరానితనం రూపుమాపడానికి తగిన ప్రచారము జరిపే యేర్పాట్లు కావించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ యన్. రాములు (బ్రాహ్మణతర్ల): అధ్యక్షా, సామ్యవాద సమాజం స్థాపించడమే తమ లక్ష్యమని చెప్పుకుంటున్న కాంగ్రెసుప్రభుత్వం అమలు జరుపుతున్న విధానంచూస్తే హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులవారిని నిరాశావాద సమాజంవైపునకు తీసుకువెడుతున్నట్లుంది. వాస్తవికదృష్టితో హరిజన సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉన్నట్లే కనబడదు. స్వాతంత్ర్యం వచ్చి 14 సంవత్సరాలైనది. ఈనాటికి హరిజనుల ఇండ్లసమస్య పరిష్కరించబడలేదంటే సిగ్గుచేటు. ఎన్నో సంవత్సరాలనుంచి హరిజనులు అట్టడుగున పడిపోయారు. ఒక్కసారే వారిని మీదకు తీసుకురావాలంటే కష్టం. మరి కొన్నివేల సంవత్సరాలు కావాలిఅని ప్రభుత్వం చెబితే చెప్పవచ్చు; అది బాగానే ఉంటుంది. చెబుతున్నది సామ్యవాద సమాజమే అయినా, పనులు అందుకు విరుద్ధంగా జరుగుతున్నాయి. ఇండ్లస్థలాలు గురించి 14 సంవత్సరాలుగా ఏమి జరిగిందని చూస్తే, ఏమీ జరుగలేదని కాంగ్రెసుసభ్యులే చెబుతున్నారు.

కాలనైజేషన్ స్కీము క్రింద రు. 750 లు మంజూరు చేస్తున్నాము. ఆవిధంగా గృహాలు కడుతున్నాము అన్నారు. It is only for exhibition. హరిజనులందరు ఇపుడు పెంకుటిండ్లలోనే నివశిస్తున్నారా ? మీరు రు. 750 లు ఇస్తే మేము రు. 750 లు వేసుకుని పెంకుటిండ్లు కట్టుకుంటామని హరిజనులు కోరలేదు. ప్రభుత్వం తనంతతానే సామ్యవాద సిద్ధాంతం అమలుజరపాలనే ఉద్దేశంతో రు. 750 లు తాము ఇస్తామని రు. 750 లు labour, material రూపంలో ఇచ్చుకోవాలని అన్నారు. ఈనాడు హరిజనులు నివశించేఇండ్లు రు. 850 లు కంటె కావు. ప్రభుత్వం రు. 750 లు ఇచ్చి వారిని రు. 750 లు తెచ్చుకోమనడం హరిజనులకు పెంకుటిండ్లు కట్టిస్తున్నామని చెప్పుకోడానికి, exhibition కు ఉపయోగిస్తుందితప్ప మరేమీకాదు. అందుకే ఇదంతా exhibition అన్నాను. రు. 750 లు బదులు రు. 850 లు ఇస్తే వారు మట్టిఇండ్లు గడ్డితోనో, చొప్పతోనో కట్టుకుంటారు. ఏమైనా repairs వచ్చినా తేలిగ్గా చేసుకోవడానికి వీలుంటుంది. పెంకుటిండ్లు రిపేర్స్వస్తే చేసుకోవడానికి శక్తి ఉండదు. కట్టిన మరునటి సంవత్సరమే కూలిపోయే అవకాశాలు ఏర్పడుతున్నాయి. గాంధీభవన్‌దగ్గర All India Exhibition జరిగింది. దేశంలో ఎంత అభివృద్ధి జరిగిందో తెలియజేయడానికని అంతా పెట్టారు. కాలనైజేషన్ ఇండ్లు హరిజనులకు కట్టిస్తున్నామని exhibition తప్ప మరేమీలేదు. మరునటి సంవత్సరంలో ఇల్లు పడిపోతే బాగుచేసుకోడానికి ఏమి వసతులున్నాయి; అప్పుడైనా ఇస్తామా ? అనేది ఆలోచించడంలేదు. వాస్తవికదృష్టితో చూడాలి, ఇప్పుడే మిత్రులు చాలామంది చెప్పారు—మూడు నాలుగువందలు ఇస్తే హరిజనుల ఇండ్లసమస్య తీరుతుందని. దీనికంతకు కొన్ని కోట్లరూపాయిలు కావాలి, ఎక్కడనుంచి వస్తుంది అంటే దానికి హరిజనులు ఏవిధంగా చెప్పగలరు ? ప్రభుత్వంవారే ఉపాయం ఆలోచించాలి, ఎంతో ధనం అప్పుతెస్తున్నారు ; ఎన్నో లోన్సు float చేస్తున్నారు. హరిజనుల గృహసమస్యను తీర్చడానికి 15, 20 కోట్ల రూపాయిల లోన్ float చేసి మూడవప్రణాళికా కాలంలోనైనా ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను. బంజరుభూముల సమస్య ఎంతకాలంగానో ఉంటున్నది. ఇంకా పరిష్కారం కాలేదు. ఒకప్రక్క అధికాహారోత్పత్తి చేయాలని చెబుతూ మరొకప్రక్క ఎక్కువగా పండించడానికి భూములను ఇప్పించాలని హరిజనులు దరఖాస్తులు పెడితే వాటిపై ఎట్టిచర్య తీసుకోలేదు. తాలూకా ఆఫీసులలో ఏఏ బంజరు భూములకు, పట్టాలు ఇవ్వబడుతాయో నెంబర్లువేసి అక్కడ పెట్టించామని దరఖాస్తులు పెడితే అవి మంజూరు చేయబడతాయని రివెన్యూ మంత్రిగారు చెప్పారు. హరిజనులకు తమంత తామే చేసుకోగలిగిన శక్తి సామర్థ్యాలు లేవని అందరికి తెలుసు. రాజకీయబాధితుడు బ్రిటిషుప్రభుత్వంతో

పోరాడిన చైతన్యవంతుడు. అటువంటి రాజకీయ బాధితుడే తనకు కావలిసిన భూమిని ఇప్పటివరకు సంపాదించుకోలేక భూమి నాకు అక్కరలేదనే తలంపుకు వచ్చాడు. అటువంటప్పుడు హరిజనుడే తనంతటానే తాలూకా ఆఫీసుకు వెళ్ళి పట్టానెంబర్లు తెలుసుకుని దరఖాస్తు పెట్టాలంటే బంజరుభూముల సమస్య నిజంగా పరిష్కారం చేయాలనే తలంపు లేదని చెప్పకతప్పదు. భూము లిస్తామని సాకుగా చెప్పవచ్చును తప్ప మరొకటి కాదు. వ్యవసాయ సంస్కరణ లను అమలుచేసి హరిజనులకు భూములు పంచుతాం అన్నారు. స్వతంత్రపార్టీ వారము ఉన్నది వున్నట్లు ఖచ్చితంగా చెబుతాము. కాంగ్రెసు ప్రభుత్వము అనుకునేది ఒకటి; చెప్పేది ఒకటి; చేసేది ఒకటి. ఈ విషయం వ్యవసాయ సంస్కరణల చట్టంవల్ల నిరూపణ అయినది. బంజరుభూములు ఎన్ని వేల ఎకరాలు మిగిలాయో అర్థం అవుతూనేవుంది. హరిజనులు వెళ్ళి స్వయంగా దరఖాస్తులు పెట్టేబదులు ఒక గ్రామంలో ఎన్ని బంజరుభూము లున్నాయో స్వయంగా తెలుసుకుని వాటిని హరిజన కుటుంబాలకు ఇస్తూ ప్రభుత్వమే ఉత్తరువులు చేస్తే బాగుంటుంది. లేనినాడు బంజరుభూములు ఇతర జాతులవారికి, భూకామందు లకు, పలుకుబడి గలవారికి పోతాయి. ప్రభుత్వం బంజరుభూములను హరిజను లకు సక్రమముగా అలాట్‌మెంటు జరిగే ఏర్పాట్లు చేయాలి. హరిజనుల అంటరానితనం పోవాలన్నా, ముందుకు తీసుకురావాలన్నా ఏవో హరిజన day చేస్తున్నాము, ఏవో సౌకర్యాలు కల్పిస్తున్నాము, అంటే ప్రయోజనం లేదు. హరిజనులు సంఘంలో ప్రత్యేకమైన కార్యక్రమానికి నియోగింపబడ్డా రని అర్థం అవుతోంది. ఆ కార్యక్రమాలు ఇతరులుకూడ చేయవచ్చునని నిరూ పించడానికి కొన్ని రాష్ట్రాలలో ఊడ్చే వృత్తిని ఇతర కులాలవారికి అధిక వేతనాలిచ్చి చేయిస్తున్నారు. ఆ పద్ధతిని మన రాష్ట్రములో కూడ అమలు జరిపితే, ఊడ్చే వృత్తి హరిజన తెగకే సంబంధించినది కాదని, అందరికి సంబం ధించినదని అర్థము అవుతుంది. అదేవిధంగా కాఫీహోటల్సు హరిజనులచేత పెట్టిస్తే అంటరానితనం నిర్మూలమవడానికి కొంతవరకు ఉపయోగపడుతుంది. కాఫీహోటల్సు పెట్టడానికి కొంత ధనసహాయం చేయాలని కోరుతున్నాను. హరిజనులకే సదుపాయాలు చేయకపోయినా, వారి పూరిగుడిసెలపై కూడ మునిసిపాలిటీలు, పంచాయితీలు పన్నులు వేస్తున్నాయి. వాటిని వారు కట్టుకో లేని పరిస్థితిలో ఉన్నారు. వారిని House Tax నుంచి exempt చేయడం కాని, మునిసిపాలిటీలకు ఆ House Tax కు బదులు ఏదైనా compensation ఇవ్వడంకాని చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

కుటీర పరిశ్రమలను ఏర్పాటుచేస్తే జీవనభృతికి అవకాశం ఉంటుంది. శ్రీకాకుళంజిల్లాలో ఇటికలు, ఇంటిపెంకులు తయారుచేయడం; జోళ్లు, తోళ్లు తయారుచేయడం, సున్నపురాయి కాల్చడం ఇటువంటి పరిశ్రమలు ఎన్నో హరిజనులకు ఆర్థికస్థోమతు లేనందువల్ల ఆ పనులు వారంతట వారు చేయలేక కూలీలుగా వ్యవహారం చేస్తున్నారు. వారికి అటువంటి ఫెసిలిటీస్ ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు ద్వారా కలుగజేయాలని నేను కోరుతున్నాను. గిరిజనుల సమస్య వచ్చినప్పుడు ఏజెన్సీలో ఉండే గిరిజనులకు సౌకర్యాలు జరుగుతున్నాయి గాని, ప్లెయిన్సులో ఉండే గిరిజనులకు గ్రాంటు లేదని అటువంటి సౌకర్యములు ఏర్పాటు చేయడంలేదు. త్రాగడానికి మంచినీటి బావులను గిరిజనులకు ఏర్పాటుచేయాలి. వారు తెచ్చే కట్టెలకు పన్ను వేస్తున్నారు. ప్రభుత్వంవారు ఏ సౌకర్యములు చేసినా, చేయకపోయినా వారు తెచ్చుకునే కట్టెలమీద పంచాయితీవారు వసూలుచేసే 'ఆశీలు'లను రద్దుచేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

Smt. T. Lakshmikanthamma (Khammam-General): Madam Deputy Speaker, I rise to support the demand. The 5 minutes you have so kindly given me I would like to concentrate on that portion of the demand which had been neglected in the explanatory note that has been presented to us. I saw the explanatory memorandum only to find one sentence about Women's Welfare. At least I expected that I may find something in the note about this particular subject but I find only a mention about a few shelter homes that are there in the State. At least I expected to see what are the institutions in the State for women and what is the work that is being done by them for women.

The Minister for Social Welfare (Smt. Masooma Begum) : Women's Welfare comes under 'Miscellaneous' and I do not think the Demand has been moved by the Minister for Agriculture who is in charge of Labour and Miscellaneous.

Smt. T. Lakshmikanthamma : Then I shall speak on the demand 'Miscellaneous'.

శ్రీ యస్. వేమయ్య (బుచ్చిరెడ్డిపాలెం - రిజర్వుడ్) : అధ్యక్షా, ఈ డిమాండుపై మొట్టమొదట మంత్రిగారు ఇచ్చిన Note చాల స్వల్పంగావుంది. తృప్తిగా లేదని నా విమర్శ. హరిజన సమస్యమీద అనేకమంది మాట్లాడారు.

కాంగ్రెసు వైపునుంచిగాని ప్రతిపక్షం నుంచిగాని మాటలాడిన సభ్యులు చాల విమర్శలు ప్రభుత్వంమీద చేస్తున్నారు. ఉప ముఖ్యమంత్రిగారిమీద సోషలు వెల్ఫేరు మంత్రిగారిమీద వారుచేసిన విమర్శలు మళ్ళీ నేను చెప్పడం బాగుండదు. కాని యీ విమర్శలన్నీ ఎందుకు వస్తున్నాయంటే గవర్నమెంటు నిజముగా ప్రజాస్వామ్యమును అమలు జరపడంలేదు. సోషలిస్టిక్ ప్యాటర్న్ ఆఫ్ సొసైటీ పేరు చెబుతున్నారు గాని నిజముగా జరపడం లేదని స్పష్టంగా తీసుకు వస్తున్నారు. 1917-18 నుంచి హరిజన వెల్ఫేర్ మొదలుపెట్టడం, గాంధీగారు ఉపవాసదీక్ష ప్రారంభించడం అంబేద్కర్ గారు పూనాప్యాక్టు తీసుకురావడం అక్కడనుండి హరిజన సేవాసంఘం ఏర్పడి థక్కర్ బాబా మొదలయినవారు కమిటీలో సేవ చేయడం ప్రారంభించారు. పొట్టిశ్రీరాములు మొదలగువారు చాలమంది సేవచేశారు. చేస్తూనేవున్నారు. క్రిస్టియన్ మిషనరీలు మతం పేరుతో నయినా కొంత సేవచేయడం జరిగింది. ఇవన్నీ చూస్తూఉంటే పురోగమించామా లేదా అని చూసుకుంటే విమర్శలు చేస్తుంటే ఎంతవరకు అభివృద్ధి అయ్యామంటే బొత్తిగా అభివృద్ధి కాలేదని చెప్పడం నాకుకూడ సబబుకాదు. కాని ఆశించిన మేరకు నార్మలుగా రావలసిన రిజల్ట్సు దీంట్లో రావడంలేదని స్పష్టంగా తెలుస్తోంది. అనేకమంది సభ్యులు రామస్వామిగారు, ఎక్సుమినిస్టరు కూర్మయ్యగారుఆవేదనపడి చెప్పారు. అవన్నీ క్షుణ్ణంగా ప్రభుత్వం తీసుకోవాలని నేను చెబుతున్నాను. బడ్జెటు అంకెల జగ్లరీగావుంది. కొన్నిచోట్ల ఎక్కడం, తగ్గడం కనిపిస్తుంది. స్థూలంగాచూస్తే—There is a distinct cut in the demand అని తప్పకుండా చెప్పవలసి వస్తోంది. ఉదాహరణకు షెడ్యూల్డు ట్రైబ్సుకి 1959-60 లో 78,47,248 రూపాయలు ఉంటే 1960-61 లో 1,40,00,000 రూపాయలు ఇవ్వబడినది. ఈ సంవత్సరం 68,72,000 రూపాయలిచ్చారు. షెడ్యూల్డు క్యాస్ట్సుకి 59-60 లో 1,50,00,000 రూపాయల చిల్లర ఇవ్వబడినది. 60-61 లోని రివైజ్డు ఎస్టిమేటు 1,40,00,000 రూపాయలు ఉంటే యీ సంవత్సరం 1,16,00,000 రూపాయలు అలాట్ చేశారు. డినోటెడ్ ట్రైబ్సుకి 59-60 లో 8,81,399 రూపాయలు ఉంటే 60-61 లో 34,46,600 రివైజ్డు ఎస్టిమేట్ వచ్చింది. కాని 35,44,000 ఎక్కడ? ఈ సంవత్సరం అలాట్ మెంట్ 15,99,600 ఎక్కడ? ఈ విధముగా క్షుణ్ణంగా తీసుకుంటే తక్కువగా అలాట్ మెంటు జరిగిందని, ఒకప్రక్క జనాభా పెరుగుతోంది. ఆశలు పెరుగుతున్నాయి. కాని అలాట్ మెంటు తగ్గిపోయినదని గట్టిగా విమర్శించవలసి వస్తోంది. మంత్రిగారు స్కాలర్ షిప్పు క్రింద 9-10 లక్షలు యిస్తున్నట్లు తెలుస్తోంది. సంతోషమే. కాని 25 లక్షలు రిక్వయిర్ మెంటు ఉన్నప్పుడు యింకా ఎక్కువ యివ్వాలి. వాటితోపాటు సబ్ హెడ్సుక్రింద ఎడ్యుకేషను

క్రింద 59-60 లో 13,68,000 రూపాయలుంది. 1960-61 లో 12 లక్షల చిల్లర ఉంది. ఈ సంవత్సరము 16,83,000 రూపాయలు యిచ్చారు. పబ్లిక్ హెల్తు ఉంది. చాల ముఖ్యమయినది. బరియల్ గ్రౌండ్సు, పాత్ వేస్ చాల అవసరం. అనేకచోట్ల హరిజనులకు దారులు లేకుండా చేసిన సమస్య ఉంది. గత సంవత్సరంకూడా చెప్పాము. అలాట్ మెంటు లేదు. 59-60 లో 5,31,000 రూపాయలు యిస్తే గతసంవత్సరం అసలు లేదు. ఈ సంవత్సరమన్న, కేటాయింపులో హెచ్చడానికి బదులు తగ్గిపోతోంది. ఆ విధముగా ఆశించిన ఫలితాలు రావడం లేదు. హెచ్చుడబ్బు యిచ్చినప్పటికీ హరిజనులకు డైరెక్టుగా చెందడం లేదు. 50% సిబ్బంది క్రింద ఖర్చవుతోంది. మిడ్ డేమీల్సు లోను రోడ్లలోను కంట్రాక్టర్లకు పోతోంది. శ్రీకాకుళం జిల్లాలో హరిజనులకు యివ్వాలంటే కంట్రాక్టుకు యివ్వాలని పట్టుదల పట్టినట్లు మిత్రులు చెప్పారు. ఈ డబ్బు అంతా హరిజనులకు కాకుండా హరిజనేతరుల జేబులలోకి పోతుంది. ఎక్కువ బాధపడుతున్న హరిజనులకు అందేటట్లు చూడాలని మనవి చేస్తున్నాను. మంత్రిగారు ఒక నోట్ యిచ్చారు. కపటం లేకుండా మంత్రిగారు అలాట్ మెంటు విషయంలో ఒప్పుకున్నారు.

1960-61 లో medical క్రింద allot చేసినది 55 వేలు వుంటే 31 వేలు ఖర్చుపెట్టబడింది. అట్లాగే house sites క్రింద రు. 10,03,600 allot చేస్తే 8 లక్షలు ఖర్చుపెట్టారు. House sites గురించి అనేకసార్లు ఇక్కడ ప్రశ్నల సందర్భంలో చెపుతూనే వున్నాము. House sites క్రింద ఇచ్చిన ఖర్చుపెట్టకుండా వుండడానికి కారణము ప్రభుత్వమువారు చెప్పాలి. ఈ సంవత్సరం కొంత అలజడిజరిగింది. అంతకుముందు తీసుకొంటాను. 1953-54లో రు. 10,800 allotment వుంటే రు. 1,000 లు ఖర్చుపెట్టారు, 1954-55 లో 2 లక్షలు allotment ఐతే 1 లక్ష 84 వేలు ఖర్చుపెట్టారు. 1955-56 లో 2 లక్షలు allotment వుంటే 1 లక్ష 94 వేలు ఖర్చుపెట్టారు. ఇలా lapse అయిపోవడానికి కారణము డిపార్టుమెంటుయొక్క లోపమని చెప్పాలి. ఈ Social Service Department చాల powerful గాను, independent department గాను వుండాలి. అంతకుముందు Social Welfare Department లో వుంటే, ఇప్పుడు Education Department లో కలిపివేశారు. అసలు ఈ డిపార్టుమెంటు వుందా లేదా ప్రశ్న వేస్తే ఇంతవరకు జవాబు రాలేదు. ముఖ్యమంత్రిగారు బహుశా రేపు అనుకొంటాను — చెపుతానని వాయిదా తీసుకొన్నారు. ఈ డిపార్టుమెంటులో attraction కల్పించాలి. ఈ డిపార్టుమెంటుకు పోతే promotions లేవని ఎవ్వరు పోకుండా వున్నారు. ఈ డిపార్టుమెంటులోకి

మంచి Social service చేసేవారిని తీసుకొని రావాలి. దీనియొక్క set up వెంటనే మార్చాలని కోరుతున్నాను. "Social Welfare allowance" అని ఏర్పాటుచేసి ఉద్యోగులను recruit చేసుకొని పని త్వరగా జరిగేటట్లు చూడాలని మనవిచేస్తున్నాను. ఈ మధ్య జిల్లాపరిషత్తులకు Social Welfare Department ను hand over చేయడమువల్ల చాల ఇబ్బందులు కలిగినవి అన్నమాట. 1959 నుంచి mid-day meals పెడుతున్న కంట్రాక్టర్లకు ఇంతవరకు bills రాలేదని అనేక ఉత్తరాలు నాకు వచ్చినవి. కావలి తాలూకా నాగలవరం గ్రామంనుంచి ఒక కంట్రాక్టరు తనకు ఎంత డబ్బురావాలో ఒక list పంపించారు. ఈ డిపార్టుమెంటులో మంచి excercise చేసే ఆఫీసర్లు వుండాలి. దీనిని జిల్లాపరిషత్తులనుంచి తీసివేసి direct గా పెడితే మంచిదని చెప్పారు. చాల మంది జిల్లాపరిషత్తులలో exclusive గా హరిజను మెంబర్లచే ఒక standing committee గా పెట్టి దీనికి collector ను responsible person గా పెట్టి పని చేయించాలి. land revenue విషయములో ఏ విధముగా fix చేసి review చేస్తున్నారో అట్లాగే social welfare work మీద కూడ priority ఇచ్చి కలెక్టరుయొక్క responsibility ని fix చేయాలి. అలాచేస్తే ఆలస్యము జరగకుండా వుండే దానికి వీలవుతుంది. కాని లేకపోతే ఇది సాధ్యము కాదు. Land Acquisition Act లో అనేక సమస్యలున్నవి. ఇప్పుడున్న act వల్ల ఏమీ జరగడము లేదు; amend చేయాలని అంటున్నారు. 10 సంవత్సరాల నుంచి ఇక్కడ నేను మెంబరుగా వుంటున్నాను. సెంట్రల్ అక్టును మనము ఏమీ చేయలేము. మనము అసమర్థులం అని చెప్పుకోవడం సబబుకాదు. మనము ఒక్కరోజులో act pass చేసుకోవచ్చు. మనము సెంట్రల్ అక్టుమీద ఆధారపడవలసిన అవసరం లేదు. కాని ఇంతవరకు ఈ అక్టును చేయడానికి పూనుకోవడం లేదు. Advisory Committee లు వున్నవి. State Advisory Committees వున్నవి. అనేకమంది మెంబర్లుగా వున్నారు. అనేక తీర్మానాలు చేస్తున్నారు. కాని అవి అమోదించబడ్డం లేదు. ఎక్కువ భాగము ఆమోదించడానికి ప్రయత్నము చేయాలి. Advisory Committees, state level లోనే కాకుండా block levelలో కూడ వుండడము అవసరమని మనవిచేస్తున్నాను. Extention Officers, ఇరిగేషన్‌కు, ఎడ్యుకేషన్‌కు, కో-ఆపరేషన్‌కు వుంటున్నారు. కాని social welfare కు Extention Officers లేరు. Social Welfareలో కూడ Extention Officers, V. L. Ws. వుండడం అవసరమని మనవి చేస్తున్నాను. Retire అయినవారిని condemn అయినవారిని తీసుకొనివచ్చి Welfare Officersగా వేస్తున్నారు. Promotions కావలసినవారిని, young people ను తీసుకొనివస్తే వారికి interest ఎక్కువగా వుంటుంది. మా జిల్లాలో

D.W.O. 15 రోజులకు ఒకరు చొ.న మారిపోయారు. కాబట్టి promotions వచ్చే ఈ డిపార్టుమెంటులో వేయాలని మంత్రిగారికి తెలియచేస్తున్నాను. హరిజనులలో ఎక్కువభాగము వ్యవసాయ కార్మికులుగా వుంటున్నారు. మనదేశములో ఎంతోమంది వ్యవసాయ కార్మికులు పనిలేకుండా వృథాగా వున్నారు. Plans వస్తున్నవి, పోతున్నవి. కాని వారిశక్తిని నిర్దుష్టముగా ఉపయోగించలేకుండా పోతున్నాము. దానివల్ల చాల చావులు సంభవిస్తున్నవి. వారి అప్పులు పెరిగినవి. జీవనప్రమాణము తగ్గింది. Percapita Income తగ్గిందని స్పష్టముగా తెలుస్తున్నది. దీనినిగురించి ప్రభుత్వము చర్య తీసుకోవాలని మనవిచేస్తున్నాను. పార్వతీపురం సబ్ ఇనస్పెక్టరు చేసే లంచగొండితనం గురించి, ఎంత తీవ్రముగా వున్నదీ గున్నయ్యగారు చెప్పారు. పోలీసుశాఖోద్యోగులు చేస్తున్న లంచగొండితనము గురించి చెపుతున్నపుడు వారినిగురించి enquiry చేయడానికి ప్రభుత్వము సిద్ధముగావుందా అని ప్రశ్నిస్తున్నాను. అనేకచోట్ల బావులనుంచి హరిజనులు నీరు తెచ్చుకొనేటప్పుడుకూడ పోలీసుశాఖ సరియైనశ్రద్ధ వహించడంలేదని చెపుతున్నాను. ఎక్కడెక్కడ ఏమిచేశారు అని ఒక periodical report ను ప్రతినెల తీసుకోవాలి. పోచిరెడ్డిపాలెంలో పబ్లిక్ బావి వుంది. దానినుంచి నీరు తెచ్చుకోకుండా హరిజనులను బాధపెట్టడం, కొట్టడం జరిగింది. మేముపోయి నీరు తోడమంటే నీరు తోడినతరువాత నూతిలో కిరసనాయిలు, పేడ కలిపారు. పోలీసువారికి రిపోర్టు చేశాం. వారు ఇంతవరకు కేసుకూడ పెట్టలేదు. సాక్ష్యము కూడ కనపడుతోంది. ఇది cognizable offence అని చెప్పి చర్య తీసుకొంటారా అంటే ఏమీ చర్య తీసుకోవడంలేదు. అసలు చట్టమువుందని పోలీసువారికి తెలియదేమో అని నేను భావిస్తున్నాను. బావులు త్రవ్వుతున్నారు. Caste Hindus కి పనికివచ్చేటట్లుగా త్రవ్వుతారు. ఏదోవిధముగా హరిజనులకు ఇబ్బంది కలిగేటట్లుగానే త్రవ్వుతారు. ఆత్మకూరు తాలూకాలో గండ్లవీడు అనే గ్రామము వుంది. అక్కడ హరిజనులకోసము బావి త్రవ్వారు. ఆ బావి పూర్తి అవగానే Caste Hindus పోయి హరిజనులు నీరుకోసము రాకుండా అడ్డగించారు. పోలీసుకు రిపోర్టుచేశాను. 2 సంవత్సరాలయినది. ఆ బావిని హరిజనులకు hand over చేయలేదు. ఇంకొకబావిని త్రవ్వించడానికి వారికి ఏమీ ఏర్పాటు చేయలేదు.

ఆత్మకూరు తాలూకాలో కడవరపాడు అనే గ్రామము ఉంది. అక్కడ హరిజనులకు యిచ్చిన భూములలోని పైరును అక్కడ వుండే భూస్వామి కోయించుకొనటానికి ప్రయత్నం చేశాడు. మేము వేసుకొన్న పైరును నువ్వు కోసుకొనటానికి వీలులేదని హరిజనులు అతనికి అడ్డుపడితే పోలీసులు వచ్చి

ఆపారు. చివరకు ఆ భూస్వామే పైరు కోసుకొన్నాడు. అతనిపై ఎలాంటి కేసు పెట్టలేదు. మనం చెప్పే సోషలిస్టిక్ పాట్రన్ ఆఫ్ సొసైటి అనేది భూస్వాములకు, ధనవంతులకే వర్తిస్తుంది.

ఇక P. W. D. విషయానికి వస్తాను. చెన్నరాయనపాలెంలో మురుగు నీటి పారుదల విషయం, మంచినీటి వసతి విషయం 1921 నుండి ఇప్పటివరకు పెండింగ్‌లో వున్నది. నేను member అయినప్పటినుండి అడుగుతున్నా, అది ఇప్పటివరకు పరిష్కారం కాలేదు. అత్తలపాలెం అనే గ్రామంలో పట్టాకు ఇవ్వతగిన భూమిని చెఱువు అని చెబుతున్నారు. తరుణవాయిలో భూమిని 1988 నుండి మేము తవ్వుకొంటున్నాము. అక్కడ కాలువ అవసరం అని అడుగుతున్నా, అది ఇంతవరకు పెండింగ్‌లో వుంది. P. W. D లో ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయి. లేబర్ కంట్రాక్టు సొసైటి కాండి, మీకు సహాయం చేస్తామని చెప్పారు. ఆ సొసైటి పెట్టుకొన్నప్పటికీ పనులను ఆ సొసైటీకి ఇవ్వకుండా వ్యక్తులకే ఇస్తున్నారు. ఈ విధంగా ఫిషర్ మెన్ సొసైటీలు, కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలలో కూడ జరుగుతున్నది. సూళ్ళూరుపేట తాలూకాలో పాటంచీడ అనే గ్రామములో కొంత భూమి వుంది. అచ్చట మద్రాసులోనివారే ఒక సొసైటీగా ఏర్పడి దానిని అనుభవిస్తున్నారు. స్థానికమైన ప్రజలకు స్థానంలేదు. మద్రాసునుండి వచ్చినవారిని తొలగించవలసిందని అక్కడి స్థానిక అధికారులు చెబుతున్నా మన ప్రభుత్వం stay order ఇస్తూ జిల్లా ఎడ్మినిస్ట్రేషన్‌లో ఇంటర్‌ఫియర్ అవుతున్నది.

కో-ఆపరేటివ్ డిపార్టుమెంటులో కూడ అనేక అవకతవకలు జరుగుతున్నాయి. నాగాయికుంట, సర్వేపల్లి Field Labour Societies register చేయటము లేదు. బండ్లవాడలో Fishermen Co-operative Societies కలెక్టరు లీజ్‌కు ఇస్తే రెవిన్యూమంత్రి దానికికూడ stay order ఇచ్చారు. అటువంటి విషయాలలో ప్రభుత్వం జోక్యం కల్గించుకొనటం మంచిది కాదు.

అటవీశాఖకు సంబంధించి forest officers హరిజనులకు ఇబ్బంది కలిగే విధంగా ప్రమోషన్స్ విషయంలోకాని, రిక్రూట్ చేసే విషయములో కాని అనేక అన్యాయాలు చేస్తున్నట్లు నెల్లూరు జిల్లాలో అనేక ఉదాహరణలు వున్నాయి. అటువంటివాటి గురించి దర్యాప్తు చేయించి హరిజనులకు న్యాయం కలుగ చేయాలని కోరుతున్నాను.

ఇక ప్లానింగ్ శాఖవుంది. డిసెంట్రిలేజేషన్ అని చెబుతూ బ్రిటిష్‌వారి కాలంనుండి హరిజనులకువున్న రిజర్వ్డ్ సీట్స్‌ను జిల్లాపరిషత్తులు వచ్చిన తరువాత వీటిని రద్దుచేసి వారుకూడ జనరల్ సీట్‌కు పోటీ చేయవచ్చునని

చెబుతున్నారు. అలా కాకుండా హరిజనులకు ప్రత్యేక స్థానాలు వుండాలని కోరుతున్నాను.

రెవెన్యూ డిపార్టుమెంటులో ప్రతి పనిలోనూ ఎంతో ఆలస్యం జరుగుతున్నది. ఇక్కడ ఉప ముఖ్యమంత్రిగారు రైతులకు సివాయిజమా రైట్స్ లేవు. వారిని ముందు తొలగిస్తాము. తరువాత ఇస్తాము అని చెప్పారు. ముందు తొలగించటం ఎందుకు? ఆ తరువాత ఇవ్వటం ఎందుకని అడుగుతున్నాను. వున్న వారిని అలాగే వుంచాలని మనవిచేస్తున్నాను. నెల్లూరు జిల్లాలో 10 వేల హరిజన కుటుంబాలు tank hed lands ను సాగు చేసుకొంటున్నారు. వారిని తొలగించవలసిన అవసరం లేదని గోపాలరెడ్డిగారు చెప్పారు. రెవెన్యూబోర్డు మెంబర్ ఈ భూములను సాగుకు ఇవ్వవచ్చు అని చెప్పారు. కాని ఈనాడు ఉప ముఖ్యమంత్రిగారు వారిని తొలగించవలసిందని ఉత్తర్వులు ఇస్తున్నామని చెబుతున్నారు. ఈ విధానం హరిజనుల ఆర్థికస్థితిని బాగుపరచటానికి ఏవిధంగా పనికివస్తుందని ప్రశ్నిస్తున్నాను. 20, 30 సం॥ల నుండి సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టటానికి ప్రయత్నిస్తున్నారు, ఇవ్వతగిన భూములను హరిజనులకు ఇవ్వాలంటే project effected area అని అంటున్నారు. కాని ఆ భూములను రాజకీయ బాధితులకు ఇవ్వాలంటే అప్పుడు అవి project effected area కాదని అంటున్నారు. ఈ విధంగా జరిగిన సంఘటనలు అనేకం వున్నాయి. Board standing orders scction 15, 21, 16 లో వున్నవాటిని గ్రహించి ప్రభుత్వం ఏ చర్యాతీసికొనటం లేదు. అల్లూరు గ్రామంలో ఎన్నోసంవత్సరాలనుండి సాగుచేసుకొంటున్న హరిజనులను వెళ్లగొట్టి ఆ భూమిని రాజకీయ బాధితులకు ఇస్తున్నారు. నేను ఎసంబ్లీకి ప్రశ్న పంపిస్తే అది reserve land ను ఎసైన్ చేసినప్పుడు హరిజనులకు రిజర్వ్ చేయాలని బోర్డుస్టాండింగ్ ఆర్డర్స్‌లో స్పష్టంగా వున్నా దానిని మంత్రిగారు లక్ష్యపెట్టకుండా తమ ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు. ఆత్మకూరు తాలూకాలో కటగండ్లు అనే గ్రామంలో 1950 నుండి 40 ఎకరాలున్నా హరిజనులకు మంజూరుచేస్తే అక్కడి భూస్వామి వారిని తొలగించాడు. ఆ భూమిని వారికి ఇవ్వటానికి మంత్రిగారు stay arder ఇచ్చారు, అది మూడు సంవత్సరాలైనా మన సెక్రటేరియట్‌లో యింకా pending లోవుంది, ఈవిధంగా మంత్రిగారు సహాయం చేయటానికి పూనుకొంటున్నారు. హరిజనులు అభివృద్ధిలోనికి రావాలంటే కనీసం బంజరుభూములనైనా వారికి సక్రమంగా పంచాలి. అప్పుడే అస్పృశ్యత దూరం అవుతుంది. కేవలం మాటలవల్ల అస్పృశ్యత దూరంకావడం కల్ల. మొన్నెదో ప్రశ్న సందర్భంలో అస్పృశ్యతాచట్టంక్రింద case పెడితే

4 రూపాయలు జరిమానా వేసినట్లు చెప్పారు. వారికి ప్రత్యేకమైన house sites, ప్రత్యేకంగా బావులు ఇవ్వటంవల్ల వారింకా దూరంగానే వుంటున్నారు. వారికి గ్రామాలలోనే ఆ అవకాశాలు కల్పిస్తేకాని అస్పృశ్యత అనేది లేకుండా పోదు. వారి హాస్టల్స్‌లో సానిటేషన్ సరిగా వుండేటట్లు హెల్త్ డిపార్టుమెంటు వారు శ్రద్ధ తీసికోవాలి. అక్కడ సౌకర్యాలు సక్రమంగా లేక జబ్బులు పడు తున్నారు. అంతేగాక ఇప్పుడువున్న బోర్డింగ్ గ్రాంటు 15 రూపాయలు కాకుండా దానిని 20 రూపాయలకు పెంచటానికి చర్యలు తీసికోవాలని కోరు తున్నాను.

తరువాత, ఈ services లో, ఉద్యోగస్థులలో హరిజనులు చాలతక్కువ అని అన్నారు. ఈ reservation ఎట్లా అమలుజరుగుతుంది అంటె ఇది అమలు జరగడంలేదు. ఈ reservation కాగితాలమీద మాత్రమే ఉన్నది. కాని ఇతర రాష్ట్రాలలో, పంజాబులోగాని, ఒరిస్సాలోగాని, మధ్యప్రదేశ్ సౌరాష్ట్రాలలో గాని, బాగా reservation ఇవ్వడం జరిగింది. ఇవన్నీ కూడ last year కూడ నేను స్పష్టంగా చెప్పాను. మిత్రులు రాజేశ్వరరావుగారు, ఈ విషయంలో ఏలాంటి చర్యలు తీసుకోవలసిందికూడ స్పష్టంగా చెప్పారు. కాని, ప్రభుత్వము దాన్నిగురించి ఏలాంటి చర్యలు తీసుకొనడం లేదు. ఆ reservation అమలు జరుగుతుందా లేదా అనేది చూడాలి. Service Commisson కూడ ఈవేళ adequate instructions ఇచ్చి. ఇటువంటిది జరుగుతుందా లేదా అనేది చూడాలి. అంతేగాకుండా, Union Public Service Commission లో కూడ, ఇంతకుముందు మద్రాసునుంచి మన ఆయన ఒకరు ఉన్నారు. ఆయన బహుశ retire అయిపోతున్నారని అన్నారు. అదేవిధముగా మన రాష్ట్రంనుంచి ఒక అయన Union Public Service Commission లో ఉండేవిధంగా మన ప్రభుత్వము ప్రయత్నించి. తరువాత promotions చేసేటప్పుడు ఇది only recruitment గాని promotions కానంటారు అన్నమాట. పోయిన సంవత్సరం కూడ నేను ఇది చెప్పాను. Home Minister నుంచి ఒక circular కూడ వచ్చింది. వాళ్ళ standards తగ్గించాలి. వాళ్ళకు Special tests వగైరా లేకుండా, recruitment అనే సమస్య లేకుండా వాళ్ళను promote చేయాలని నేను మనవి చేస్తున్నాను. Promotions లో వాళ్ళకు తప్పకుండా reservetions ఇవ్వాలని మనవి చేస్తున్నాను. అట్లాగే R. T. C. కండనులకు promotions ఇచ్చేవిషయంలో కూడ శ్రద్ధతీసు కోవాలి. ఇప్పుడు I. A. S. లో Governcrs గా గాని ఎవరైనా కండనులు ఉన్నారా అంటే లేరు. అయితే అంత శాకుడు గలిగినవారు వాళ్ళలో లేరా

అంటే ఉంటారు. కన్పడకపోవచ్చు. కాని దాన్నిగురించి ప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకోడంలేదు, దానిలోకూడ మంత్రిగారు చర్యలు తీసుకోవాలని మనవిచేస్తు న్నాను. అదేవిధంగా tribes విషయం ఉన్నది. ఈ Forest Department లో చాలామంది ఉద్యోగాలు కావాలని కోరుతారు. ఈ tribes కు Forest Depertment అంటే బ్రహ్మాండమైన భయం అన్నమాట. సూలూరుపేట తాలూకాలో అక్కడే శ్రీహరికోట ఉన్నది. అక్కడవాళ్ళు ఈ Forest Department అంటే గడగడ వణకిపోతారు అన్నమాట. పోలీసు డిపార్టుమెంటు అంటే భయములేదుగాని, Forest Department అంటే వాళ్ళు భూతాల మాదిరిగా ఈ tribes వారికి కన్పడుతున్నారు. అటువంటిది లేకుండా చేయాలి. ఈ tribes area లో బాగా పనిచేసే వారిని అక్కడ Agency allowance ఇచ్చి నియమిస్తే బాగుంటుంది. హరిజనులు బాగా పనిచేసేవారిని అక్కడ Agency allowency ఇచ్చి, ఆవిధంగా recruit చేసే ప్రయత్నం చేయవలె నని కోరుతున్నాను. అక్కడ ఉన్నటువంటి hostels వగైరా అన్నీకూడా Plains లో పెట్టకుంటే Agency interior లో పెట్టాలని నేను కోరు తున్నాను. తరువాత శ్రీహరికోటను Agency area గా treat చేసి అక్కడ రోడ్డు వసతులు వగైరా అన్నీ కల్పించాలి. అక్కడ ఉన్నటువంటి వెట్టిపద్ధతి జట్టిపద్ధతి, ముఠాదారి పద్ధతి, వతన్‌దారు పద్ధతి ఇవన్నీకూడా రద్దు చేయాలి. ఇప్పుడు ఉద్యోగస్థులలో గ్రామాధికారులు, వంశ పారంపర్యంగా ఉండేందుకు Supreme Court Judgment ప్రకారం మన ప్రభుత్వము తక్షణమే చర్యలు తీసుకొని దానిని అమలుచేసే దానికి మంత్రిగారు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

మలయప్పన్‌గారి కమిటీయొక్క రిపోర్టు ఎన్నో సంవత్సరాలనుంచి ప్రభుత్వంవారి ముందు ఉన్నదన్నమాట. ఆ కమిటీవారు అనేకమైన recommendations చేశారు. కాని వాటిని ఈ ప్రభుత్వము ఇదివరకు అమలు పరచడంలేదు. కొన్ని అమలు చేయడానికి మాత్రం ప్రయత్నాలు జరుగుతు న్నాయి. వాటిని కూడ పూర్తిగా అమలుపరచడానికి ప్రయత్నం చేయాలని నేను మనవిచేస్తున్నాను. ముఖ్యంగా హరిజనుల ఆర్థికస్తోమత కోసం ఒక fund ఏర్పాటుచేసి, దానికి అయిదుకోట్ల రూపాయలు ప్రతిసంవత్సరం earmark చేసి, దానిని filt up చేస్తూ ఉన్నట్లయితే, దానితోటి అనేకమైన పనులు సాధించడానికి వీలు అవుతుంది. అనేకమైన సొసైటీలు హరిజనులకు పెట్టవచ్చు. Field Labour Societies మొదలైనవి అనేకము ఉన్నాయి. కాని ఈ రోజున Central Bank వారు వాళ్ళకు అప్పులు ఇస్తున్నారా

అంటె ఇవ్వడంలేదు. వాళ్ళకు ఇచ్చేదానికి Central Bank వారు ఇష్టపడడం లేదు. అందువల్ల ఈ హరిజనులకు ఒక Financial Corporation గాని, Central Bank గాని ప్రత్యేకంగా ఇచ్చి వాళ్ళకు credit facilities ఇచ్చి వాళ్ళకు సొసైటీ సౌకర్యాలు కల్పించే విధానానికి పూనుకోమని మంత్రి గారిని కోరుతున్నాను. అదేవిధంగా నాగళ్ళు పద్ధతి ఉన్నది. దీనివల్ల అక్కడ labourers ను అంతా పీడిస్తున్నారు. కనుక అటువంటిది లేకుండాచేసి grain banks పెట్టాలని కోరుతున్నాను. గ్రామోద్యోగస్తులకు వంశపారంపర్యపు హక్కు పోతుందికాబట్టి ప్రతిగ్రామంలోను కొంతమందిహరిజనులకుఒక training ఇచ్చి వాళ్ళకు standered ఇచ్చి, ఎప్పుడైనా ఖాళీలు వచ్చినప్పుడు వారిని ఆ ఉద్యోగాలలో వేసినట్లయితే, అక్కడ అస్పృశ్యత పోవడానికిగాని, వాళ్ళకు సంఘములో status రావడానికిగాని వీలవుతుంది. ఆ విధంగా వారికి చాలా సహాయం చేసినట్లవుతుందని మనవిచేస్తున్నాను. ఈ హరిజనులకు indebtedness చాలా జాస్తిగా ఉన్నదన్నమాట. ముఖ్యంగా అది Agency ప్రాంతంలో ఎక్కువగా ఉన్నది. దానిని scale down చేయడానికి ఒక legeslationతీసుక వచ్చిదానికోసం పనిచేయాలని మనవి చేస్తున్నాను, ఇక హరిజనులు అనేకమంది పాకీపని చేస్తూ చాలా నిర్దుష్టమైన జీవితము గడుపుతున్నారు. పాకీ పనివాళ్ళు ఉండే కొంపలకు గనుక పోతే చాలా కంపు కొడుతుంది. అక్కడ నివసించ డానికి వీలులేదు, దానికోసం మునిసిపాలిటీలకు, పంచాయతీ బోర్డులకు immediate గా orders ఇచ్చి వాళ్ళకు వెంటనే houses కట్టించాలని చెప్పి ఆవిధంగా వాళ్ళకు వెంటనే housing facilities కల్పించడానికి ప్రయత్నించ వలెనని మనవి చేస్తున్నాను, ఒక హరిజనులకు legal aid అనేది కాగితాల మీద ఉన్నదిగాని వారికి ఏమాత్రం అది అందడంలేదు. కనుక Criminal లో గాని, Civil లో గాని వారికి legal aid కొరకు ఒక వంతు అయినా allot చేసి ఆవిధంగా వారికి అందేటట్లు చేయవలెనని మనవి చేస్తున్నాను. ఇక minimum wages Act కు agricultural labourers కు వర్తింపజేసే విషయం అట్లాగే pending లో ఉన్నది. దీనిని వెంటనే ప్రభుత్వము పరిశీలిం చాలి. ఇక తంగేడుచెక్క కొట్టే కూలీల విషయం చూసుకుంటే వాళ్ళకు రోజుకు రెండు అణాలు, పావలా ఇస్తున్నారంటే, ఎంత ఘోరంగా వారిని exploit చేస్తున్నారో మనకు స్పష్టంగా అర్థం అవుతుంది. కాబట్టి తంగేడు చెక్క కొట్టేవాళ్ళకుకూడా ఒక minimum wages fix చేసి వెంటనే దానిని అమలువరచే దానికి ప్రయత్నం చేయవలెనని, సొసైటీలకైనా ఈ తంగేడు చెక్క కొట్టేదానికి ఇవ్వవలెనని, ఈ చర్యలన్నీ తీసుకొంటారని ఆశిస్తున్నాను. వీటన్నింటిని ఎక్కువ లోతుగా తిరిగి చెప్పడానికి టైము చాలటంలేదు

ముఖ్యంగా హరిజనులకు ఆర్థికస్తోమత కలిస్తేచాని వారు బాగుపడలేరు, దానికోసం ఈబంజరు భూములువగైరా అన్నీ వాళ్లకు పంచిపెట్టి ఆవిధంగా వాళ్లకు న్యాయం కలుగజేసినప్పుడే అది వస్తుందన్నమాట. ఇప్పుడు నానా రకాలుగా కోట్లు కొలది ఈ రూపాయలు ఖర్చుపెడుతున్నారు, వాళ్ళ కొరకని, Establishment కు 50 per cent, అని దానికి ఇంత, దీనికి ఇంత అని ఈ విధంగా ఖర్చుపెట్టె దానికంటె, వాళ్ళకే direct గా ఒక భూమి కావాలన్నా వాళ్ళకు వెంటనే భూమి కొనిచ్చే విధము గాను, ఒక వ్యాపారము చేసుకోవాలంటె, దానికి తగిన security తీసుకొని వాళ్ళకు ఆ సౌకర్యం కలుగజేసే విధంగాను, వాళ్లు independent గా జీవించుకొని బ్రతకడానికి వీలవుతుంది. ఈ విధంగా ఈ డబ్బుఅంతా నానా channels ద్వారా వృథా పోయేదానికంటె, వాళ్ల కే derict గా ఆ సహాయం అందేటట్లు చేస్తే బాగుంటుంది. ఒక రెండు ఎకరాలు భూమి కావాలంటె, అది కొనిస్తే, వాడు అంతటితో బాగుపడతాడు. ఆ విధముగా వాళ్ల కాళ్లమీద వాళ్లు నిలబడడానికి వీలు అవుతుందని మనవిచేస్తున్నాను. అందుచేత శివాయిజమ భూముల విషయంలో, ఉప ముఖ్యమంత్రిగారు చెప్పిన దానిని ఖాతరు చేయకుండా, ముఖ్యమంత్రిగారు ఒక నిర్దుష్టమైన policy తీసుకొని చెప్తారని, ఆ విధంగా వారు సెలవిస్తారని ఆశిస్తూ, మన రాజ్యాంగ నిర్మాత అయినటువంటి డాక్టర్ అంబేడ్కర్ గారి ఒక చిత్రపటాన్ని అసెంబ్లీలో పెట్టించే దానికి ఈ ప్రభుత్వం పూనుకోనవలెనని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

The Minister for Social Welfare (Smt. Masooma Begum): Madam Speaker, the cut motions of the various members generally relate to educational facilities, economic uplift and health and housing and other schemes. Cut motions on education pertain to the amount of scholarships and boarding grants and the opening of new hostels or subsidising those under private auspices. The Government of India, the Planning Commission and the State Governments have accorded the highest priority to the spread of education among these classes. Subject to the availability of finance, the Government are doing their best. They are even prepared at a later stage on a general review of the overall financial position to contribute further within their resources. Hon. Members are certainly aware that illiteracy and poverty cannot be eradicated overnight. Much has been said about the grant of house-sites to Harijans. In my last year's reply to the budget, I have given a detailed reply regarding the grant of house-sites

and how it takes some time to fulfil all the necessary requirements. The policy of the Government is to acquire house-sites for Harijans as far as possible close to the quarters of caste Hindus. It has also been pointed out that we are seggregating them. Further, 10 per cent is reserved for non-Harijans just to eradicate the evils of segregation. Therefore, there is no such policy to acquire house-sites outside the villages for them. The Govenrnmet also are taking necessary action for providing house-sites to Harijans wherever they are found to be in need. Government have made a provision of 3 lakhs towards acquisition of house-sites in the planned budget of 1961-62. Besides Rs. 5164 lakhs have been provided for this purpose and included in the provision of Rs. 9,32,700 in the budget for 1961-62. House-sites are granted free of cost subject to certain conditions. All possible measures are being taken to speed up the assignment of house-sites to Harijans. As I have said yesterday in answer to a question, it takes 8½ months to complete all the formalities for acquiring house-sites. Regarding the scholarships, I may here draw attention of the House that scholarships are granted to such students whose income does not exeeed Rs. 300 per month and this was given effect to from 1959-60. Those already getting scholarships prior to 1959-60 shall continue till they complete their studies Some have complained that scholarship forms are not given in time. Surely this is the duty of the head of the institution and also the students. The delay in payment of scholarships is due to the enormous work involved and no extra staff given. The Government of India have sanctioned scholarships but have not sanctioned any expenditure for the staff. There was bound to be delay in the disbursement being done with the existing staff. This year the amounts will be paid through the heads of the institutions as soon as the bills are passed by the Accountant General.

A provision of 5 lakhs has been made for 1961-62 and another 5 lakhs also provided in the normal budget for 1961-62. This is apart from the contribution of the Government of India of 20.94 lakhs which we hope will be sanctioned this year also.

During 1960-61 Government of India sanctioned post-graduate scholarships of 20,93,700 for Scheduled Castes and Scheduled Tribes and other Backward Classes, the latter getting Rs. 13,29 800. So, you see Madam, that the Government is doing its best to encourage educatton of all the eligible communities.

I may assure Mr. Fernandez that all converts to Christianity are treated on par with Scheduled Castes.

Regarding services, much has been said. According to General Rule 22 of the Andhra State and subordinate Service Rules, where the rule of reservation is applied to any service, class or category in a unit of 100 appointments, 17 are reserved for Scheduled Castes and Scheduled Tribes, 38 for backward classes and the remaining 45 are filled by open competition on basis of merit. Generally, vacancies reserved do not lapse. The question of extending the proportion to reservation of appointments to promotion posts and to carry forward the vacancies for a further period of two years when suitable candidates of Scheduled Castes and Scheduled Tribes and backward classes are not available is also under the consideration of the Government. Recently, a decision has been taken to raise the percentage of reservation in recruitment from 16 to 18 per cent for Harijans and from 25 to 38 for Backward Classes on the basis of population.

I may say about the scholarships, that although the fees of the pupils were exempted, it was found that many could not pay the extra charges of special fees and games fees etc., and Government has even exempted this which I think is a great achievement and medical facilities also are being considered to be given to them.

I would like to say something about the Tribal problems. Much has been said again about the Scheduled Tribes Co-operative Finance Corporation. In the Agency areas, this Corporation has been formed which is registered under the Co-operative Societies Act. This scheme is made to relieve the tribes from being exploited. The working of the scheme shows that nearly 75 per cent have been benefited. At the Conference of State Ministers for Social Welfare held last December in Delhi, I had pleaded for more funds to expand this

work to more districts and the Government of India have granted this request. This is a grant-in-aid scheme included in the Second Five Year Plan. The members of these Societies are all tribals. Some interested persons who are losing by this scheme are making the tribals believe that the Government is paying very little and making much profits. This is naturally done in their own interest. I may add for the information of the House that if there is profit which rarely happens, it is distributed among the tribals. It is a Co-operative Society.

Regarding burial grounds also, so many accused unnecessarily for not providing in the budget-estimate for 1961-62 for Harijan burial grounds. An amount of Rs. 3,68,700 has been provided for this purpose and this amount has been included in the amount of Rs. 9,32,700 under the Head of account 'Public Health' Grant-in-aid to Zilla Parishads. So this is not correct also.

It will be seen from Items under II Scheduled Castes that there is an increase in every item. On page 504 under the Head Harijan Welfare, there is an increase from 14 84 lakhs to 28.02 lakhs. The provision of 25.99 lakhs for 1961-62 in the Plan does not include the Centrally sponsored schemes as its continuance in the Third Five-Year Plan was not expected. The Government of India have now clarified that subsidies for housing of Scheduled Castes doing scavengers' work, provision of their house-sites and improvement in their working conditions may be treated as Centrally sponsored schemes and the provision is Rs. 28.79 lakhs. Therefore the total provision will naturally increase by 1.34 lakhs. Thus under every section, there is a progressive increase and no notworthy reduction is made. Incidentally I may point out that the Housing Schemes for Scheduled Castes, Denotified tribes and other Backward Classes had been transferred to the Zilla Parishads with the necessary funds. I would like to point out that the funds of the Social Welfare Department transferred to the Zilla Parishads are to be used exclusively for the purpose for which they have been allotted and the Zilla Parishads cannot divert these amounts for any other purpose, subject to the availability of funds and the priorities determined by the felt needs. The Zilla Parishads must be taking

action to provide as much as possible. There cannot be however any question of the funds of the Social Welfare Department being not utilised for their benefit.

Regarding the economic uplift, Government realise the necessity of economic uplift and therefore in 1961-62 it has been increased to 2.50 lakhs as against 0.47 lakhs allotted during 1960-61.

I think I have covered all the cut motions and I would like the Chief Minister to answer in Telugu because most of the members have requested that Telugu explanation also should be given. Since the Chief Minister had been in charge of this portfolio, he is the best judge to speak on this.

శ్రీ డి. సంజీవయ్య (ముఖ్యమంత్రి): అధ్యక్షా! సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించిన పద్దుమీద 28 మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. ఆఖరున స్వర్ణ వేమయ్యగారు దాదాపు 40 నిముషాలు మాట్లాడారు. ఇంతమంది యీ కార్యక్రమములో శ్రద్ధ చూపుతున్నారు అని తెలుసుకొన్నప్పుడు చాలా సంతోషము కలుగుతున్నది. ఈ శాఖను నిర్వహిస్తున్న శ్రీమతి మసూమా బేగంగారు అనేక విషయాలు తెలియజేసినారు. నేను ప్రత్యేకంగా మాటాడవలసిన అగత్యములేదు. కాని, గౌరవ సభ్యులు తెలుగులోకూడ సమాధానం చెప్పినట్లయితే బాగుంటుంది అనే ఉద్దేశాన్ని వెలిబుచ్చిన కారణంచేత, రెండు మూడు విషయాలు తెలుగులో చెబుతాను. ఈ మంత్రివర్గం చేసినటువంటి ఒకటి రెండు విషయాలు కొంచెం క్లుప్తంగా చెప్పటం నా విద్యుక్త ధర్మమని భావిస్తున్నాను. జి. ఒ. 1889 డేటెడ్ 19-12-60 ఒకటి ఇష్యూ చేయబడింది. ఇదివరకు హరిజనులకు గిరిజనులకు కలిసి నూటికి 16 మాత్రమే ఉద్యోగాలను రిజర్వేషన్ చేయబడినవి. జనాభాను దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు ఆ సంఖ్యను 17 చేసినారు. వెనుకబడిన జాతులవారికి ఇదివరకు నూటికి 25 ఉంటే, దానిని ఇప్పుడు 88 గా మార్చినారు. అంతేగాక ఉద్యోగాల విషయమే కాకుండా, వృత్తికళాశాలల్లో (వైద్యం, ఇంజనీరింగ్, వ్యవసాయం మొదలైన కళాశాలల్లో) (ఏ కళాశాలలో అయితే ఇప్పుడు సీట్లు కేటాయింపు రిజర్వేషన్ ఉంటుందో, ఆ కళాశాలల్లో) ఈ పర్సంటేజియే—షెడ్యూల్డు కాస్టు షెడ్యూల్డు ట్రయిబ్స్‌కు నూటికి 17. వెనుకబడిన జాతులవారికి నూటికి 88 కేటాయించటం జరిగింది. జి. ఒ. నెంబరు 1984 డేటెడ్ 28-12-30 న ఇష్యూ చేయబడింది. ఇంతకు పూర్వము ఎవరైనా సర్వీస్ కమీషన్ ముందుకు సెలక్షన్‌కోసం వెళ్ళవలసివస్తే వారికి 25 సంవత్సరాల వయస్సు ఉండాలి అని ఉన్నది. హరిజనులకు,

గిరిజనులకు వెనుకబడిన జాతులవారికి 30 సంవత్సరాల వయస్సు ఉండాలి అని ఉన్నది. కాని యీనాడు యీ జి. ఒ. ద్వారా హరిజనులకు, గిరిజనులకు, వెనుకబడిన జాతులవారికి ఏజ్ రిస్ట్రిక్షన్ లేకుండా చేయబడింది. వారు ఎప్పుడైనా సర్వీస్ కమీషన్ ముందుకు సెలక్షన్‌కోసం వెళ్ళవచ్చును. ఒక్కొక్కరు చదవటానికి 20 సంవత్సరాలు, 30 సంవత్సరాలు అవుతుంది. పది సంవత్సరాల వయసు వచ్చిన తర్వాత పాఠశాలకు పెడతారు. అటువంటివారు మెట్రిక్ చదివి, బి. ఎ. చదివి, ఒక డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగానికో, ఒక డిప్యూటీ రిజిస్ట్రార్ ఉద్యోగానికో, ఒక డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు ఉద్యోగానికో అర్జీ పెట్టుకొన్నప్పుడు, వారికి 31 సంవత్సరాల వయస్సు ఉంటే మీకు 31 సంవత్సరాల వయస్సు వచ్చింది కాబట్టి అర్హులు కారని వారిని త్రిప్పి పంపించటం తటస్థిస్తోంది, అందువల్ల వారికి ఏజ్ రిస్ట్రిక్షన్ లేకుండా, ఎంత వయస్సు ఉన్నాసరే సర్వీస్ కమీషన్ ముందుకు వెళ్ళవచ్చునని నిర్ణయం చేయటం జరిగింది. హరిజన కులమునకు చెంది, క్రైస్తవులైనవారికి తెలంగాణాలో ఎక్కువ సౌకర్యాలు లేకుండా ఉండినవి. వారిని ఆంధ్రలో బాక్‌వర్డు క్లాస్‌వారుగా పరిగణిస్తూ ఉండినారు. ఆవిధంగా తెలంగాణాలోకూడ పరిగణించాలని 6-1-61 వ తారీఖున ఒక జి. ఒ జారీ చేయబడింది. వారికి ఫస్టు జనరేషన్, సెకండ్ జనరేషన్ అని కొన్ని రిస్ట్రిక్షన్స్ ఉండినవి. ఆ జనరేషన్ రిస్ట్రిక్షన్స్ తీసివేసి అన్ని సౌకర్యములు వారికి కలుగజేస్తూ ఇంకో జి. ఒ. 1-9-60న ఇవ్వబడింది. సర్వీస్ కమీషన్‌లో యీనాడు ఒక హరిజనుడు బాక్‌వర్డు క్లాసువారు మెంబరుగా ఉండటం తటస్థించింది. ఒక సంవత్సరం నాలుగు ఉద్యోగాల కొరకు ఎడ్వర్‌టైజ్ చేస్తే, పదిమంది హరిజన, గిరిజన వెనకబడిన జాతులవారు అర్జీలు పెట్టుకొంటే, సూటబుల్ కేండిడేట్స్ లేరనే కారణంచేత వారిని సెలక్టు చేయకుండా పోతుండినారు. వారు సెలక్షన్ కానప్పుడు, ఆ వేకెన్‌సీస్ కూడ ఫార్‌వర్డు కమ్యూనిటీస్‌కు వెడుతుండేవి. నాకు తెలుసు, కర్నూలులో ఉండగా 8 డిస్ట్రిక్టు మునిసిఫ్ ఉద్యోగాలు హరిజనులకు ప్రత్యేకంగా కేటాయించారు. 14 ఉద్యోగాలు బాక్‌వర్డు క్లాసువారికి ప్రత్యేకించారు. బాక్‌వర్డుక్లాసెస్ నుండి 37 మంది అప్లికేషన్సు పెట్టుకొన్నారు. హరిజనులనుండి ఒకే ఒకరు అప్లికేషను పెట్టుకొన్నారు. ఒక నిబంధన అక్కడ ఉన్నది. మూడు సంవత్సరాలు అతడు లాయర్‌గా ప్రాక్టీసుచేసి ఉండవలెను అని నిబంధన ఉన్నది. ఆయన రెండు సంవత్సరముల ఎనిమిదినెలలు ప్రాక్టీసు చేసినాడు. ఇంక నాలుగు మాసాలు కొదవ ఉన్నది. "కొదవ ఉన్న నాలుగు మాసాలుకూడ పూర్తవుతుంది, అతడు సర్వీస్ కమీషన్ ముందుకువచ్చి సెలక్టుఅయి, మెడికల్ ఎగ్జామినేషన్ పూర్తయి, డ్యూటీలో జాయిన్ అయ్యే సమయానికి. అతడు ఆనాలుగుమాసాలుకూడ పూర్తి

చేస్తాడు. అప్పటికి మూడు సంవత్సరాల ఎక్స్‌పీరియన్స్ అతడికి ఉంటుంది; ఇవ్వమని" అంటే - అతడికి ఎగ్జంప్షన్ ఇవ్వలేదు. ఆ ఎనిమిది ఉద్యోగాలు ఫార్‌వర్డ్ కమ్యూనిటీస్‌కు వెళ్ళిపోయినవి. బాక్‌వర్డ్ క్లాసెస్ వారికి 14 ఉద్యోగాలు రిజర్వుచేస్తే 38 మంది అప్లయిచేస్తే, సూటబుల్ కేండిడేట్స్ లేరని చెప్పి, సర్వీస్ కమీషన్‌వారు నలుగురైదుగురికి మాత్రమే ఇచ్చి, మిగతా ఉద్యోగాలు ఫార్‌వర్డ్ కమ్యూనిటీస్‌కు ఇచ్చినారు. నూటికి 37 రిజర్వు చేసినా ప్రతి కేటగిరిలో ఎంతమంది హరిజనులు ఉన్నారన్నది చూస్తే వారిసంఖ్య ఏమాత్రము పెరగలేదు. తహశీల్‌దార్లు ఎంతమంది ఉన్నారు? అందులో హరిజనులు ఎంతమంది ఉన్నారు? డిప్యూటీ కలెక్టర్స్ ఎంతమంది ఉన్నారు? అందులో హరిజనులు ఎంతమంది? రెవిన్యూ ఇన్స్‌పెక్టర్సు ఎంతమంది? అందులో బాక్‌వర్డ్ క్లాసెస్‌వారు ఎందరు ఉన్నారు?—అన్న లెక్కలుచూస్తే—యీనాడు నూటికి ఒకరిద్దరుకంటే లేరు. ఈనాడు 17 ఏ కాదు; 38 ఏ కాదు; నూటికి 50 వంతులు, 70 వంతులు రిజర్వుచేసి వారిని రిక్రూట్‌చేసి, ప్రతి డిపార్టుమెంటులో వారి పర్సంటేజ్ 17, 38 వచ్చేటట్లు చూసే బాధ్యత ఉన్న యీరోజుల్లో కూడ ఆ రిజర్వుచేసిన వేకెన్సీస్ కూడ ఇవ్వకపోవటం చాలా అన్యాయమని నాకు మాత్రం వ్యక్తిగతంగా అనిపించింది. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడైనా యీ అన్యాయాన్ని తొలగించకపోతే ధర్మంకాదనే ఉద్దేశంతో చేసిన మార్పేమిటంటే—యీ సంవత్సరం సూటబుల్ కేండిడేట్స్ లేరని రిజర్వు చేయబడిన వేకెన్సీస్ ఫిలప్ చేయకపోతే, మరిరెండు సంవత్సరాలు ఆ వేకెన్సీస్ ఎవరికి ఇవ్వకుండా అవన్నీ ఎక్యుమిలేట్ చేసి, మూడవ సంవత్సరంలోనైనా సూటబుల్ కేండిడేట్స్ వచ్చినపుడు, వారికే ఇవ్వాలి; వారిచేతనే ఆ వేకెన్సీస్ ఫిలప్ కాబడాలి అని ప్రభుత్వం నిర్ణయించటం జరిగింది. ఆ ఉద్దేశంతో ఒక జి ఒ జారీ చేసే ప్రయత్నాలు జరుగుతున్నవి. బహుశా వారం, పది రోజులలో ఆ జి. ఒ. వస్తుంది. ఈ రూల్ ఆఫ్ రిజర్వేషన్ అన్నది ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి ఉన్నది. ఇంకా, పంచాయితీ బోర్డులు, జిల్లాపరిషత్‌లు, పంచాయితీ సమితులలోని, మునిసిపాలిటీలలోని ఉద్యోగాలకు కూడ అది వర్తింపజేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉన్నది. ప్రభుత్వం త్వరలోనే దానికి సంబంధించిన ఉత్తరువు జారీ చేస్తుంది. ఎక్కడైతే ఈ రూల్ ఆఫ్ రిజర్వేషన్ అప్లయిచేస్తున్నామో, అక్కడ అది సక్రమంగా అమలు జరుగుతోందో లేదో హరిజన, గిరిజన, వెనకబడినజాతులకు సంబంధించిన శాసనసభ్యులు జాగ్రత్తగా పరిశీలించి, ఎక్కడైనా అన్యాయాలు జరుగుతుంటే, అది నా దృష్టికిగాని, ఇతర మంత్రులదృష్టికి గాని, ప్రభుత్వదృష్టికిగాని తెస్తే, తప్పకుండా ఆ అన్యాయాలను తొలగించటానికి, లోపాలను సవరించటానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మనవిచేస్తున్నాను.

షెడ్యూల్ కాస్ట్స్, షెడ్యూల్ ట్రయిబ్స్, బాక్‌వర్డ్ కమ్యూనిటీస్ వారిలో ఎంతమంది నిరుద్యోగులు ఉన్నారు? ఎం. ఏ పాసైనవారిలో ఎంతమంది నిరుద్యోగులున్నారు? యం.బి.బి.యస్ పాసైనవారిలో ఎంతమంది నిరుద్యోగులున్నారు? బి. ఇ. పాసైనవారిలో ఎంతమంది నిరుద్యోగులున్నారు? ఇంటర్ మీడియట్ పాసైనవారిలో ఎంతమంది నిరుద్యోగులున్నారు? యస్. యస్. యల్. సి పాసైనవారిలో ఎంతమంది నిరుద్యోగులున్నారు?—అనేటటువంటి లెక్కలు కూడ మేము సేకరిస్తున్నాము. వారికి ప్రత్యేకంగా కాంపిటీటివ్ ఎగ్జామినేషన్ పెట్టి కొన్ని ఉద్యోగాలు వారికి ఇప్పించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉన్నది అని మనవిచేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి): ఉస్మానియా యూనివర్శిటీ ఇంజనీరింగ్, వెటర్నరీ కాలేజీలలో హరిజనులకు రిజర్వుచేసిన సీట్స్ నాన్ హరిజనులకు ఇవ్వటం జరిగింది. అది ప్రభుత్వదృష్టికి పేర్లతోసహా తీసుకు వచ్చాము. అది యూనివర్శిటీకి పంపించగా ప్రూవ్ అయినది. వారు చేరి చదువుతున్నారు గనుక ఇక ఏమి చేస్తాము అని చెప్పి ఊరుకున్నారు. కొన్ని కేసులు పెట్టికూడ విత్‌డ్రా చేసుకొన్నారు. దాని విషయంలో ఏమిచేస్తున్నారు?

శ్రీ డి. సంజీవయ్య: నేను గవర్నమెంట్ కాలేజెస్‌కు సంబంధించి మాట్లాడుతున్నాను. గవర్నమెంటు కాలేజీలలో అటువంటిది జరిగి ఉంటే మేము చర్య తీసుకోటానికి మాకు హక్కు ఉన్నది. ఆంధ్రయూనివర్సిటీ సెనేట్ సభ్యులుగా ఉన్నటువంటి వావిలాల గోపాలకృష్ణయ్యగారికి యూనివర్శిటీ అటానమస్ బాడీ అన్న సంగతి నేను వేరుగా చెప్పవలసిన అవసరం లేదను కొంటాను. "ప్రభుత్వము యొక్క ఉద్దేశము, సంకల్పము ఇది" అని వారికి తెలియజేయటంతప్ప విశేషంగా మనం చేయవలసింది ఏమీ ఉండదు. ప్రభుత్వము యొక్క ఉద్దేశాన్ని దృష్టిలో పెట్టుకొని వారు సరైన విధంగానే కార్యకలాపాలు జరిపిస్తారనే ఆశ, నమ్మకము నాకు ఉన్నది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: వారిని సర్టిఫైడ్ చేసినవారంతా గవర్నమెంట్ ఆఫీసర్స్. ఆ విషయం గవర్నమెంట్ దృష్టికి తీసుకురావటం, గవర్నమెంట్ విచారణచేసి, అది నిజమేనని ఒప్పుకోవటం జరిగింది. ఆ తర్వాత ఏమి చేశారు?

శ్రీ డి. సంజీవయ్య: ఆ విధంగా ఆఫీసర్స్ తప్పుచేస్తే వారిపైన తప్ప కుండా చర్య తీసుకోవాలని కేబినెట్ లెవెల్‌లో ఆలోచన చేశాము. రెండు మూడు సంవత్సరాలక్రిందట జరిగిన ఒక విషయం నాకు జ్ఞాపకం ఉన్నది.

తూర్పుగోదావరి జిల్లాలో ఒక సబ్‌రిజిష్ట్రార్ కొడుకు కొండకాపు అని వ్రాసుకొని షెడ్యూల్ ట్రయిబ్స్ అని చెప్పి, సెంట్రల్ గవర్నమెంటు స్కాలర్ షిప్ వచ్చేటట్లు చేసుకొన్నాడు. తరువాత ఆపిల్లవానికి స్కాలర్ షిప్ స్టాప్ చేయించటమే కాకుండా, సబ్‌రిజిష్ట్రార్‌గా ఉండే అతని తండ్రిమీదకూడ చర్య తీసుకోటానికి ఆనాడు ప్రయత్నము చేశాము. ఇప్పుడు ఆ విషయం ఏమైనదో తెలియదు. ఇది చాల సంవత్సరాలక్రిందట-మూడునాలుగు సంవత్సరాలక్రిందట-జరిగింది. తర్వాత ఏమైందో తెలియదు.

శ్రీ ఎమ్. రాజేశ్వరరావు (దివి-రిజర్వుడ్) : అధ్యక్షా, Chief Minister గారు......

శ్రీ డి. సంజీవయ్య : నేను ఒక మనవి చేస్తున్నాను. వారికి ఏదైన సందేహం ఉంటే నా ఉపన్యాసం అంతా ముగిసిన తరువాత నేను కూర్చున్న తరువాత, ఒకరి తరువాత ఒకరు లేచి అడిగితే బాగుంటుంది. నేను 4,5 points మీద మాట్లాడుతాను. ఏ point గురించి వారికి సందేహం ఉన్నదో అది వ్రాసుకుని, నేను అన్ని points మాట్లాడి నా ఉపన్యాసం ముగిస్తున్నాను అని కూర్చున్న తరువాత ఒకరి తరువాత ఒకరు 'దీనికి ఏమిచెపుతారు ?' 'దీనికి ఏమి చెపుతారు?' అని clarification మాదిరిగా అడిగితే అది సంప్రదాయంగా కూడ ఉంటుంది. నేను మాట్లాడుతూ ఉంటే every five minutes కు disturb చేస్తే నా trend of thought కూడ పోతుంది. అందువల్ల ఆ రకంగా అడగడం మంచిదికాదు.

ప్రథమ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయింది. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక పూర్తి చేసుకోబోతున్నాము. తృతీయ పంచవర్ష ప్రణాళికను రూపొందించుకున్నాము. కాని హరిజనులకు ప్రత్యేకంగా ఏమీ జరగడంలేదు అనేది నా మనస్సులో ఉన్నది. ఎక్కడెక్కడయితే reserve చేయడానికి వీలుగా ఉంటుందో అక్కడ వారికి ఒక percentage reserve చేస్తే మంచిదేమో ననిపిస్తుంది. Irrigation ఉన్నది. దానిలో నాగార్జునసాగర్‌కు 15 కోట్ల రూపాయలు తృతీయ పంచవర్ష ప్రణాళికలో ఖర్చు చేయాలి అనుకున్నాము. అందులో హరిజనులకు 15%, schedule tribes కు 15% reserve చేయమనడంలో అర్థంలేదు. Reserve చేయడానికి వీలు ఉండదు. Housing scheme ఉన్నది. ఇళ్లుకట్టే నిమిత్తం 2 కోట్లు 3 కోట్లు రూపాయలు తృతీయ పంచవర్ష ప్రణాళికలో ఉండవచ్చు. అటువంటి దానిలో 100 కి 15 వంతులు హరిజనులకు, 15 వంతులు గిరిజనులకు కేటాయించడానికి వీలుగా ఉంటుంది. తృతీయ పంచవర్ష ప్రణాళికకు సంబంధించి ఏ ఏ పద్దుక్రింద ప్రత్యేకంగా కేటాయింపులు

చేయడానికి వీలుగా ఉన్నదో అటువంటి చోట్లలో 100 కి 15 వంతులు హరిజనులకు, 100 కి మూడు వంతులు గిరిజనులకు కేటాయించాలని నిర్ణయం చేయబడింది. Departmental heads కు కూడ ఉత్తరువులు వెళ్ళినాయి. వారు అవన్నీ లెక్కలు తయారుచేస్తున్నారు. ఇప్పుడే ప్లానింగ్ డిప్యూటీ సెక్రటరీ గారు కొన్ని డిపార్టుమెంట్సులో ఈ రకంగా కేటాయించారు అని చెప్పారు. సమగ్రమైన పథకం ఇంకా నాకు రాలేదు. 5,6 రోజులలో తెప్పించమని కూడ వారికి నేను చెపుతున్నాను. ఇది ఒక ప్రత్యేక సౌకర్యం హరిజనులకు, గిరిజనులకు జరిగిందని నేను భావిస్తున్నాను. ఇవ్వాళ మార్చి 15 వ తారీఖు. ఇంక 15 రోజులకు 60-61 సంవత్సరం పూర్తి అవుతుంది. ఈ సంవత్సరం budget లో కొన్ని విషయాలకోసం ఏర్పాటుచేయబడిన మొత్తాలు చాలడంలేదని హరిజన శాసనసభ్యులు చాలమంది తెలియపరచిన కారణంచేత 2,3 రోజుల క్రితం ఈ నిర్ణయాలు మేము తీసుకున్నాము. హరిజనులు ఎక్కడైనా ఉండనీ, హైస్కూలులో ఉండనీ, కళాశాలలో ఉండనీ, వృత్తికళాశాలలో ఉండనీ, ఏమిచదువుతున్నాసరే, ప్రతి ఒక్కరికీ scholarship రావాలి. నాకు scholar ship రాలేదు అనేమాట హరిజన కుఱ్ఱవాళ్ళనుండి రాకూడదు అనే నిర్ణయం తీసుకున్నాము. దానికోసం డైరక్టరుగారిని అడిగాము. ఇదివరకు ఇచ్చినమొత్తం ఎంతైనా ఉండనీ, 10 లక్షలు గాని, 15 లక్షలు గాని దానితో మాకు నిమిత్తము లేదు. ఎన్ని applications sanction కాకుండా హరిజనులవి, గిరిజనులవి ఉన్నవి. వాటికి ఎంతమొత్తం కావాలిఅంటే లక్షరూపాయలు schedule tribes కోసం, 2 లక్షల 50 వేల రూపాయలు హరిజనులకోసం మొత్తం 3 లక్షల 50 వేల రూపాయలు యిచ్చినట్లయితే హరిజన, గిరిజన పిల్లలందరికి scholarships యిస్తాను అంటే వెంటనే Finance Minister గారిని దగ్గర కూర్చోబెట్టుకుని అది మంజూరు చేయడం జరిగింది. హరిజనులలోనే పేరు మార్పు ఉండవచ్చు. ఎల్లప్ప ఉండేచోట మోహన్ ఉండవచ్చు మల్లప్ప పక్కన మ్యాత్యూ అయి ఉండవచ్చు. ఏమైనా సరే హరిజన కులంలో పుట్టి, హరిజన కులంలో పెరిగి అదే గుడిసెలో, అదే వాతావరణంలో ఉంటున్నారు హరిజన క్రైస్తవులు. వారి విషయంకూడ ఆలోచన చేయాలి అని హరిజన శాసన సభ్యులంతా చాల పట్టుపట్టినారు. దాదాపు లక్ష 50 వేల రూపాయలు యిస్తే కొద్దిమందికి అయినా యివ్వడానికి వీలుగా ఉంటుంది అని Director గారు చెప్పారు. ఆ విధంగా లక్ష 50 వేల రూపాయలు హరిజన క్రైస్తవులకు scholarships యిచ్చే నిమిత్తం ఏర్పాటుచేయడం తటస్థించినది, అదేరకంగా backward classes కు కూడ కొంత మొత్తం కావాలి. ఇదివరకు యిచ్చినది కాకుండా వారికి 50 వేల రూపాయలు, denotified tribes కు 4 వేల రూపా

యలు యివ్వడం జరిగింది. Boarding grants ఉన్నాయి. చాల hostels ఉన్నాయి. ఒక్కొక్కచోట 100 మంది పిల్లలను వారు పోషిస్తూ ఉంటే 50 మంది, 60 మందికే grants యిస్తున్నారు. మిగతా పిల్లలను maintain చేయడం కష్టంగా ఉన్నదని hostel managers అంతా M. L. A. ల ద్వారా చెప్పినారు. నూతనంగా 50 hostels ఏర్పాటు చేసినారు. వాటిని recognise చేసి 10 గ్రాంట్లు అయినా ఈ సంవత్సరం యిస్తే వచ్చే సంవత్సరం 5, 10 యిస్తూ, ఆ రకంగా చేయడానికి వీలుగా ఉంటుంది. వీటన్నిటికి 2 లక్షల 58 వేల రూపాయలు నిన్నగాక మొన్న మంజూరు చేయడం తటస్థించింది. special fees విషయం బడ్జెటులోనే అందరు చదువుకొని ఉన్నారు. 5, 6 లక్షలు ఊరికే token గా పెట్టాము గాని actual గా 10 లక్షలు అవుతుందో 15 లక్షలు అవుతుందో తెలియదు. నాకు తెలుసు చాలమంది పిల్లలు సీటు లభించి, కళాశాలలోగాని, ఉన్నత పాఠశాలలోగాని, తీరా చేరడానికి వెళ్ళినప్పుడు games fees 15 రూపాయలు, ఇంకేదో 10 రూపాయలు, laboratory fee అంతాకలిసి 30 రూపాయలు కట్టమంటే ఆ 30 రూపాయలు కూడ కట్టే పరిస్థితిలో లేక సీటు వదులుకొని వెళ్ళిన పిల్లలను ఎంతోమందిని నేను చూచాను. అందుచేత ఈ Special fees అనేది తీసివేయాలని, వారికి exemption యివ్వాలని నా సంకల్పంగా ఉన్నది. అది budget లోనే ఏర్పాటు చేసినాము. దానివల్ల చాలమంది పిల్లలు చదువుకోడానికి వీలుగా ఉంటుందని నేను భావిస్తున్నాను. ఎందుకు యింత విస్తారంగా విద్యావిషయం చెప్పవలసి వచ్చింది అంటే నాకు, ఒక సంపూర్ణమైన నమ్మకం ఉన్నది. ఇల్లు ఆస్తి యివన్నీ ఉండవలసిందే. ఆర్థికంగా బాగుపడితేనే ఈ కులాలవారు పైకి రావడానికి వీలుగా ఉంటుంది. ఆర్థికంగా బాగుపడడానికి కూడ మొట్ట మొదట విద్య విజ్ఞానం కావాలి. చదువు సంస్కారం కలిగినట్లయితే, ఆలోచనాశక్తి కలిగి నట్లయితే, తెలివితేటలు కలిగినట్లయితే ఎందుకు మేము హరిజనులైనవారము, గిరిజనులైనవారము, వెనుకబడిన జాతులవారము యింతటి హీనమైనస్థితిలో ఉన్నాము అనే ఆలోచన చేసుకుంటాడు. నేను చూచాను అనేక ప్రాంతాలలో, చదువుకున్న కుర్రవాళ్ళు నలుగురు ఉన్న వీథిలో, 100 యిళ్ళు ఉండనీ 200 యిళ్ళు ఉండనీ ఆ తీరే వేరుగా ఉంటుంది. శుభ్రంగా యిల్లు పెట్టుకోవడంలో, స్నానసంధ్యలలో, వారి అలవాట్లలో మార్పులు కనిపిస్తూ ఉంటాయి. చదువు చాల ముఖ్యం. అందువల్ల చదువుకే నేను ఎక్కువ ప్రాముఖ్యత యిస్తున్నాను. ఈ రకంగా చదువుకోసం ఏర్పాటుచేయబడిన విషయాలను నేను సభ్యులకి మనవిచేశాను.

బంజరు పొలాల పంపకాన్ని గూర్చి చెక్కుమంది శాసనసభ్యులు వారి యొక్క సలహాలను యిచ్చారు. దానికి ప్రత్యేకంగా 2 గంటలు చర్చకు అవకాశం కలుగజేసుకున్నాము. అప్పుడు విశేషంగా మాట్లాడవలసి ఉన్నది. 1,2 విషయాలు మాత్రం నాకు చాల prominent గా కనిపిస్తున్నాయి. (1) ఇప్పుడు ఉండే విధానాలవల్ల హరిజనులు 10 సంవత్సరాలనుంచి చేసు కుంటూ ఉంటే వారిని తొలగించి యింకెవరికో పట్టాలు యిచ్చే పరిస్థితి వస్తున్నది. అది తొలగించాలి. ఒక్క assurance మాత్రం ప్రభుత్వం తరఫున నేను యిస్తున్నాను. దానికి Cabinet లో కూడ ఆలోచన చేస్తాము. అది న్యాయమైనటువంటిది. హరిజనులుగాని, గిరిజనులుగాని ఎక్కడైన చేసు కుంటూ ఉంటే వాళ్ళను తొలగించి యింకెవరినో తెచ్చి అక్కడ పెట్టడం న్యాయంకాదు. మొట్టమొదట వారి విషయం ఆలోచన చేయాలి. అతను దానికి అర్హుడా, కాదా, యివ్వడానికి వీలు ఉన్నదా, లేదా, rules ఏమిటి? చట్టం ఏమిటి? అనేది ఆలోచన చేయాలి. సాధ్యమైనంతవరకు 99.9% object చేయడం అనేది లేకుండా వారికి పట్టాలు యిచ్చే విధానం మనం ఏర్పాటు చేసుకోవాలి. రెండవది : హరిజనులకే preference యివ్వవలెననేమాట చెపు తున్నారు. ఈ రోజు landless poor అని general గా ఉండినా యింతకు పూర్వం హరిజనులకే first preference ఉన్నది. ఇప్పుడు political sufferers అని ఉన్నది. ఆనాడు దేశంకోసం ప్రాణాలు ఉంటాయా లేదా అనేది కూడ లెక్కచేయకుండా వారు త్యాగం చేయడానికి ముందుకువచ్చారు. వారికి ఉండినా పరవాలేదు. నేను కూడ ఒప్పుకున్నాను. First political sufferers, తరువాత Harijans, తరువాత backward class ఉండినది. ఇటీవల 2,3 సంవత్సరాల క్రితమే మార్చినాము. మార్చడంలో నాకేమి మంచిదని అనిపించడంలేదు. సాధ్యమైనంతవరకు first Harijans అని పెట్ట డానికి ప్రయత్నం చేస్తాను అని నేను శాసనసభ్యులకు మనవి చేసుకుంటున్నాను.

Tribal ప్రాంతాలగురించి చాలమంది పెద్దలు శెలవిచ్చినారు. మల యప్పన్ కమిటీ అని ఒక కమిటీ ఉన్నది. వారు సమగ్రమైన నివేదిక వ్రాశారు. ఒక్క మలయప్పన్‌గారే కాదు. వారివెంట ఒక Agricultural officer, Forest officer, Health officer ఉన్నారు. వీళ్ళంతా ఒక team గా వెళ్ళి ఆంధ్ర ప్రాంతంలో ఉండే గిరిజన ప్రాంతాలన్నీ పరిశీలన చేసి సమగ్రమైన నివేదికను తయారుచేశారు. ఆ నివేదికను ఆధారం చేసుకునే ఈనాడు కార్య క్రమాన్ని రూపొందించుకుంటున్నాము. ఒక్కొక్క సిఫార్సును తీసుకొని మేము జాగ్రత్తగా పరిశీలనచేస్తున్నాం, దానికి తోడుగా ఇటీవల భారత

ప్రభుత్వంవారు ధేబర్ భాయ్ అధ్వర్యమున ఒక కమిటీని పంపించినారు. ఆ కమిటీవారుకూడ మన ఆంధ్రదేశమంతా పర్యటించినారు. ఒక్క ఆంధ్ర దేశములోనేగాక, మొత్తం భారతదేశమందున్న గిరిజనులుంటున్న ప్రాంతాలన్నీ పరిశీలించి వారు ఒక నివేదిక సమర్పిస్తారు. ఆ నివేదికనుకూడ దృష్టిలో వుంచుకుని వారికి సరియైన సదుపాయాలు కల్పించవలయునని ప్రభుత్వము యొక్క ఉద్దేశం. ఇప్పుడు నూతనంగా గిరిజనుల కొరకు ఫినాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అని ఒక కార్పొరేషను మనం ఏర్పాటు చేసుకున్నాం. ఇంతకుముందు మసూమా బేగంగారు దీనినిగూర్చి సెలవిచ్చి యున్నారు. పది లక్షల రూపాయలు భారత ప్రభుత్వం గ్రాంటుగా యిచ్చింది. ఆ పదిలక్షల రూపాయలు దీని కార్యకలాపములకు వినియోగించబడతాయి. తద్వారా గిరిజనుల ఆర్థిక పరిస్థితి బాగుపడుతుందని నేను ఆశిస్తున్నాను. అయితే కొంత మంది యీ కార్పొరేషన్‌కు వ్యతిరేకంగా వున్నారు. నేను వారికి ఒక విషయం మనవి చేస్తాను. ఈనాడు గిరిజనులకు యీ మధ్య దళారీలనుండి రక్షించేది యీ కార్పొరేషన్ తప్ప మరొకటేమీ లేదు. ఒకవేళ కార్పొరేషన్ నడిచే విధానములో ఏమైనా లోటుపాట్లు వుంటే మనం సరిదిద్దుకోవాలిగాని అసలు కార్పొరేషన్ పోవాలి, తిరిగి పరిస్థితి యధాతథం కావాలని ఎవరూ కోరడం లేదని నేను భావిస్తున్నాను. నేనుకూడ ఆయా ప్రాంతాలు పర్యటించి చూశాను. ఎప్పుడో ఒక పదిరూపాయలు షావుకారు గిరిజనులకు యిచ్చి వస్తాడు. పంటలు పండినప్పుడు అల్లమో, మోడి పిప్పళ్ళో చవకగా తెచ్చుకుంటాడు. ఎంత చవగ్గా వాళ్ళు తెచ్చుకుంటారో తెలిస్తే వాళ్ళు ఎంత దోచేస్తున్నారో మనకు తెలుస్తుంది.

ఫస్టుక్లాసు వెరైటీ అయితే పిప్పళ్ళు మణుగు 1500 రూపాయిల వరకు వుంటుంది. వాళ్ళు పదిరూపాయలిచ్చి అవి తెచ్చుకుంటున్నారు. ఎప్పుడూ 20, 30 రూపాయిలకంటె ఎక్కువ యివ్వడంలేదు. ఈ విధంగా షావుకార్లు అక్కడ కొనేస్తున్నారు. వారికి కొన్ని వస్తువులు కావాలి, ఎండు చేపలు, రంగుగుడ్డలు, కిరసనాయిలు, బీడీలు యీ మొదలైన వస్తువులు వారికి హెచ్చు ధరలకు అమ్ముతున్నారు. ఈమధ్య దళారీలను పోగొట్టి, యీ వస్తువులను వారికి చౌకగా అందించవలయుననే వుద్దేశంకూడ యీ కార్పొరేషన్‌కువుంది. లాభాలు గనుక సంపాదిస్తే అది గిరిజనుల అభివృద్ధికే వినియోగించాలని ప్రభుత్వోద్దేశం. అందులో ముఖ్యమైన గిరిజనుల ప్రాంతాలలో రహదారీ సౌకర్యం కల్పించడం, రోడ్లులేని కారణంచేత ఆఫీసర్లుగాని, మంత్రులుగాని, యితర సాంఘిక సంక్షేమ కార్యకర్తలుగాని అక్కడికి వెళ్ళలేకున్నారు.

నేను ధేబర్ ఖాయ్‌వెంట పాడేరు మొదలగు ప్రాంతాలకువెళ్లి చూడడం జరిగింది. అక్కడవారెట్లా కాపురం చేస్తున్నారో నాకు అర్థంకాలేదు. చాలా ఆశ్చర్యం కలిగించింది. నాగరికత అక్కడికి ఏమాత్రం ప్రవేశించడానికి వీలులేకుండా ఉంది. అందువలన మన్యప్రాంతాలలో రహదారీ సౌకర్యం కలిగించవలసిన అవసరం ఎంతయినా ఉంది. రాజకీయంగా గాని, వ్యాపారరీత్యా గాని, సాంఘిక సేవ నిమిత్తంగాని ఎవరూ యిప్పుడు అచ్చటికి వెళ్ళలేకున్నారు. ఉద్యోగులు వారిని కలుసుకుని వారి కష్టసుఖాలు తెలుసుకొనడానికి అవకాశం లేదు. అందువలన రహదార్లు చాలా ముఖ్యం.

ఇంకొక సమస్యకూడ సభ్యులు నా దృష్టికి తీసుకువచ్చారు. జిల్లాపరిషత్తులకు యీ కార్యక్రమాన్ని అప్పజెప్పారు, ఇది న్యాయం కాదన్నారు. కాని నేను ఇదివరకు ఒక విషయం మనవిజేశాను. జిల్లాపరిషత్తులకు యీ కార్యక్రమం అప్పజెప్పడమే గాకుండా అక్కడ ప్రత్యేకంగా ఒక స్టాండింగ్ కమిటీని ఏర్పాటు చేస్తాం; అందుకు బిల్లుకూడ సిద్ధంగా ఉంది. త్వరలోనే అది సభముందుకు వస్తుంది. దానిని ఆమోదిస్తే మనమక్కడ ఒక కమిటీని ఏర్పాటు చేసుకొనడానికి వీలుంటుంది. ఎవరి సంక్షేమంకొరకు ఆ కమిటీని ఏర్పాటు చేస్తున్నామో వారే అందులో ఉంటారు. స్టాట్యూటరీ కమిటీ కాబట్టి వారు చేసిన నిర్ణయాలు అమలుజరుపబడుతాయని నేను ఆశిస్తున్నాను. కాని, అది మళ్ళీ డైరెక్టరుగారి క్రింద వుండాలని కొంతమంది చెబుతున్నారు. ఏమైనా ఆ విషయం ఆలోచించవలసివుంది. కూర్మయ్యగారు అందుకు ఒప్పుకున్నారని యం. రాజేశ్వరావుగారన్నారు. నేను కూర్మయ్యగారి నడిగితే నేనందుకు వ్యతిరేకినని వారు చెబుతున్నారు. ఏమైనా విభిన్నాభిప్రాయం వున్నట్లు కనిపిస్తున్నది; కాబట్టి దీనిని సమగ్రంగా పరిశీలించాలి. ఈ సమయంలో గౌరవసభ్యులు ఇంకో విషయం కూడ ఆలోచించాలి. ఈ కార్యక్రమం జిల్లాపరిషత్తులకు అప్పజెప్పి ఏ పరిణామాలేర్పడతాయోనని యిప్పుడు తీసుకొని, మళ్ళీ హరిజన శాసనసభ్యులంతా 'లేదు జిల్లా పరిషత్తులకే తిరిగి యివ్వండి' అనేవిధంగా యిది కాకూడదు. మనం ఏదైనా ఒక నిర్ణయంచేస్తే దానిని సమగ్రంగా పరిశీలించినమీదటనే, దానిలోని సాధకబాధకాలు అన్నీ గుర్తెరిగిన తరువాతనే అమలుజరపడం మంచిదేమో— తొందరపడకూడదని నేను వారికి మనవిచేస్తున్నాను.

ఉద్యోగులగూర్చి వేమయ్యగారు చెప్పారు. ఐ. ఎ. ఎస్. ఆఫీసర్సు చాల తక్కువమంది వున్నారన్నారు. డైరెక్టర్ ఆఫ్ సోషల్ వెల్‌ఫేర్, ఐ.ఎ.ఎస్; ఆయన హరిజనుడే. అనంతపురం జిల్లాకు నూతనంగా కాంపిటీటివ్ ఎగ్జామినేషన్‌లో పాస్ అయివచ్చిన శ్రీ రామచంద్రమూర్తి ఒకరు. ఇటీవలనే మరొక

పేరు పేపర్లో చదివాను—కొండజోగుల ఓబయ్య అని. అంతేగాక, ఏడెనిమిది సంవత్సరాలు డిప్యూటీ కలెక్టర్లుగా రిక్రూట్ అయి పనిచేస్తున్నవారు ఎనిమిది మంది వరకు ఉన్నారు. వీరు డైరెక్టర్ వద్ద పి. ఎ. గా వుంటున్నారు. యింకా చాలామంది వున్నారు; నాకు పేర్లుకూడ తెలుసు. ఐ.ఏ.ఎస్. లిస్టులోకి పోవాలంటే ఒక కండిషన్ ఉంది. ఎనిమిది సంవత్సరాల సర్వీసు వుండాలి, కన్‌ఫర్మ్‌డ్ అయివుండాలి—ఆ రెండు జరిగినట్లయితే వారి పేర్లు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్, మన చీఫ్ సెక్రటరీ కమిటీగా కూర్చుంటారు, వారి ముందుకు వెడతాయి. వారు పరిశీలనచేసి, వారి రికార్డు అంతా చూసి ఐ. ఎ. ఎస్. లిస్టు తయారుచేస్తారు. కొంతమంది కలెక్టర్సుగాను, మిగతావారు డెప్యూటీ సెక్రటరీస్‌గాను వెడతారు. అప్పుడు వారు ఆటోమాటిక్‌గా ఐ. ఎ. ఎస్. అవుతారు. బహుశా ఆ సెలక్షన్ ప్రతి సంవత్సరం ఏప్రిల్ మాసంలో జరుగుతుందనుకుంటాను. అందులో కొంతమంది హరిజనులు రాగలరని ఆశ నాకు ఉంది. ఎందుకంటే ఆ క్వాలిఫికేషన్ వున్నవారు కొంతమంది వున్నారు. కనీసం ఒకరిద్దరైనా రాగలరని నేను ఆశిస్తున్నాను.

తరువాత, ప్రత్యేకంగా హరిజనులకొరకు ఒక సెంట్రల్ బ్యాంకు కావాలని వారు కోరారు. అనేకచోట్ల ఫిషర్ మెన్ సొసైటీస్, లేబర్ కాంట్రాక్టు సొసైటీస్, ఫీల్డ్ లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీస్ వందలు, వేలకొలది వున్నాయి. ఒక్క ఫీల్డు లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీలే రెండుమూడు సంవత్సరాల క్రిందట తొమ్మిదివందల పైచిల్లరవరకు వున్నాయి. ఇప్పుడింకా ఎక్కువ అయి వుండవచ్చు. అందువలన సెంట్రల్ బ్యాంకు వంటిది అవసరమని వేమయ్యగారు సలహా యిచ్చారు. నేను ఇదివరకు కో-ఆపరేటివ్ మినిస్టర్‌గా ఉండగా యీ విషయాన్ని చాలాసార్లు ఆలోచించాను. కాని, ఒక సంగతి నాకు ఎప్పుడూ జ్ఞాపకం వస్తుంటుంది. మదరాసులో క్రిష్టియన్ బ్యాంకు అనేదొకటి ఉండేది. ఆ బ్యాంకుకు పట్టినగతి వేమయ్యగారికి తెలిసే ఉంటుంది. ఆ రకమైన పరిస్థితి దీనికి ఏర్పడకుండా ముందే జాగ్రత్తపడాలి. ఎవరైనా ప్రమోటర్స్ ముందుకువస్తే తప్పకుండా యీ విషయం ఆలోచింపబడుతుంది. అదేవిధంగా చేనేత పరిశ్రమకు సంబంధించి కూడ ఒక బ్యాంకు కావాలని వారు కోరుతున్నారు. ఈ విషయాన్ని రిజర్వుబ్యాంకు వారికి తెలియబరిస్తే 'వీల్లేదని' వారు అంటున్నారు. ప్లానింగ్ కమిషన్‌వారు కూడ వీల్లేదంటున్నారు. కాని, ఇక్కడ వుండే మిత్రులు, చేనేతపరిశ్రమకు సంబంధించిన పెద్దలు ప్రత్యేకంగా బ్యాంకు కావాలంటున్నారు. సెంట్రల్ బ్యాంకుకు వెడితే మాకు కొన్ని యిబ్బందులు వున్నాయి, ఆ బాధలన్నీ తప్పించడానికిగాను ఒక బ్యాంకు ప్రత్యేకంగా ఏర్పాటు

చేయవలసిందిగా కోరుతున్నాను. అందువలన యీ విషయాలన్నీ పరిశీలన చేయాలి.

(శ్రీ) కల్లూరి సుబ్బారావుగారు అంటరానితనాన్ని గూర్చి ఒక సుదీర్ఘ మైన ఉపన్యాసం చేశారు. వారితో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. ఈ నాడు నాలుగు సహపంక్తి భోజనాలు పెట్టినంతమాత్రాన, యితరత్రా అంట రానితనం పోదు. హృదయపరివర్తన రావాలని వారు అంటున్నారు. తప్ప కుండా హృదయపరివర్తన వస్తుందని నేననుకుంటున్నాను.

హాస్టల్స్‌కు యిస్తున్న గ్రాంట్లకు సంబంధించి 15 రూపాయలు చాలవు 20 రూపాయలు చేయమని వారు చెప్పారు. ప్రభుత్వం యిచ్చే 15 రూపాయల తోనే హాస్టలు నడుపుతున్నారా ? అనే సందేహం నాకున్నది. అసలు వుద్దేశం అది కాదు. హాస్టలును నడిపించే మంచిపని చేస్తున్నారుగనుక 15 రూపాయలు సబ్సిడీగా, సహాయంగా యిస్తున్నాం. తక్కిన ఖర్చులన్నీ వారే భరించాలి. ప్రభుత్వం భరిస్తుందని ఎప్పుడూ చెప్పలేదు అని నేను స్పష్టంచేయదలచుకున్నాను. ఇకముందుకూడ భరించదని నేను మనవిచేస్తున్నాను. కాకపోతే, ధరలు పెరిగి పోతున్నాయి గనుక పదిహేను రూపాయలు చాలవు. హెచ్చుచేయండని కోరితే దానిని పరిశీలన చేయడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉంది. ఆమాట నేను శాసనసభ్యులకు యిదివరకే మనవిచేశాను. ఇప్పటికే మన బడ్జెట్ లోటులో ఉంది. ఇవన్నీ ఆలోచించవలసి వుంది. జూన్ నెలలో స్కూల్సు తెరవబడు తాయి. హాస్టల్సు కూడ తెరవబడతాయి గనుక అప్పటికి ఒక నిర్ణయం తీసుకో బడ వచ్చును.

అందువల్ల దీని విషయంగా ఆందోళన చేయడం భావ్యం కాదని మనవి చేస్తున్నాను. ఈ సందర్భంలో ఒకమాట చెప్పాలి. ఈ హాస్టల్సు ఏవిధంగా నడుప బడుతున్నాయో అనే విషయమై శాసన సభ్యులు, ఈ హాస్టల్సు విషయమై శ్రద్ధగలవారు, ఒకసారి ఆత్మ పరిశోధన చేసుకుని చెప్పాలని మనవి చేస్తున్నాను. కొన్నిచోట్ల అవి బాగా నడుపబడడంలేదు. అనేకచోట్ల బాగా నడుపబడుతున్నా కొన్నిచోట్ల బాగా నడుపబడడంలేదు. వాటిని సరియైన మార్గంలో నడపడానికి అందరూ కృషిచేయండి. రేపు ప్రొద్దున్న అడుగుతారు. ఏమిటయ్యా, హరిజన హాస్టల్సు ఇంత అధ్వాన్నంగా ఉన్నా ముఖ్యమంత్రి హరిజనుడు కాబట్టి వారికి ఇచ్చినాడు అనే అపవాదు రాకుండా సరియైన మార్గంలో నడిపిస్తేనే, బాగా నడిపిస్తేనే రు. 20 లు చేసారు అనే మాట వచ్చేటట్లు ప్రయత్నం చేయాలని హరిజన, గిరిజన శాసనసభ్యులైనవారికి మనవి చేస్తున్నాను. ఇంతకంటే నేను విశేషంగా చెప్పవలసిందేమీలేదు. బడ్జెటులో మొత్తం తగ్గిపోయిందని అంటు

న్నారు. ఎట్లా తగ్గిపోయిందో! తగ్గిందా, హెచ్చిందా అనే విషయం చూస్తే సోషల్ వెల్ ఫేర్ మంత్రిణిగారు చెప్పారు హెచ్చింది అని. రాజేశ్వరరావుగారు తగ్గింది అంటున్నారు. ఫైనాన్సు సెక్రటరీగారు సరిగానే ఉందని అంటున్నారు. అది ఇంకా చర్చనీయాంశముగానే ఉన్నట్లు ఉంది. దానిని బాగా చదివినవారు వస్తే ఫైనాన్సు సెక్రటరీగారు, ఫైనాన్సు మంత్రిగారు, నేనూ కూర్చోడానికి సిద్ధంగా ఉన్నాము. హరిజనులకు తగ్గించాలనే ఉద్దేశం ఏమీలేదు. ఏ పద్దుక్రింద నైనా హరిజనులకు ఎంత ఉండవలసింది ఎంత తగ్గించారనే మాట రాకుండా అన్ని విధాలా ఇంకా హెచ్చించాలనే ప్రయత్నం చేస్తాముకాని తగ్గించే ఉద్దేశం ఏమాత్రం లేదు. పద్దు పద్దూ తీసుకోండి. స్కాలర్ షిప్స్‌కు పోయిన సంవత్సరం ఎంత ఖర్చు చేశారు; ఈ సంవత్సరం ఎంత కేటాయించారు. ఆ రకంగా బావుల కోసం, ఇండ్ల స్థలాలకోసం, ఇతర సౌకర్యాలకోసం ఇదివరకు ఎంత కేటాయించారో, ఇప్పుడు ఎంత కేటాయించారో చూడండి. 1960-61 లో ఎంత చేశాము; 1961-62 లో ఎంత కేటాయించారో compare చేసి చూసి తక్కువగా ఉంటే తప్పకుండా పూర్తిచేయడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉంది. ఈ విషయంలో ఎవరూ సందేహం పెట్టుకోకూడదని మనవి చేస్తున్నాను. ఈ డిమాండు సాంఘిక సంక్షేమానికి సంబంధించినది. చాలా వెనుకబడిన వారు, అనాదినుంచి నిర్లక్ష్యం చేయబడినవారు, ఎన్నో కష్టాలకు గురియైనవారి సంక్షేమానికి సంబంధించిన సమస్య. దీని విషయంలో పార్టీ విభేదాలు లేకుండ సలహాలు ఇస్తే తీసుకొనడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉంది. నిర్మాణాత్మకంగాను అందరి శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొనిన సలహాలయితే ప్రభుత్వం తప్పకుండా అంగీకరిస్తుంది. అందరమూ కలిసి వారిని ఉద్ధరించడానికి ప్రయత్నించాలి. ఈ డిమాండుమీద కట్ మోషన్సు ప్రెస్ చేయకుండా ఏకగ్రీవంగా ఆమోదిస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను. ఇదివరకే తమద్వారా సభ్యులకు మనవి చేసినట్లు, ఎవరికైనా సందేహాలు ఉంటే అడిగితే నాకు తెలిసినంత వరకు clarify చేయడానికి ప్రయత్నం చేస్తాను.

Smt. Masooma Begum : I want to say something about Beggar Homes that have been referred to by the lady members. I have forgotten to mention about it in my speech. When I went to Delhi to ask for more funds for scholarships to backward classes, I took up this problem also with the authorities there. The situation is like this: During the Second Five-Year Plan, it was proposed to open two new homes in Secunderabad and Hyderabad and four homes in Andhra area; but this could not be done. The Government of India

wanted that these Homes should be under Social Welfare and not under the Backward Classes sector. There was considerable correspondence on this and finally the Government of India intimated that the entire expenditure would be borne by the State Government if these homes were opened in 1960-61. Therefore, it is now proposed to open these Homes during 1961-62 and the Planning Commission are being addresssed in the matter. A sum of Rs. 2.50 lakhs have been provided in the Third Plan for establishing new Homes, one each in Andhra and Telangana regions. This provision represents the State's share only and it is expected that the Centre's share will also be 2.50 lakhs, making a total of 5 lakhs.

శ్రీ ఎమ్. రాజేశ్వరరావు : ముఖ్యమంత్రిగారు ప్రభుత్వం తీసుకున్న అతిముఖ్యమైన నిర్ణయాన్ని ప్రకటించినందుకు వారికి ధన్యవాదాలు అర్పిస్తున్నాను. నిన్న నేను ఉపన్యాసం చెప్పినపుడు దురదృష్టవశాత్తు వారులేరు. ముఖ్యమైన సమస్యను వారు కూడ raise చేసి నాకంటె ఎక్కువ ఆవేశంగా మాట్లాడారు. అయితే ఫలితం మాకు అర్థం కానేలేదు. నిన్న ఏమిచెప్పామంటే ఉద్యోగాలలో కొన్ని పోస్టులను రిజర్వు చేసే సందర్భంలో 1958 లో 2300 పోస్టులకు advertise చేస్తూ అందులో 286 పోస్టులు రిజర్వు అయివుంటే వాటికి 1130 అప్లికేషన్లు వస్తే అందులో 684 అప్లికేషన్లు qualified అని పి. ఎస్. సి. వారే నిర్ణయించి, రిజర్వు అయిన 283 ఖాళీలు fill up చేయకుండా 186 పోస్టులను మాత్రమే fill up చేశారు. రిజర్వేషన్ పెట్టినా కంప్లీట్‌గా అమోదింపచేయాలనే సంకల్పం ప్రభుత్వానికి ఉండాలి. ఆరు రాష్ట్ర ప్రభుత్వాలు జనాభాలో హరిజనులు ఎంత ప్రపోర్షన్‌లో ఉన్నారో అంత ప్రపోర్షన్ సర్వీసెస్‌లో వచ్చేవరకు class 3 and 4 services లో 50% వరకు రిజర్వేషన్ చేస్తున్నాయి. సౌరాష్ట్ర, మధ్యప్రదేశ్, పంజాబ్ మొదలైన ఆరు రాష్ట్ర ప్రభుత్వాలు జనాభాలో హరిజనులకున్న ప్రపోర్షన్ సర్వీసెస్‌లో వచ్చేవరకు ఎక్కువ రిజర్వేషన్ చేస్తున్నారు. కొన్ని ప్రభుత్వాలు అన్ని పోస్టులు వారికే రిజర్వు చేస్తున్నారు. ఈ సందర్భంగా మన రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిర్ణయం తీసుకోడంలేదు. ఎందుకు జంకుతున్నారు? ఈ సమస్యను నేను raise చేశాను. Qualified candidates ఉన్నారని అంగీకరిస్తూ కూడ రిజర్వ అయిన పోస్టులను ఎందుకు పూర్తిగా fill up చేయడంలేదు? ఇతర రాష్ట్రాలలో మాదిరిగా 50%, 100% exclusive గా ఎందుకు follow కారు?

శ్రీ డి. సంజీవయ్య : నేను చెప్పిన ఉపన్యాసమంతా చెవిటివానిముందు శంకు ఊదినట్లున్నది. అధ్యక్షా, అంతా కలెక్టు చేస్తున్నాము; special competitive examination కావాలంటే పెడతాము అన్నాము. Qualified అంటే ఏమిటి—qualified for the intervirew 30 మార్కులు వస్తే షెడ్యూల్డు కులాలవారు కూర్చోవచ్చు; మిగతా వారికి 40% రావాలి. అట్లా వస్తే interview వస్తుంది. 30 మార్కులు వచ్చిన వారందరికి interview వచ్చింది. To that extent they are qualified. But they are not qualified for selection. Selection depends not only on the qualifying marks but also depends on the marks that they get during the interview. ఆరకంగా పోతున్నారు; కొంతమందిని త్రోసి వేస్తున్నారు. ఆ కారణంచేతనే fill up చేయకుండా వేరేవారికి పోతున్నాయి. అందుచేతనే, వేరేవారికి పోకుండా, ఆ సంవత్సరం తగినంతమంది సెలక్టు కాక పోతే మరుసటి సంవత్సరం accumulate కావాలని నిర్ణయం చేశాము. అంతేకాకుండా రాజేశ్వరరావుగారు సూచించినట్లు, మిగతా రాష్ట్రాలలో జరుగుతున్నట్లు ఒక స్పెషల్ రిక్రూట్‌మెంట్ చేయాలని statistics collect చేస్తున్నాము. ఆ పరసంటేజి వచ్చేవరకు ఆరకంగా చేయాలని ఉద్దేశం అని చదివాను, వారు వినకపోతే నేనేమిచేయను ?

శ్రీ ఎమ్. రాజేశ్వరరావు : Qualified for interview, not for final selection అన్నారు, వాస్తవమే. గవర్నమెంటు కమిటీ సిఫార్సు, అనేకరాష్ట్రాలలో అంగీకరించింది ఏమిటంటే—కొన్ని పోస్టులు హరిజనులకు రిజర్వ్ అయినపుడు qualified applicants ఉన్నప్పుడు ఎవరికి merit ఉంది అనేది వారిలో వారి మధ్యనే నిర్ణయం చేయాలి కాని ఇతర కులాలతో compare చేసికాదు. Comparative assesssment of merit అనేది qualified హరిజన్ కాన్‌డిడేట్ను లోనుంచే చేయాలని మన ప్రభుత్వం నియమించిన కమిటీ సిఫార్సు చేసినది. All India Convention లో కూడ అదే పాసుచేశాము. దానిమీద నిర్ణయం తీసుకోవాలి. Suitable man అంటే in between the Harijans and not between the Harijans on the one hand and all the other Communities on the other. అలా కన్‌సిడర్ చేస్తేనే రిజర్వు అయిన కాళీలన్నీ మాకు వస్తాయి.

శ్రీ డి. సంజీవయ్య : ప్రాథమిక సూత్రాన్ని ఆయన తెలుసుకోనందుకు నేను చింతిస్తున్నాను.

శ్రీ జి. సూర్యనారాయణ : సోషల్ వెల్‌ఫేరు వాళ్ళు పెట్టే హాస్టల్సు నడిపించడానికి సెకండ్ గ్రేడ్ ప్యాసైన వాళ్ళు చేసేపని ఏమి ఉందో అర్థం కావడంలేదు. బియ్యం ఇవ్వడం, తాళంవేసుకు వెళ్ళిపోవడం; మూడవ ఫారమ్ చదివినవారు కూడ ఈ పని చేయడానికి పిలవుతుంది. దీనిని మార్చాలని నా విజ్ఞప్తి. జిల్లాకు 10, 12 హైస్కూల్సు ఉంటాయి. స్కాలర్‌షిప్స్ ఫారములు జిల్లా కేంద్రంలో ఉంటాయి. మా జిల్లాలో హైస్కూల్సులో ఫారమ్స్ దొరకకపోవడంవల్ల విశాఖపట్నం వెళ్ళవలసి వస్తోంది. అది చాల ఇబ్బందిగా ఉంది ఆ ఫారములను ఆ ప్రాంత శాసనసభ్యులకు హెడ్మాస్టర్లకు పంపిస్తే బాగుంటుంది.

హెడ్‌మాస్టర్లు ఫారమ్సును మిస్‌చీఫ్ చేస్తున్నారు. దొరకడం లేదు. నిరర్థకమైపోతోంది. హరిజనులకు లభించడంలేదు కనుక మార్పు తీసుకురావలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ డి. సంజీవయ్య : ఆ ఫారములు అందజేయడానికి ప్రయత్నము చేస్తాను.

శ్రీ పి. రాజగోపాలనాయుడు (తవనంపల్లి) : ఎగ్జామినేషన్ ఫీజు ఎగ్జెంప్టు చేయకుండా ఉండడంవల్ల హరిజన విద్యార్థులు ఎగ్జామినేషనుకు వెళ్ళడానికి వీలుకాకుండా ఉంది అని నా ఉపన్యాసములో చెప్పాను. ఒక ఉదాహరణ చెప్పాను. వారికి ఎగ్జామినేషన్‌లో కూర్చోనడానికి యేమి యేర్పాటులు చేసినారు? రెండవది వకీలుబోర్డు కావాలంటే 695 రూపాయల ఫీజుకు ఎగ్జెంప్షన్ కావాలి. ఇలాంటి ఎగ్జెంప్షన్సుకు పిటిషన్సు పెడితే రావడం లేదంటున్నారు. ఆ విషయం తెలుపుతారా ?

శ్రీ డి. సంజీవయ్య : ఎగ్జామినేషన్ ఫీజుకి యిదివరకు ఎగ్జెంప్షన్ ఉంది. నేను 42లో B. A. చదువుతున్నప్పుడు నాకు ఎగ్జెంప్షన్ వచ్చింది. 48 రూపాయలు మదరాసు యూనివర్శిటీకి కట్టవలసినది నాకు ఎగ్జెంప్షన్‌వచ్చింది. స్వతంత్ర పార్టీ శాసనసభ్యులు, నేను ఒకేసారి B. A కి కూర్చున్నాం. Enrolment కి 625 రూపాయలకు ఎగ్జెంప్షన్ ఉంది. నేను 1950 వ సంవత్సరం అక్టోబరు 28 వ తేదీన ఎన్‌రోల్ అయాను. నాకు ఎగ్జెంప్షన్ వచ్చింది. నేను 625 రూపాయలు కట్టలేదు. చిత్తూరులో ఒకాయన ఉన్నారు. నాకు వ్రాశాడు ఎగ్జెంప్షన్ యిస్తున్నాం.

డిప్యూటి స్పీకర్ : ఎగ్జెంప్షన్ ఉంది కాని ముందుగా డబ్బు చెల్లించమంటారు. నా దగ్గరకు ఒకరు వచ్చారు, నేను ఫీజు కట్టాను.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : కృపాలమ్మ కస్తూరిబాయి అనే అక్కయ్య ఉంది. ఆమె ఎగ్జామినేషన్ ఫీజునుండి ఎగ్జెంప్షన్ చేయమని చెప్పినారు. ఎగ్జెమ్షన్ చేయలేదు. డబ్బుకట్టలేకపోయి పరీక్షకు వెళ్ళడానికి వీలులేకుండా ఉంది. కమీషనువారితో మాటలాడమని వ్రాసి ఉంది. ఆ విషయం ఏమిచేస్తారు ?

శ్రీ డి. సంజీవయ్య : అది నిజమే. డిపార్టుమెంటువారిని విచారించి కనుక్కున్నాను, మొట్టమొదట ఫీజు కట్టాలి. తరువాత ఎగ్జెంప్షను ఇస్తున్నప్పుడు ఎందుకు కట్టించాలో అర్థంకావడంలేదు. ప్రిన్సిపాలు, హెడ్‌మాస్టరు, హెడ్ మిస్ట్రెసుకు మెడ్యూల్డు క్యాస్టువారికి లేక మెడ్యూలు ట్రైబ్సువారికి సర్టిఫై చేసినప్పుడు ఫీజు లేకుండా చేస్తాం.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : నేను చెప్పినవారికి కమీషనువారికి వ్రాసి హాలు టిక్కెట్టు యిప్పించే ప్రయత్నం చేస్తారా ?

శ్రీ డి. సంజీవయ్య : It will take some time. జనరల్‌గా అందరికీ చేయాలి గాని ఒకేవ్యక్తికి సంబంధించి వీలులేదు.

శ్రీ టి. వి. రాఘవులు (కొవ్వూరు - రిజర్వుడ్) : ముఖ్యమంత్రిగారు చెప్పిన దాంట్లో సర్వీసుకు సంబంధించిన వయస్సుకు చెందిన రూల్సు సడలించామన్నారు. అది చాల గొప్పపని. స్కాలర్షిప్పు ఫారంలో age limit సంబంధించి మార్పులేదు. కాళ్ళదగ్గర, పునాదులదగ్గర బిగించి స్వర్గందగ్గర వెడల్పు చేస్తే దానివల్ల యేమీ ప్రయోజనంలేదు. దానికి అనుగుణంగా సవరించడానికి ప్రయత్నం చేస్తారా ? రెండవది చిన్న మనవి. వారు సూటబిలిటీ అనే విషయం చెప్పారు. రిజర్వేషను చేసి సెలెక్టు చేయడంలో యిబ్బంది వస్తోంది. సూటబిలిటీ అనేది సబ్జెక్టివ్. డిక్షనరీ మీనింగుచూస్తే వేగ్‌గా ఉంటుంది. రబ్బరులాగ సాగుతుంది. బేసిక్ క్వాలిఫికేషను ఉండి అడ్వర్టయిజు చేసినవారికి సరిపోయినట్లు ఉండి ఇంటర్వ్యూకి వచ్చినప్పుడు Vis-a-vis లో ఎంత ఫార్సుగా ఉందో తమకు తెలుసు. "What is your name?" అంటారు. అది అప్లికేషనులోనే ఉంటుంది. "Are you a Law Graduate ?" ఉంటారు. ఆ భోగట్టా అప్లికేషను లోనే ఉంటుంది. దీనికి ప్రశ్నించడం కొంతమంది సూటబుల్ కొంతమంది నాన్ సూటబుల్ అంటే రిజర్వు అయిన పోస్టులు నింపడం ఎట్లా ? లాయరుగా కాండిడెంట్‌గా మినిమం సర్వీసు ఉండి అప్లికేషను పెట్టుకుంటే —When he is qualified how can this commission deny his due? సూటబుల్ కాదనే సాకుమీద సర్వీసెస్‌లో రావలసిన న్యాయం జరగడంలేదు. కనీస సాంఘిక

న్యాయం కలుగజేయడానికి ప్రభుత్వం కమీషను వారిమీద కొంచెం ఇంప్రెస్ చేస్తారా ? ఏ ఏజ్‌లో ఉన్నామో తమరు చెబుతారా ?

శ్రీ డి. సంజీవయ్య : స్వర్గంలోకి ప్రయత్నంచేస్తున్నారు. కాళ్లు కట్టేశారన్నారు. విప్పుతాం, స్వర్గానికి పోవచ్చు. తరువాత Vis a-Vis గురించి చెప్పారు. Vis-a-Vis తొలగించడానికి వీలులేదు. ఈ రాష్ట్రంలోనే జరుగుతోందా, ఇతర రాష్ట్రాలలో ఉందా అనే విషయము చూడాలి. నాకు కనీస మార్కులు 30 వస్తాయి. రాఘవులుగారికి 50 వస్తాయి. ఇద్దరమూ ఇంటర్వ్యూకు వస్తాము. "భారతదేశానికి ప్రధాని ఎవరు ?" అంటే "పండిత జవహర్ లాల్ నెహ్రూ" అని వారు చెబుతారు. నేను 'కృశ్చేవ్' అంటాను. నన్ను సెలెక్టు చేసుకోమంటారా ? వారిని సెలెక్టు చేసుకోమంటారా, ఆ రకంగా ఇంటర్వ్యూ ఉండాలి. జనరల్ నాలెడ్జి ఉందా, లోకవ్యవహారం అర్థం చేసుకోగలడా అని చూడాలి. అంతేకాదు, ఇక డిప్యూటీకలక్టరు పనికి 60 మార్కులు పైగా వచ్చిన అభ్యర్థికి కాలు బాగులేకపోతే అతనిని డిప్యూటీ కలెక్టరుపనికి సూటబులు కాదని నిరాకరిస్తారు. అందుచేత మార్కులు ఉన్నాయా అనికాదు. న్యాయం జరుగుతోందా లేదా అనేది చూసుకోవాలి. అందుకోసం ప్రత్యేకంగా ఒక హరిజన సభ్యుని సర్వీసు కమీషనులో పెట్టాం. వారు అన్యాయం జరుగకుండా చూస్తారు. ఇంతకంటే విశేషంగా చెప్పలేను. ఇంతకంటే బాగుగా ఏ రాష్ట్రములోనైనా ఉంటే— We follow suit.

శ్రీమతి వాణీరమణరావు : ముఖ్యమంత్రిగారు మాటలాడుతూ హరిజనులకు గిరిజనులకు ఉద్యోగాలలో 15% కేటాయించామని చెప్పారు. చాల సంతోషం. అయితే గిరిజనులకు ఎన్ని, హరిజనులకు ఎన్ని సంఖ్య వేరువేరుగా విడదీయడానికి ఆలోచిస్తారా ?

శ్రీ డి. సంజీవయ్య : నాకు యేమీ అభ్యంతరం లేదు.

శ్రీ కె. యల్. నరసింహారావు (ఇల్లందు - జనరల్) : రిజర్వుచేసిన సీట్లకు తగినవారని ఒప్పుకొని ఇంటర్వ్యూకి పిలిచినతరువాత ఇతర కులాలతో హరిజనులకు కాంపిటిషను పెట్టకుండా హరిజనులకు మాత్రమే కాంపెటిషను పెట్టి వారితోనే fill up చేయడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ డి. సంజీవయ్య : అది జరుగుతూనే ఉన్నది.

The Deputy Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To criticise the Government for not granting enough of sums for the housing of the Harijans, Backward communities, tribes etc.)

The motion was negatived.

Sri Raja Gopala Naidu demanded a poll and the House divided thus :

Ayes : 14 Noes : 58

The motion was negatived.

The Deputy Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc. by Rs. 100

(For not giving technical education to the poor Harijans, Tribesmen and Backward Communities so as to enable them to seek self employment and maintain themselves by their earnings without depending upon the Government afterwards.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(రాష్ట్రంలో హరిజన గిరిజన వెనుకబడిన తరగతుల ప్రజలకు కావలసిన ఇండ్ల వసతులు, మంచినీటి సౌకర్యమును కల్గించుటలో ఆలస్యము చేయుచున్నందులకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా సార్తుయోవూరు గ్రామ హరిజనులకు యిండ్లస్థలము యిప్పించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా కోవూరు గ్రామ మజరా కొత్తూరు హరిజనులకు యిండ్లస్థలము యిప్పించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా కొత్త వంగలూరు గ్రామ హరిజనులకు యిండ్లస్థలము యిప్పించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా పెదపుత్తేరుగ్రామ హరిజనులకు యిండ్లస్థలము యిప్పించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా వంణి గ్రామ హరిజనులకు యిండ్లస్థలము యిప్పించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా యిండ్లంపూరు గ్రామ హరిజనులకు యిండ్లస్థలము యిప్పించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39.800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా మానెగుంటపాడు గ్రామ హరిజనులకు యిండ్లస్థలము యిప్పించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా పొడుగుపాడు గ్రామ హరిజనులకు యిండ్లస్థలము యిప్పించుటలో ఆలస్యము జరుగుచున్నందులకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా పెదపుత్తేరు మజరా ఉప్పలపాడు హరిజనులకు యిండ్లస్థలము యిప్పించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా. పోతురెడ్డిపాలెము గ్రామ హరిజనులకు యిండ్లస్థలము యిప్పించుటలో ఆలస్యము జరుగుచున్నందులకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes, etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా పోతురెడ్డిపాలెం హరిజనులకు మంచినీళ్ళబావి త్రవ్వించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా వెంకటాపురం గ్రామ హరిజనులకు మంచినీళ్ళ బావి త్రవ్వించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా బుచ్చిరెడ్డిపాలెం హరిజనులకు యిండ్లస్థలము యిప్పించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా బసవాయపాలెం హరిజనులకు యిండ్లస్థలము యిప్పించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా ఊటుకూరు గ్రామ హరిజన గిరి జనులకు యిండ్లస్థలము యిప్పించుటలో ఆలస్యం జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా పురిణి గ్రామ హరిజనులకు యిండ్ల స్థలము యిప్పించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా వెంగారెడ్డిపాలెము గ్రామ హరి జనులకు యిండ్లస్థలము యిప్పించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా మర్రిపాడు గ్రామ హరిజనులకు యిండ్లస్థలము యిప్పించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా, నెల్లూరు తాలూకా సర్వేపల్లి గ్రామ హరిజనులకు మంచినీళ్ళబావి త్రవ్వించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా, నెల్లూరు తాలూకా నిడుముపల్లి గ్రామ హరిజనులకు మంచినీళ్ళబావి త్రవ్వించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా, నెల్లూరు తాలూకా విలుకానిపల్లి హరిజనులకు యిండ్ల స్థలము మంజూరు చేయమని కోరుటకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc,, by Rs. 100

(నెల్లూరుజిల్లా, నెల్లూరు తాలూకా గుడుముపల్లి హరిజనులకు యిండ్ల స్థలము మంజూరు చేయమని కోరుటకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా నెల్లూరు తాలూకా పల్లిపాడు హరిజనులకు యిండ్లు స్థలములు మంజూరు చేయమని కోరుటకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా వేగూరు గ్రామ హరిజనులకు యిండ్లస్థలము యిప్పించమని కోరుటకు.)

The motions were negatived.

The Deputy Speaker : The question is:

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(హరిజనులకు ఉద్యోగము లిచ్చుటలోను, ప్రమోషనులను యిచ్చుటలోను అన్నిరకముల వుద్యోగములలో వారికి రావలసిన ప్రాతినిధ్యమును అమలు పరచుటలో విఫలమౌతున్న ప్రభుత్వ విధానమును చర్చించుటకు.)

The motion was negatived.

Sri Yellamanda Reddy Demanded a poll and the House divided thus:

Ayes: 14 Noes : 70

The motion was negatived.

The Deputy Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(ఈ సంవత్సరము బడ్జెట్టులో హరిజనులకు స్మశానములకు, దార్లకు యేమాత్రమూ సొమ్ము కేటాయించని ప్రభుత్వ విధానమును చర్చించుటకు,)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా నెల్లూరు తాలూకా మనుబోలు గ్రామ హరిజనులకు యిండ్లస్థలము యిచ్చుటలో తీరని జాప్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(హరిజనులకు యిండ్లస్థలములు యిచ్చుటలోను మంచినీళ్ల బావులు త్రవ్వించుటలోను స్కాలర్ షిప్పులు, బోర్డింగు గ్రాంట్లు, మంజూరు చేయుటలోను జాప్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(ఈ సంవత్సరము స్కాలర్ షిప్పులకుగాను 20 లక్షలు సొమ్ము తక్షణము కేటాయించమని కోరుటకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(అంటరానితనమును పోగొట్టుటలో ప్రభుత్వము విఫలమగుచున్నందుకు వారి ఆర్థిక వసతులు పెంపొందించుటలో తోడుపడే కార్యములు చేపట్టనందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా అల్లూరు గ్రామ హరిజనులకు యిండ్ల వసతి ఏర్పాట్లు చేయమని కోరుటకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs 100

(నెల్లూరుజిల్లా నెల్లూరు తాలూకా పేరూరుగ్రామ హరిజనులకు యిండ్ల స్థలము యిప్పించుటలో ఆలస్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(సాంఘిక సంక్షేమ శాఖలోని పాఠశాలలో మధ్యాహ్నము భోజనము పెట్టుచున్నవారికి బిల్లులు ప్యాస్ చేసి యిచ్చుటలో సంవత్సరములుగా జాప్యం జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(కార్మికులకు నష్టపరిహారములు చెల్లించుటలో తీరని జాప్యము జరుగుతుంటే ప్రభుత్వము నిర్దిష్టమైన విధానమును చేపట్టనందుకు.)

The motions were negatived.

The Deputy Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా తోటపల్లి గూడూరుమజరా, ఇస్కపాలెం సర్వే నెం. 4811 హరిజనులకు ఇండ్లస్థలములకై యిప్పించుటకుగాను.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా బండగుంట అరుంధతీయులకు ఇండ్లస్థలము యిచ్చుటలో జాప్యము జరుగుచున్నందున.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes. Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా నెల్లూరు తాలూకా పెదచెరుకూరు గ్రామ అరుంధతీయులకు ఇండ్లస్థలము యిప్పించుటలో జాప్యము జరుగుతున్నందుకు)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా దామరమడుగు గ్రామ హరిజనులకు యిండ్లస్థలము యిప్పించుటకు జాప్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71.39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(For the failure of the Government to provide funds for the provision of burial grounds and pathways etc.,)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(రాష్ట్రములోని షెడ్యూల్డుజాతులు షెడ్యూల్డు తరగతుల విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు మంజూరు చేయుటకు తగినంత సొమ్ము కేటాయించమని కోరుటకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా కుదితిపాలెం హరిజనులకు యిండ్ల స్థలములు యిచ్చుటలో జాప్యము జరుగుచున్నందులకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా పడమటిపాలెం హరిజనులకు, గిరి జనులకు వెనుకబడిన జాతులైన పల్లెవారికి యిండ్లస్థలము యిప్పించుటలో జాప్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా వెంగారెడ్డిపాలెం హరిజనులకు యిండ్లస్థలములు యిచ్చుటలో జాప్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా నెల్లూరు తాలూకా లేటూరు గ్రామ హరిజనులకు యిండ్ల స్థలము యిచ్చుటలో జాప్యము జరుగుచున్నందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా సిద్ధపూరు హరిజనులకు యిండ్లస్థలము యిచ్చుటలో జాప్యము జరుగుచున్నందులకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To draw the attention of the Government on the need for extending the facilities to Indian Christians to bring them on par with the scheduled castes in respect of all concessions).

The motions were negatived.

The Deputy Speaker : The question is :

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(రాష్ట్రంలో సాంఘిక సంక్షేమానికి తక్కువ మొత్తాన్ని కేటాయించినందుకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(Education Department letter No. 954-J. 1/60-2 dated 21-3-1960 ప్రకారం గుంటూరుజిల్లా రేపల్లెతాలూకా సింగుపాలెం గ్రామ హరిజనులకు యింతవరకు యిండ్లస్థలాలు మంజూరు చేయనందులకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(గుంటూరుజిల్లా చినకాకాని గ్రామ హరిజనులకు గత 4, 5 సం. లలో యిండ్లస్థలాలు మంజూరుకొరకై దరఖాస్తులు పంపుకుంటున్నప్పటికి యింత వరకు మంజూరు చేయనందులకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(గుంటూరుజిల్లా సంతగుడిపాడు గ్రామ హరిజనులు గత 4, 5 సం. లుగా యిండ్లస్థలాలు మంజూరుకొరకై దరఖాస్తులు పంపుకుంటున్నప్పటికి యింతవరకు మంజూరు చేయనందులకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(రెవిన్యూ డిపార్టుమెంటువారి మెమోరాండం నెం. 68907-ఎ-56-1 ది. 20-7-56 దాఖాలా గుంటూరుజిల్లా గోరంట్ల హరిజనులకు యింతవరకు భూమిని మంజూరు చేయనందులకు.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(Social Welfare and Labour Department letter No. 587193/57-5, dated 31—1—1958 ననుసరించి గుంటూరు జిల్లా నర్సారావుపేట తాలూకా కొణిదెనశివారు గంగపాలెం హరిజనులకు యింతవరకు యిండ్లస్థలాలు మంజూరు కానందులకు.)

The motions were negatived.

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of Government in taking necessary steps for cooperative marketing for the products of tribal people in Mulug taluk, Warangal District.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of Government to take steps for restoring or creating irrigation sources and thus rehabilitating the tribal population.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of Government to expedite roads in Agency areas of Telangana especially Warangal District.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of Government in implementing the scheme Eturnagaram, Burgampad Road in the Warangal, Khammam agency areas.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of Government in enforcing the Tribal Regulation in Telengana Agency area.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of Government to provide elementary medical facilities to Tribal people.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the failure of Government allotting necessary land to Tribal people in Warangal district by drawing the forest lines wherever necessary.)

To reduce the allotment of Rs. 2,71,39,800 for Welfare of Scheduled Tribes, Castes etc., by Rs. 100

(To discuss the delay caused in sanctioning the Ramanujapuram Mixed Colony, Mulug taluk, Warangal district.)

The motions were negatived.

The Deputy Speaker : The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 2,71,39,800 under Demand No. XXVI Welfare of Scheduled Tribes, Castes etc."

The motion was adopted, and the Grant was made.

DEMAND No. XXV—Other Miscellaneous Departments—Rs. 1,38,31,500

The Minister for Agriculture (Sri N. Ramachandra Reddy) : Madam, On the recommendation of the Governor, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 1,38,31,500 under Demand No. XXV Other Miscellaneous Departments."

The Deputy Speaker : Motion moved.

The cut motions on this Demand will be moved tomorrow. The House now stands adjourned till 8-30 a.m. tomorrow.

(The House then adjourned till Half Past Eight of the Clock on Thursday, the 16th March, 1961.)

*